


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 7 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 278

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ చవితి మ.1.52, చిత్త ఉ.10.28, వర్జ్యం సా.4.36 నుంచి 6.21 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.30 వరకు

# కేంద్రం ఆదుకోవాలి

● తక్షణ సాయం అందించాలి ● ఏపీతో సమానంగా నిధులు కేటాయించాలి ● ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5438 కోట్ల నష్టం ● విపత్తు నిధుల వినియోగం నిబంధనలు సడలించాలి ● తక్షణ మరమ్మతులు, పనులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి ● కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృ ద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని విభాగాలు క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయని, సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, బండి సంజయ్తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సచివాలయంలో సమావేశమయ్యారు.



3లో

## కమలా హారిస్‌కు విరాళాల వెల్లువ



6లో

● డొనాల్డ్ ట్రంప్ కంటే రెట్టింపు ● ఒక్క ఆగస్టులోనే 30 లక్షల మంది దాతల నుంచి 36.1 కోట్ల డాలర్ల విరాళాలు ● అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రట్, రిపబ్లికన్ పార్టీల మధ్య హెూరాహెూరీ పోరు ● ఆగస్టులో 13 కోట్ల డాలర్లు మాత్రమే సేకరించిన ట్రంప్

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య వినాయక చవితి శుభాకాంక్షలు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున శనివారం (07-09-2024) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం (09-09-2024)

-సూర్య యాజమాన్యం

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● ఒక్కరోజే రూ.5 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లు ● 1,017 కోట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 292 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ

## కర్ణాటకలో కరోనా స్కామ్ కలకలం



6లో

● కీలక పత్రాలు మాయం ● వెలుగు చూస్తున్న వరుస కుంభకోణాలు ● ముడా స్కామ్‌తో ఇబ్బందిపడుతున్న సీఎం సిద్ధు ● కరోనా స్కాంతో చిక్కుల్లో పడిన బీజేపీ

## ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ



6లో

● కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ ● 2014లో ఆప్‌లో చేరిన న్యాయవాది రాజేంద్రపాల్ ● 2020లో సీమాపురి నుంచి గెలిచిన గౌతమ్ ● దళిత హక్కుల కోసం పోరాడి గుర్తింపు పొందిన రాజేంద్రపాల్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలుగు రాష్ట్రాలకు తక్షణ సాయం

# రూ.3,300 కోట్లు

● ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో భేటీ ● అధికారులతో సమావేశం, పరిస్థితుల సమీక్ష ● బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాల పరిశీలన ● పరిస్థితులు, నష్టాలపై స్పష్టమైన అంచనాలు ● చర్యలు తీసుకుంటామని తెలిపిన కేంద్ర బృందం

కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఏపీలో పర్యటించింది. భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన పరిస్థితులను, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను పరిశీలించింది. తొలుత కేంద్ర బృందం ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించింది.



2లో

## నేను రైతునే



3లో

● వారి పరిస్థితి బాగా తెలుసు ● కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటించారు మరో కేంద్రమంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముప్పు ప్రాంతాల్లో కూసుమంచి మండలం నర్సింహులగూడెం నానుతండా వద్ద కొట్టుకుపోయిన రోడ్డు మరియు పంట పొలాలను పరిశీలించిన అనంతరం అనంతరం జుజ్జులరావు పేట రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు

## దర్శనానికి ఖైరతాబాద్ మహా గణపతి సిద్ధం

● ప్రాణం పోసిన శిల్పి ● జోష్‌ఫుల్‌గా ఆగమన్.. ● ఉత్సవాల బందోబస్తులో 400 మంది పోలీసులు.. ● నేత్ర పర్వంగా ఆగమన్ ● భారీ జంధ్యం, కండువా, గరికమాల ● బందోబస్తుల్లో మూడు షిఫ్టులకు 400 మంది పోలీసులు ● ట్రాఫిక్ ఆంక్షలు ● వాహనాలతో రాకండి : ఏసీపీ సంజయ్‌కుమార్



3లో

## అంతా ఇంతే!




అటు వెళితే బుడమేరు, ఇటు వెళితే మున్నేరు జాగ్రత్తగా వెళ్లాలి స్వామీ

## పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్

### ప్రకటించిన ఏఐసీసీ

● పార్టీకి విధేయుడుగా గుర్తింపు ● ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ నూతన పీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతకు ఏఐసీసీ అధిష్టానం కీలక పదవి అప్పగించింది. దీంతో బీసీ సంఘాలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం జులై 7వ తేదీతో పూర్తైంది. అప్పటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేసింది. ఎట్టకేలకు మహేష్ కుమార్ గౌడ్ను పీసీసీ చీఫ్గా నియమిస్తూ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది.



3లో

## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

● బీఆర్ఎస్ నుంచి వచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలక పదవులు ● మూడు కమిషన్లకు కూడా చైర్మన్‌లు నియామకం ● విద్యకు ఆకునూరి, బీసీకి నిరంజన్, రైతుకు కోదండరెడ్డి దాదాపు ఖరారు ● భట్టి, ఉత్తమ్‌తో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

త్వరలో మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. మరో 15 నుంచి 20 కార్పొరేషన్ చైర్మన్ ల నియామకంపై ఇప్పటికే స్పష్టత వచ్చినట్టు తెలిసింది. మూడు కమిషన్లకు కూడా చైర్మన్, సభ్యులను నియమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం.



7లో

## 28న ఓటర్ల తుది జాబితా



● 13న ముసాయిదా వర్మాలు, వరదలతో రీ షెడ్యూల్ ● స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు ● సవరించిన షెడ్యూల్

వివరాలు-3లో



### పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ నియామకాన్ని
## స్వాగతించిన బీసీ రాజ్యాధికార సమితి

● ఈ నియామకం తెలంగాణలో కొనసాగుతున్న సామాజిక మార్పుకు నిదర్శనం ● కాంగ్రెస్ అధిష్టానానికి , సహకరించిన సీఎం ● రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్‌లకు దాసు సురేశ్ కృతజ్ఞతలు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత నాలుగు నెలలుగా ఉత్కంఠను రేవుతున్న పీసీసీ చీఫ్ నియామకం తాము కాంగ్రెస్ అధిష్టానాన్ని అభ్యర్థించిన విధంగా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు దక్కడం పట్ల బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ సంతోషాన్ని వ్యక్తం చేసారు.. ఈ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి , సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పును, కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అయిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింభిస్తున్నదని దాసు సురేశ్ తెలిపారు .. ఇదే విషయాన్ని తాము ఇటీవల ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో వ్యక్తిగతంగా పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కు , ప్రత్యేక లేఖ ద్వారా రాహుల్ గాంధీ , అధ్యక్షులు ఖర్గేకు తెలియజేసిన విషయాన్ని మీడియాకు తెలిపారు. పీసీసీ అధ్యక్షులుగా బీసీ నియామకంతో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు ,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ద్విగుణీకృతమవుతాయన్న ఆశాభావాన్ని దాసు సురేశ్ వ్యక్తం చేశారు సీఎం గా ఓసీ , డిప్యూటీ సీఎం గా ఎస్సీ సామాజిక వర్గనేతలు ఉన్న ప్రస్తుత తరుణంలో పీసీసీ చీఫ్ గా బీసీ ని నియమించడం రాష్ట్రంలో సామాజిక సమతుల్యానికి కాంగ్రెస్ పెద్దపీట వేసిన విధానం స్పష్టమవుతుందని , ఈ నియామకం రాష్ట్రంలో కులగణనను త్వరితగతిన నిర్వహించడానికి మార్గం సుగమం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

---

### తెలంగాణ సీఎం సహాయనిధికి
# భారీగా విరాళాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో గత వారం రోజులుగా కుండపోత వర్షాలు విలయతాండవం చేస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాను వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో వరద బాధితుల కోసం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఇంకా పరిస్థితులు పూర్తిగా సర్దుకోలేదు. ఇదిలా ఉండగా.. పలు రంగాల్లోని ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు ప్రభుత్వానికి విరాళాలు అందజేస్తున్నారు. రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా ముందుకొస్తున్నాయి. ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సీఎం సహాయనిధికి జీఎంఆర్ గ్రూప్ రూ.2కోట్ల 50 లక్షలు విరాళంగా అందించింది. కెమిలాయిడ్స్ కంపెనీ చైర్మన్ రంగరాజు రూ.కోటి విరాళంగా అందించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు రూ.కోటి విరాళంగా అందించారు.
విర్కో ఫార్మా రూ.కోటి విరాళంగా అందించింది. అపోలో హాస్పిటల్స్ జేఎండీ సంగీత రెడ్డి రూ.కోటి విరాళంగా అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలువునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఇతర రంగాల్లోని ప్రముఖులు స్పందించాలని కోరారు. వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించండి. మానవత్వం ప్రదర్శించాల్సిన సమయమిది అని అన్నారు.



---

# కేసీఆర్ వల్లే బీఆర్ఎస్, కవితకు కష్టాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ అయి ఐదున్నర నెలల పాటు జైల్లో ఉన్నారు. మహిళా నేత అవినీతి కేసులో జైలుకు వెళ్లడం ఒకటి అయితే.. అదీ కూడా లిక్కర్ స్కామ్లో జైలుకు వెళ్లడం అవమానం లాంటిదే. తనది రాజకీయ ప్రేరేపిత కేసు అని కవిత గట్టిగా వాదిస్తున్నారు. అయితే అయి ఉండవచ్చు కానీ.. ఇలా ఇంతగా టార్గెట్ అయిపోవడానికి కారణం మాత్రం ఖచ్చితంగా స్వయంకృాఎతమే అనుకోవచ్చు. జరిగిన పరిణామాల్ని విశ్లేషించుకుంటే అదే కనిపిస్తోంది. బీఎల్ సంతోష్ అరెస్టుకు పోలీసుల్ని పంపిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఎమ్మెల్యేల కొనుగోలు పేరుతో వేసిన ట్రాప్ లో ముగ్గురు అనామక వ్యక్తులు దొరికిన తర్వాత వారి వెనుక ఉన్నది బీఎల్ సంతోష్ అని కేసు పెట్టేసి ఆయనను అరెస్టు చేసేందుకు ప్రత్యేక విమానంలో పోలీసుల్ని పంపారు కేసీఆర్. ఈ బీఎల్ సంతోష్ అనామకుడు కాదు. మోదీ, అమిత్ షా తర్వాత అంతటి పవర్ ఫుల్ వ్యక్తి. ఆయన జోలికి వస్తే.. బీజేపీ ఊరుకుంటుందా ? . తామేమిటో చూపించాలనుకోదా ?. అక్కడ్నుంచి జరిగిన రాజకీయమే తదుపరి ఘటనలు అనుకోవచ్చు. ఇక్కడ కవిత అరెస్టు మాత్రమే కాదు బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకుండా చేసింది కూడా బీజేపీనే. ముందుగా బీఆర్ఎస్ను ఓడించారు. ! **ఫామ్ హౌస్ కేసు..** బీఎల్ సంతోష్ అరెస్టుకు ప్రయత్నాలు చేసిన తరవాత బీజేపీ రాజకీయం మారిపోయింది. ఖచ్చితంగా కేసీఆర్ అనుభవిస్తారని బీఎల్ సంతోష్ హైదరాబాద్ వచ్చి హెచ్చరించిపోయారు. బీజేపీ అప్పట్లో తెలంగాణలో జోరు మీద ఉంది. అయితే అధికారంలోకి వచ్చేంత లేదు. కానీ ఓట్లు చీలడం ద్వారా బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్న అంచనాలు ఉన్నాయి. ముందుగా తాము గెలకపోయినా.. బీఆర్ఎస్ ను ఓడించాలన్న నిర్ణయానికి బీజేపీ వచ్చింది. వెంటనే బండి సంజయ్ ను మార్చేసింది. ఫలితంగా ముఖాముఖి పోరు వచ్చేసింది. బీజేపీ వెనుకబడిపోయినా అనుకున్న లక్ష్యం ముందు కేసీఆర్ను ఓడించడాన్ని చేసింది. తదుపరి కవిత అరెస్ట్ బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత కవితను అరెస్టు చూపించింది. నిజానికి కవితను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే అరెస్టు చేసి ఉంటే బీజేపీకి మైలేజీ వచ్చి ఉండేది. కానీ బీఎల్ సంతోష్ ను అరెస్టు చేయాలని కేసీఆర్ చేసిన ప్రయత్నంతోనే మొత్తం మార్చుకున్నారు. కేసీఆర్ పవర్ పోయేలా చేశారు. తర్వాత కవితను అరెస్టు చేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ .. బీజేపీ కనుసన్నల్లో ఉంది. దాన్ని ఎవరూ కాదనలేరు. ఈ పరిస్థితులకు కారణం తెలుసుకుని రాజకీయం చేస్తేనే ఉనికి ! కవిత జైల్లో నుంచి బయటు వచ్చి భారీ శపథం చేశారు. కానీ ఎవరికి వడ్డీతో సహా చెల్లిస్తారో చెప్పలేకపోయారు. ఎందుకంటే ఆమెకు ధైర్యం లేదు. పరిస్థితులు అనుకూలంగా లేవని తెలుసు. ఇలాంటి రాజకీయాలు చేయడం వల్లనే బీఆర్ఎస్, కవిత ఎక్కువగా నష్టపోయారు. ఇప్పటికైనా తెలుసుకుంటే..ఉనికి కాపాడుకోవచ్చు కానీ.. లేకపోతే ఈ కష్టాలు ఇలా కంటిన్యూ అయ్యే అవకాశమే ఉంది.





---

### వడ్డీకాసుల వాడికి
# ఆగస్ట్ నెలలో కాసుల వర్షం



● భక్తుల రద్దీకి తగ్గట్టుగానే హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదు ● భారీగా కానుకలతో పెరుగుతున్న తిరుమలేశుడి ఆస్తుల విలువ ● వెలకట్టలేని వజ్ర వైఢూర్యాలు, బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం ● ఈ ఏడాది మొదటి 7 నెలల హుండీ ఆదాయం రూ. 795.35 కోట్లు

తిరుపతి : తిరుమలేశుడి ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. ఈ ఏడాది మొదటి 7 నెలల్లో రూ 795.35 కోట్లకు చేరగా.. తిరుమల వెంకన్న ఆదాయం ఆగస్టు ఒక్క నెలలో రూ 125.67 కోట్లు వచ్చింది. దీంతో తిరుమల శ్రీవారికి 8 నెలల ఆదాయం కాస్తా రూ. 921.02 కోట్లకు చేరుకుంది. ఇటీవల కాలంలో ఘననీయంగా స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. అందుకు తగ్గట్టుగానే హుండీ ఆదాయం కూడా రికార్డు స్థాయిలో నమోదు అవుతోంది. శ్రీవారికి భక్తులు భారీగా కానుకలు సమర్పిస్తూ తిరుమలేశుడి ఆస్తుల విలువను అమాంతంగా పెంచుతున్నారు. వెలకట్టలేని వజ్ర వైడూర్యాలు, బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం కాగా ఈ ఏడాది మొదటి 7 నెలల హుండీ ఆదాయం రూ. 795.35 కోట్లుగా శ్రీవారి ఖాతాకు జమైంది. ఈ ఏడాది జనవరిలో రూ 116.46 కోట్లు, ఫిబ్రవరిలో రూ 111.71 కోట్లు, మార్చి నెలలో రూ 118.49 కోట్లు, ఏప్రిల్ నెలలో రూ 101. 63 కోట్లు, మే నెలలో రూ 108.28 కోట్లు, జూన్ నెలలో రూ 113.64 కోట్లు, జులై నెలలో రూ 125.35 కోట్లు, ఆగష్టు నెలలో రూ 125.67 కోట్లు హుండీ కానుకలు శ్రీవారి ఆదాయంగా స్వామివారి ఖాతాకు చేరాయి.
ఆగస్టు నెలలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు, భక్తులు సమర్పించిన కానుకల వివరాలను తిరుమల అన్నమయ్య భవన్ లో జరిగిన డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామలరావు వెల్లడించారు. ఆగస్టు నెలలో శ్రీవారిని 22.42 లక్షల మంది భక్తులు దర్శించుకోగా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 125.67 కోట్లు వచ్చినట్లు ఈఓ ప్రకటించారు. 1.06 లక్షల లడ్డూలను విక్రయించగా 24.33 లక్షల మంది ఒత్తులు అన్న ప్రసాదం స్వీకరించినట్లు చెప్పారు. ఆగస్టు నెలలో 9.49 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు ప్రకటించారు. ఇక టోకెన్లు లేని భక్తులకు ఆధార్ కార్డు లింక్ చేసి లడ్డూలు ఇవ్వడం వల్ల సాధారణ భక్తులకు మేలు జరుగిందన్నారు శ్యామల రావు. గత వారం రోజుల్లో 75 వేలకు పైగా లడ్డూలను వివిధ దేవాలయాలకు పంపించామని..టీటీడీ అనుబంధ ఆలయాలకు లడ్డూలను నిరంతరంగా పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి లడ్డూ నాణ్యత మెరుగు పడుతుందని, స్వామివారి నైవేద్యాల ప్రసాదాలు ఉడికి ఉడకనట్లు ఉన్నాయని పలు ఫిర్యాదులు వచ్చాయని ఇక నుంచి అది కూడా సరి చేసుకుంటామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం బియ్యంలో పలు రకాల బియ్యం ఉందని పోటు కార్మికులు తమ దృాఎష్టికి తీసుకొని వచ్చారన్నారు. స్వామివారి నైవేద్యాల ప్రసాదాలపై కమిటీని నియమించామని చెప్పారు. అక్టోబర్ లో జరగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

---

### త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ
## బీఆర్ఎస్ నుంచి వచ్చిన ముగ్గురు

● ఎమ్మెల్యేలకు కీలక పదవులు
● మూడు కమిషన్లకు కూడా చైర్మన్ల నియామకం
● విద్యకు ఆకునూరి, బీసీకి నిరంజన్, రైతుకు కోదండరెడ్డి దాదాపు ఖరారు

భట్టి, ఉత్తమ్తో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి: తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: త్వరలో మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. మరో 15 నుంచి 20 కార్పొరేషన్ చైర్మన్ ల నియామకంపై ఇప్పటికే స్పష్టత వచ్చినట్టు తెలిసింది. మూడు కమిషన్లకు కూడా చైర్మన్, సభ్యులను నియమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లోనే వీటిని భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే హైకమాండ్ నుంచి అనుమతి తీసుకున్న సీఎం రేవంత్.. ఇటీవల సెక్రటేరియెట్ లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ భేటీ అయిన సందర్భంలో వీటిపై చర్చించి ముగ్గురు కలిసి ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. బుధవారం సీఎం నివాసంలో రేవంత్ తో భట్టి భేటీ అయిన సందర్భంలో కూడా ఈ నియామకాలపై చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండు నెలల కిందట 35 ప్రభుత్వ సంస్థల కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం.. మిగిలిన కార్పొరేషన్లకూ త్వరలోనే చైర్మన్ లను నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో కీలకమైన ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ప్రాజెక్టు కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యేల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక్కరికే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవి దక్కింది. మిగతా ఎమ్మెల్యేలకు ఎలాంటి పదవీ రాలేదు. అయితే, ఇందులో ఓ ముగ్గురు ఎమ్మెల్యేలకు మాత్రం కీలకమైన కార్పొరేషన్ పదవులు ఇస్తామని సీఎం రేవంత్ చేరికల సందర్భంలో హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ఇప్పుడు ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ఫ్రంట్ వంటి వాటిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇవ్వనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇక మిగిలిన కార్పొరేషన్ల చైర్మన్ పదవులు మాత్రం పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు ఇవ్వనున్నారు.

**మూడు కమిషన్లకు చైర్మన్లు**

గత నెల 31తో బీసీ కమిషన్ పదవీ కాలం ముగియడంతో త్వరలోనే దీనికి చైర్మన్ తో పాటు సభ్యులను నియమించి కుల గణనను చేపట్టనున్నారు. ఈ కమిషన్ కు చైర్మన్ గా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ను నియమించనున్నట్టు గాంధీ భవన్లో ప్రచారం సాగుతోంది. రెండు రోజుల క్రితం విద్య కమిషన్ ను ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి చైర్మన్ గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమించనున్నట్టు సమాచారం. అలాగే, రైతు కమిషన్ ను కూడా ఏర్పాటు చేయనున్నారు. దీనికి కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిని నియమించనున్నారని కాంగ్రెస్ లో ప్రచారం సాగుతోంది.

---

## టీపీసీసీని అభినందించిన సత్యం శ్రీరంగం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రస్తుత టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామం.ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలో మహేష్ కుమార్ గౌడ్ పార్టీకి చేసిన ఎనలేని సేవలకు అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వడం ఆనందదాయకం అని స్పష్టం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన డానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే ఉదాహరణ.మహేష్ కుమార్ గౌడ్, రేవంత్ రెడ్డి పార్టీని, ప్రభుత్వాన్ని జోడెడ్ల లాగా ముందుకు తీసుకు వెళ్తారనే దాంట్లో ఎలాంటి సందేహమే లేదన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, కష్టపడి పని చేసే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తూ, మహేష్ కుమార్ గౌడ్ కు హృాఎదయపూర్వక టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అభినందనలు తెలిపారు.



---

### తెలంగాణలో మరో రెండు రోజులు
# భారీ వర్షాలు..!


**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..**

హైదరాబాద్ : తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్లు జారీ చేసింది. రుతుపవన ద్రోణి.. మధ్య విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృాఎతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి, పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతంలో కేంద్రీకృాఎతమై ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు చెప్పారు. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 3.1కి.మీ ఎత్తు వరకు ఆవరించిన ఉందని వివరించారు. కోస్తాంధ్ర, యానాం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 నుంచి 5.8కి.మీ వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని పేర్కొన్నారు.
దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొమురం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది.



---

### వరద ప్రాంతాల్లో బాధితులకు
# ఉచిత బస్సులు
**సీఎం చంద్రబాబు**



విజయవాడ: బుడమేరు గండ్లు పూడ్చాలి.. అదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై శుక్రవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద సీఎం మీడియాతో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది చనిపోయారు. ఇళ్లలో సామగ్రి నష్టానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నాం. తెలుగు రాష్ట్రాలకు కేంద్ర సాయంపై ఇంకా సమాచారంలేదు. కేంద్రానికి ఇంకా ప్రాథమిక నివేదికలే పంపలేదు. వరద నష్టం అంచనాపై శనివారం ఉదయం ప్రాథమిక నివేదిక పంపుతాం. బాధితులకు సాయంపై కేంద్రంతో మాట్లాడుతున్నాం. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్నీ పరిశీలించా. ప్రస్తుతంపై నుంచి ప్రవాహం రావడం లేదు. ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లు పూడ్చాలి.. అదే మా లక్ష్యం. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం కూడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాం. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాం. 149 అర్బన్, 30 రూరల్ సచివాలయాల నుంచి పనులు చేపట్టాం. 3.12 లక్షల ఆహార పొట్లాలు, 11.5 లక్షల వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు పంపిణీ చేశాం. నీరు నిల్వ ఉన్న చోట తప్ప మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాం. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశాం. 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. 1,300 పీడీఎస్ వాహనాలు తిరుగుతున్నాయి. ప్రతి కుటుంబానికి నిత్యావసరాల కిట్ ఇస్తున్నాం. మూడ్రోజుల్లో అందరికీ అందుతాయి అని సీఎం చంద్రబాబు వివరించారు.

---

### ఈనెల 16 వరకు ఎంహెచ్ఎం కోర్స్
## దరఖాస్తుకు గడువు పెంపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిమ్స్ ఆస్పత్రిలో అందించే ఎంహెచ్ఎం కోర్సు ప్రవేశానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 16 వరకు గడువు పెంచడం జరిగిందనిమరియు ఆన్లైన్ లో సబ్మిట్ చేసిన అప్లికేషన్ ఫామ్ యొక్క హార్డ్ కాపీ ఆస్పత్రిలో సబ్మిట్ చేయడానికి ఈనెల 18 వరకు గడువు పెంచినట్టు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, లైసెన్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు, 30 సంవత్సరాల లోపు వయసు గలవారు అర్హులని అన్నారు. ఈ కోర్సు పూర్తి చేసి సర్టిఫికెట్ పొందిన వారు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో నే కాకుండా ఫార్మా రంగంలో, ఇన్సూరెన్స్ తదితర కంపెనీలలో ఉద్యోగాలు సాధించవచ్చని, అర్హులకు ఫీజు రియంబర్స్మెంట్ అవకాశం కలదని అన్నారు.వచ్చే నెల 9న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ పాటిస్తూ అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.పూర్తి వివరాలకు నిమ్స్ వెబ్సైటు చూడవచ్చని అన్నారు.

---

## విచారణ లేకుండా క్రిమినల్ కేసులు తగదు
**డీజీపీని కోరిన ట్రెసా ప్రతినిధి బృందం**



హైదరాబాద్ తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలో పలు జిల్లాల్లో విధి నిర్వహణలో భాగంగా రెవెన్యూ అధికారులు తీసుకుంటున్న నిర్ణయాల్లో అక్కడక్కడ ఎవరైనా ఫిర్యాదు చేయగానే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కేసులు నమోదు చేస్తున్నారని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఎలాంటి విచారణ లేకుండా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న తహశీల్దార్లు, ఆర్డీవోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం తగదన్నారు. శుక్రవారం డీజీపీ జితేందర్ ని ట్రెసా అధ్యక్ష కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, కే గౌతమ్ కుమార్ నేతృాఎత్వంలో బృాఎందం కలిసింది. వనపర్తి, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాల్లో ఎలాంటి ముందుస్తు అనుమతి లేకుండా తహశీల్దార్లు, ఆర్డీవోలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని ఫిర్యాదు చేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 197(సిఆర్పిసి), కొత్త చట్టం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 సెక్షన్ 218(బిఎన్ఎస్ఎస్) కింద ఏదైనా మేజిస్ట్రేట్ హోదాలో ఉన్న అధికారిపైన విధి నిర్వహణలో భాగంగా తీసుకునే చర్యలపై కేసు నమోదు చేసి విచారణ చేయడానికి జిల్లా కలెక్టర్/ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఉందన్నారు. అది చట్టం చెబుతుందని, దీనిపై అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ కమిషనర్లకు రాతపూర్వమైన ఆదేశాలు ఇవ్వాలని డీజీపీని కోరారు. గతంలోనూ అనేక సార్లు విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. అలాగే ఇటీవల బాచుపల్లి తహశీల్దార్ పూల్ సింగ్ సర్వేకి సంబంధించిన విషయంలో లొకేషన్ స్కెచ్ పై అటెస్టెడ్ చేశారని, దానికి క్రిమినల్ కేస్ నమోదు చేశారన్నారు. ఆ కేసు నుంచి ఆయన పేరును తొలగించాలని, దీనిపై జిల్లా కలెక్టర్ తో విచారణ చేయించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీజీపీ ట్రెసా విజ్ఞప్తిని పరిశీలించి అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ కమిషనర్లకు తగు ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారు.


---

## నేను రైతునే.. వారి పరిస్థితి బాగా తెలుసు
**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

ఖమ్మం, సూర్య బ్యూరో: వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటించారు మరో కేంద్రమంత్రి బండి సంజయ్ తో కలిసి వరద ముప్పు ప్రాంతాల్లో కూసుమంచి మండలం నర్సింహులగూడెం నానుతండా వద్ద కొట్టుకుపోయిన రోడ్డు మరియు పంట పొలాలను పరిశీలించిన అనంతరం అనంతరం జుజ్జులరావు పేట రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు కేంద్రం తరవున వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు భారీ వరదలతో తో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు సంక్షోభ పరిస్థితుల్లో కేంద్రం వారికి అండగా నిలుస్తుంది గత ప్రభుత్వం కేంద్రానిధులను దారి మళ్ళి ఇచ్చింది ఎన్డీఆర్ఎఫ్ నిధులను సరిగా ఉపయోగించుకోలేదు నేను కూడా రైతునే రైతుల పరిస్థితి నాకు బాగా తెలుసు వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయి గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు పశువులు ఇతర మజీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం తరవున బాధితులకు అండగా నిలుస్తాం అని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

---

## కన్నుమూసిన వడ్డేపల్లి కృష్ణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రముఖ గీత రచయిత వడ్డేపల్లి కృాఎష్ణ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితమే తెలుగు సినీ రచయితల సంఘం ఆయనను జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించడం గమనార్హం. ఈ సంతోషకర సమయంలో ఆయన కన్నుమూశారు. వడ్డేపల్లి కృాఎష్ణ సిరిసిల్లలో చేనేత కుటుంబంలో జన్మించారు. తొలుత పోస్ట్ మేన్ గా ఉద్యోగం చేశారు. దర్శకుడిగా రెండు సినిమాలను తెరకెక్కించారు. ఆయన దర్శకత్వం వహించిన 'ఎక్కడకి వెళుతుందో మనసు' సినిమాలో సాయికుమార్ హీరోగా నటించారు. 'బలగం' సినిమాలో వడ్డేపల్లి నటించారు. ఆయన రాసిన వందలాది లలితగీతాలు ఆకాశవాణి, దూరదర్శన్ లో ప్రసారమయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో కూడా కృాఎష్ణ చురుగ్గా పాల్గొన్నారు.



## రాజకీయాలు చేయాల్సిన సమయం కాదిది : కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో వరద నష్టంపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో నిర్వహించిన భేటీ ముగిసింది. ఈ క్రమంలోనే బీజేపీ నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎంతో అన్ని విషయాలూ చర్చించామని, వరద నష్టాన్ని అంచనా వేసి సాయం ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని, ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయమని అన్నారు. ప్రస్తుతం సెంట్రల్ టీమ్స్ కూడా రాష్ట్రంలో పర్యటిస్తున్నాయని, నష్టాన్ని అంచనా వేసిన తర్వాత నిధుల కేటాయింపు ఉంటుందని చెప్పారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించిన నిబంధనలు సడలించాలని రేవంత్ కోరారు.

ప్రస్తుతం రాష్ట్రం వద్ద రూ.1340 కోట్ల రూపాలయ ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుటుందని తెలిపారు.

గత ప్రభుత్వం ఈ నిధులను వినియోగించుకోలేకపోయిందని, కానీ ఈ దఫా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# దర్శనానికి ఖైరతాబాద్ మహా గణపతి సిద్ధం

● ప్రాణం పోసిన శిల్పి ● జోష్‌ఫుల్‌గా ఆగమన్.. ● ఉత్సవాల బందోబస్తులో 400 మంది పోలీసులు.. ● నేత్ర పర్వంగా ఆగమన్ ● భారీ జంధ్యం, కండువా, గరికమాల ● బందోబస్తుల్లో మూడు షిఫ్టులకు 400 మంది పోలీసులు ● ట్రాఫిక్ ఆంక్షలు ● వాహనాలతో రాకండి : ఏసీపీ సంజయ్‌కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖైరతాబాద్ భారీ గణపతి భక్తుల పూజలందుకునేందుకు సిద్ధమయ్యాడు. ముహూర్తం ప్రకారం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శిల్పి చినస్వామి రాజేందర్ గణపతికి నేత్రాలను తీర్చిదిద్ది విగ్రహానికి ప్రాణం పోశారు. భక్తులు పెద్ద ఎత్తున జయజయ ధ్వానాలు చేస్తూ గణేష్ మహారాజ్కీ జై అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్‌రాజ్, కార్యదర్శి రాజ్కుమార్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు కొట్టి బలి తీశారు.

ఖైరతాబాద్ గణపతి పూర్తి స్థాయిలో సిద్ధమై కళ్లను తీర్చిదిద్దడంలో ఉత్సవ కమిటీ తొలిసారిగా ఆగమన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక యువకులు పెద్ద ఎత్తున ఈఆగమన్లో పాల్గొని జోష్గా నృఎత్యాలు చేశారు. యువతతో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి డాన్స్ చేసి సరదాగా గడిపారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి ఈ సందర్భంగా విచ్చేశారు. ఖైరతాబాద్ గణపతిని దర్శించుకునేందుకు ఈసారి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండడం, శని, ఆదివారాలు రెండు సార్లు రావడంతో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. తొలిరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు గవర్నర్లు పూజలకు రానుండడంతో 24 గంటల పాటు పోలీసులు 3 షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. భారీ గణపతి వద్ద బందోబస్తు కోసం ముగ్గురు డీఎస్పీలు, 13 మంది ఇన్స్పెక్టర్లు, 33 మంది ఎస్ఐలు, 22 ప్లాటూన్ల సిబ్బంది పనిచేస్తారని సైఫాబాద్ ఏసీపీ ఆర్ సంజయ్ కుమార్ తెలిపారు.

ఖైరతాబాద్ గణపతి దర్శనం కోసం వచ్చే భక్తులు సొంత వాహనాలను తీసుకురాకపోవడం మంచిది. రైల్వేగేటు గుండా నడచుకుంటూ వచ్చిన వారినే లోనికి అనుమతిస్తారు. ఈ మార్గంలో వాహనాలను అనుమతించబోరు.

ఖైరతాబాద్ ఫ్లైఓవర్ గుండా వచ్చిన వారు వాహనాలను ఐమాక్స్ పక్కనున్న పార్కింగ్ స్థలంలో పార్కు చేసి నడుచుకుంటూ దర్శనానికి రావాలి.

మింట్ కాంపౌండ్ వైపు వచ్చే భక్తులు వాహనాలను కారు రేసింగ్ ప్రాంతంలో పార్కు చేసి, నడచుకుంటూ దర్శనానికి రావాలి. రోడ్లపై వాహనాలను నిలిపితే సీజ్ చేస్తాం. గణపతికి మూడు వైపులా 500 మీటర్ల వరకు నో వెండింగ్ జోన్ ఉంది. చిరు వ్యాపారాలకు అనుమతి లేదని ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.. ఖైరతాబాద్ భారీ గణపతికి ఎప్పటిమాదిరిగానే ఖైరతాబాద్ పద్మశాలీ సంఘం వారు జంధ్యం, కండువా, నూతన పట్టువస్త్రాలను సిద్ధం చేశారు. గురువారం ఖైరతాబాద్ పద్మశాలి సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు కడారి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఏలె స్వామి వీటిని ప్రదర్శించారు. ఈసారి 75 అడుగుల భారీ జంధ్యం, కండువాలతో పాటు నైపుణ్యం కల చేనేత కళాకారులతో వీటిని తయారు చేయించామని, పండుగ రోజైన శనివారం రాజ్దూత్ హోటల్ నుంచి భారీ ర్యాలీగా వచ్చి గణపతికి వీటిని సమర్పించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని అధ్యక్షుడు శ్రీధర్ తెలిపారు.

## నేను రైతునే... వారి పరిస్థితి బాగా తెలుసు

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ఖమ్మం, సూర్య బ్యూరో : వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటించారు మరో కేంద్రమంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముప్పు ప్రాంతాల్లో కూసుమంచి మండలం నర్సింహులగూడెం నానుతండా వద్ద కొట్టుకుపోయిన రోడ్డు మరియు పంట పొలాలను పరిశీలించిన అనంతరం అనంతరం జుజ్జులరావు పేట రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు కేంద్రం తరఫున వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు భారీ వరదలతో తో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు సంక్షోభ పరిస్థితుల్లో కేంద్రం వారికి అండగా నిలుస్తుంది గత ప్రభుత్వం కేంద్రానిధులను దారి మళ్ళి ఇచ్చింది ఎన్డీఆర్ఎఫ్ నిధులను సరిగా ఉపయోగించుకోలేదు నేను కూడా రైతునే రైతుల పరిస్థితి నాకు బాగా తెలుసు వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయి గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు పశువులు ఇతర మజీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం తరఫున బాధితులకు అండగా నిలుస్తాం అని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి నేరుగా రాష్ట్ర సచివాలయానికి చేరుకోనున్నారు కేంద్రమంత్రి, డిప్యూటీ సీఎం. సచివాలయంలో వరద నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు. వరద నష్టంపై కేంద్ర మంత్రి హోదాలో సీఎంతో కలిసి తొలిసారి మీటింగ్ లో పాల్గొననున్నారు. సచివాలయంలో మీటింగ్ అనంతరం శివరాజ్ సింగ్ తో కలిసి బండి సంజయ్ బేగంపేటకు చేరుకున్నారు.



# కేంద్రం ఆదుకోవాలి

● తక్షణ సాయం అందించాలి ● ఏపీతో సమానంగా నిధులు కేటాయించాలి ● ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5438 కోట్ల నష్టం ● విపత్తు నిధుల వినియోగం నిబంధనలు సడలించాలి ● తక్షణ మరమ్మతులు, పనులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి ● కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృఎద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని విభాగాలు క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయని, సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, బండి సంజయ్తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సచివాలయంలో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృఎష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవలి భారీ వర్షాలతో వాటిల్లిన వరద నష్టపు తీవ్రతను ముఖ్యమంత్రి వివరించారు. ఖమ్మం, మహబూబ్నగర్, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని, కానీ వరద నష్టం భారీగా జరిగిందని సీఎం వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని దృఎశ్యాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో పాటు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మంత్రులకు చూపించారు.

ఒకే రోజులో అంచనాకు మించిన వర్షం పడటంతో ప్రధాన రహదారులతో పాటు రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు చాలాచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలో కట్ట కొట్టుకుపోవటంతో వేలాడుతున్న రైల్వే ట్రాక్ పరిస్థితిని, రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయారని, ఇప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని సీఎం చెప్పారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున వరద బాధిత కుటుంబాలకు రూ.10 వేలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెగిన చెర్వులు, కుంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల తాత్కాలిక మరమ్మతులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వీటిని శాశ్వతంగా వునరుద్ధరించే పనులకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృఎష్టికి తీసుకెళ్లారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో 50 శాతం ఉపయోగిస్తే.. ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకునేలా గతంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉండేది. 2021 వరకు ఇదే విధానం అమల్లో ఉంది. ఇప్పుడు వంద శాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతు పనులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించారు. గతంలో ఉన్నట్లుగా ఈ నిబంధనను సడలించాలని ముఖ్యమంత్రి కోరారు. వరద బాధిత ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులకు, శాశ్వత వునరుద్ధరణ పనులకు అంశాల వారీగా నిర్దేశించిన యూనిట్ రేట్లను కూడా పెంచాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వరదలతో దెబ్బతిన్న చెర్వులు, కుంటల తక్షణ మరమ్మతులకు కనీసం రూ.60 కోట్లు అవసరమవుతాయని, ఇప్పుడున్న నిర్ణీత రేట్ల ప్రకారం రూ.4 కోట్లు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ లోనూ భారీ నష్టం జరిగిందని, రాష్ట్రంలో ఎక్కువగా వరద నష్టం సంభవించిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు ఏపీకి సమీపంలోనే ఉన్నాయని, అందుకే ఏపీకి ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేసే విషయంలో పార్టీలు, రాజకీయాలకు తావు లేదని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ స్పష్టం చేశారు. కలిసికట్టుగా బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## మకాం మార్చే క్రమంలో మావోలకు శరాఘాతం



హైదరాబాద్ : అబూఝ్మాడ్ అడవుల్లో నిర్బంధం పెరిగిపోతున్న నేపథ్యంలో తెలంగాణలోకి అడుగుపెట్టాలని ప్రయత్నిస్తున్న ప్రతిసారీ మావోయిస్టులకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం అడవుల్లో గురువారం నాటి ఎన్కౌంటర్లో ఏకంగా ఆరుగురు మావోయిస్టులు మృఎతిచెందడం ఆ పార్టీని కోలుకోలేని దెబ్బతీసింది. తెలంగాణ ఆవిర్భవించాక ఒకే ఎన్కౌంటర్లో ఇంతమంది మరణించడం ఇదే తొలిసారి. ఈ ఎన్కౌంటర్తో 12 మంది సభ్యులు గల బీకే–ఏఎస్ఆర్ (భద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామరాజు) డివిజన్ కమిటీ తుడిచి పెట్టుకుపోయింది. ఎదురుకాల్పుల నుంచి మాసయ్య అనే సభ్యుడు తప్పించుకోగా.. ఇదే కమిటీ సభ్యుడు అశోక్ అలియాస్ విజేందర్ గత జులైలో ఇదే జిల్లా దామెరతోగు అటవీప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మరణించారు. ఇటీవలే మరో ముగ్గురు సభ్యులను పోలీసులు చర్లలో అరెస్ట్ చేశారు. ఘటనాస్థలిలో లేకపోవడంతో కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ మాత్రమే మిగిలినట్లయింది. గత మే నుంచి లచ్చన్న బృఎందం దామెరతోగు, కరకగూడెం, గుండాల, తాడ్వాయి అడవుల్లో సంచరిస్తున్నట్లు పోలీసులకు అప్పుడే విశ్వసనీయ సమాచారం అందింది. ఛత్తీస్గఢ్కు తిరిగి వెళ్లేందుకు మావోయిస్టులు ప్రయత్నించినా గోదావరి నది ఉధ్ధృఎతి కారణంగా సాధ్యం కాలేదని తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే గోదావరి నదిని దాటే ఫెర్రీ పాయింట్ల వద్ద పోలీసులు నిఘా ఉంచడంతో పాటు కూంబింగ్ ముమ్మరం చేయడంతో మావోయిస్టులు భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.

**అటు ఎన్కౌంటర్లు.. ఇటు ఎదురుదెబ్బలు**

తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో పాగావేసే మావోయిస్టుల ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. 2015 సెప్టెంబరు 15న ములుగు వెంగళాపూర్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో హనుమకొండ వడ్డేపల్లికి చెందిన ఎంటెక్ విద్యార్థి శ్రుతి అలియాస్ మహిత, వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన విద్యాసాగర్రెడ్డి అలియాస్ సాగర్ మృఎతిచెందారు. 2020లో రాష్ట్రంలో మకాం వేసేందుకు రాష్ట్రకమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ బృఎందం ఆసిఫాబాద్ అడవుల్లో ఆరు నెలలపాటు సంచరించింది. ఈక్రమంలో అయిదారు ఎన్కౌంటర్లు చోటుచేసుకోగా భాస్కర్ త్రుటిలో తప్పించుకోగలిగారు. సెప్టెంబరు 20న అక్కడి కదంబ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. మూడు రోజులకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెన్నాపురం అడవుల్లో ముగ్గురు మావోయిస్టులు ఎన్కౌంటర్లో మరణించారు. 2020 అక్టోబరులో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో తెరాస కార్యకర్త భీమేశ్వరరావును ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు చంపేశారు. వారం రోజులకే సమీపంలోని మంగపేట అడవుల్లో ఇద్దరు మావోయిస్టులను ఎన్కౌంటర్లో పోలీసులు మట్టుపెట్టారు. 2020లో డీకేఎస్జడ్సీ కార్యదర్శి రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్న.. 2021 జూన్లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాప నారాయణ అలియాస్ హరిభూషణ్ అనారోగ్యంతో మృఎతిచెందడం పార్టీకి అశనిపాతంలా మారింది. 2021 అక్టోబరులో ములుగు జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మృఎత్యువాత పడ్డారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 51 మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మరణించగా.. 302 మంది లొంగిపోయారు. మృఎతుల్లో 28 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లావారే. పది మంది ములుగు.. అయిదుగురు ఖమ్మం.. ఇద్దరు ఆసిఫాబాద్.. మరో ఇద్దరు వరంగల్ గ్రామీణం.. ఆదిలాబాద్, హైదరాబాద్, నల్గొండ, వరంగల్ అర్బన్ జిల్లాల నుంచి ఒక్కొక్కరున్నారు. ఎన్కౌంటర్ల సందర్భంగా మావోయిస్టులకు చెందిన 136 ఆయుధాల్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్

## ప్రకటించిన ఏఐసీసీ

● పార్టీకి విధేయుడుగా గుర్తింపు ● ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ నూతన పీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతకు ఏఐసీసీ అధిష్టానం కీలక పదవి అప్పగించింది. దీంతో బీసీ సంఘాలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం జులై 7వ తేదీతో పూర్తైంది. అప్పటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేసింది. ఎట్టకేలకు మహేష్ కుమార్ గౌడ్ను పీసీసీ చీఫ్గా నియమిస్తూ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, పీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోటీ పడ్డారు. అయితే, మహేష్కుమార్గౌడ్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఆయన 2023లో పీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా, వర్కింగ్ ప్రెసిడెంట్గానూ కొనసాగుతున్నారు.

ఇదీ రాజకీయ నేపథ్యం

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 1966, ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలం రహత్ నగర్లో జన్మించారు. డిగ్రీ చదివే రోజుల్లో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. 2013 – 14 సమయంలో ఏపీ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్గా చేశారు.


2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించగా.. అధిష్టానం మైనార్టీలకు కేటాయించడంతో మహేష్ కుమార్ పోటీ నుంచి తప్పుకొన్నారు. సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా నియమితులయ్యారు.

2021 జూన్ 26న పీసీసీ కార్య నిర్వహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023లో టీపీసీసీ ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమే అయ్యింది. ఈ ఏడాది జనవరి 31న ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పుడు ఏఐసీసీ చీఫ్గా నియమితులయ్యారు.

## శ్రీ మహా దశ విద్యా గణపతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; తెలంగాణ రాష్ట్రంలో వినాయక పర్వ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు రకరకాల మహాగణపతి విగ్రహాలు ప్రతిష్ట నేపథ్యంలో హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో సైతం భారీ గణపతులను ప్రతిష్టిస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి స్వయంభూ గణపతి ఆలయ ఆవరణం లో నిర్మించినబడినటువంటి 28 ఫీట్ల శ్రీ మహా దశా విద్యా గణపతి భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఈ ఖాళ కార్యక్రమానికి 25 ఏళ్లు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈసారి ఖైరతాబాద్ మహాగణపతి తరువాత నిర్మిస్తున్నటువంటి కళాకారులచే బాచుపల్లి గణపతి రూపొందించబడడం విశేషం. బాచుపల్లి గణపతిని యావత్ తెలంగాణలోనే రెండవ భారీ విగ్రహంగా చాటాలనే చిన్న ప్రయత్నం అని ఆగం పాండు తెలిపారు.

## భాగ్యనగరంలో దంచికొడుతున్న భారీ వర్షం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో తడిసి ముద్దైన భాగ్యనగరం హైదరాబాద్లో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది. 5 గంటల సమయంలో వాన ఆరంభమైంది. నగరవ్యాప్తంగా వర్షం పడుతోంది. నాంపల్లి, లక్డీకపూల్, మాసబ్ ట్యాంక్ ప్రాంతాల్లోనైతే కుండపోత వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహదీపట్నం, టోలిచౌకీ, షేక్పేట్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, హఫీజ్పేట్లలో కూడా వర్షం కురుస్తోంది. సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్లో వాతావరణం కాస్త పొడిగానే కనిపించింది. అయితే ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి పరిస్థితి మొత్తం మారిపోయింది.

మళ్లీ మొదలైన ట్రాఫిక్ కష్టాలు

అనూహ్యంగా భారీ వర్షం పడుతుండడంతో మహానగరం హైదరాబాద్లో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదలైంది. ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది. మరోవైపు రేపు (శనివారం) వినాయక చవితి నేపథ్యంలో ఆ సందడి కూడా నగరంలో కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన పనులకు కూడా వర్షం ఆటంకంగా మారింది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
EE డివిజన్-15, సికింద్రాబాద్ జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.24/EE/Div-15/SBZ/GHMC/2024-25, తేది: 05-09-2024
పని పేరు: GHMC-SBZ- వినాయక చవితి & ఇతర పండుగల ఊరేగింపు మార్గాలు మరియు 2024-25లో (30 రోజులు) సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, UBD, GHMCలోని అంతర్గత కాలనీ మార్గాలను నిర్ధారించే సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ కత్తిరింపు కోసం వెహికల్ మౌంటెడ్ బకెట్ నిచ్చెనను అందించడం. (రూ. 2.79 లక్షలు), బిడ్ చివరి తేదీ & సమయం: 11.09.2024 మ॥ 02:15 గంటలకు. శ్రీ S. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, సర్కిల్-15 ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC సెల్: 9704456422. సంబంధిత వ్యక్తుల చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, SBZ, GHMC అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ WWW.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, SBZ,, GHMC
DIPR.RO.No.3852-PP/CL/Advt/1/2024-25 , Dt: 06-09-2024

అనుకోని సంఘటనతో కకలావికలమ్మై, బ్రతుకులన్నీ బురదలమయమ్మై, కన్నీటి వరదలమయమ్మై సర్వం పోగొట్టుకుని, పిల్లా పాపలతో కళ్ళలో ప్రాణాలు పెట్టుకుని బ్రతికి బయటపడితే చాలనే దీనావస్థలో ప్రాణాలను కాపాడమని సహాయం కోసం అర్థిస్తున్న అనేకమంది ఆర్తనాదాలను కొందరు స్వార్థపరులు ఆర్థికవనరులుగా మార్చుకునే ప్రయత్నం చేయడమనేది చూస్తే 'మాయమ్మైపోతున్న దమ్మా! మనిషన్నవాడు, మచ్చుకైనా కానరాడు మానవత్వం ఉన్న వాడు' అన్న మాట అక్షరాలా నిజమనిపిస్తోంది. ప్రాణభయంతో ఒక రాత్రంతా నీళ్ళలో, చీకట్లో, విషపు కీటకాల మధ్య గడిపి అయిన వాళ్లెవరికి ఫోన్ చేసే అవకాశం కూడా లేక కుటుంబ సభ్యుల్లో

## విపత్తుల విషాదపు నీడలు

కొంతమంది కనబడక ఏమ్మైపోయారోననే ఆందోళనతో ఎప్పుడు తెల్లారుతుందా, ఎవరు సహాయం అందిస్తారా అని ఎదురుచూపులతోనే ఒక రోజంతా గడిచిపోయి మంచినీరు, ఆహారం కూడా లేక, కాలకృత్యాలు తీర్చుకునే అవకాశం లేక శరీరాలు శుష్కించి పోయి ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు కూడా తమదాకా రాక రోదిస్తున్న సందర్భంలో విషయం తెల్సుకున్న తమ స్నేహితులో, బంధువులో పూనుకుని అనేక శ్రమలకోర్చి ప్రైవేటు పడవలకు పది వేలనుండి ఇరవ్మై వేలు కట్టి మరీ తీసుకువచ్చారు. ఇక గుక్కెడు మంచినీళ్ళకోసం, చంటిపిల్లలకు చుక్క పాలకోసం పరితపిస్తున్న వాళ్ళు కిలోమీటరు దూరం నీళ్ళలో ఈదుకుంటూ నీళ్ళ బాటిల్స్, పాల ప్యాకెట్లు, ఆహారం, టిఫిన్ మొదల్కైనవి వందలు, వేలు పెట్టి కొనుక్కోవాల్సి వచ్చింది. ఈ సమయంలో స్వచ్ఛందంగా పాపభీతితో సహాయం అందించాల్సిన వాళ్ళు ఆ అభాగ్యుల ఆకలిని, అన్నార్తుల ఆక్రందనలను, తమ నాలుగింతలు పెంచిన రేట్లతో ఖరీద్కైన స్వార్థంతో తమ జేబు నింపుకుని వారి ఆకలితో వ్యాపారం చేశారు. కష్టపడి రూపాయి రూపాయి పోగుచేసి, లేదా వడ్డీలకు అప్పుచేసి ఇన్స్టాల్మెంట్లో కొనుక్కున్న టి.వి., వాషింగ్ మిషన్, మంచం, టూవీలర్స్, సెల్ఫోన్లతోపాటు, ఇంట్లోని పాత్రసామాగ్రి, నిత్యావసర సరుకులు, బట్టలతో సహా కళ్ళెదుటే నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి కట్టుబట్టలతో మిగిలిన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు దయనీయమ్మైన పరిస్థితిలో నీళ్ళలో నుండి బయటకు రావడానికి గత్యంతరం లేక కనికరం లేని కాసులవేటలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈ వరదలోంచి, బురదలోంచి బయటకు రావడానికి చిన్నపిల్లలుంటే ఒకరేటు, వృద్ధులుంటే ఒకరేటు, రోగిష్టి వాళ్ళుంటే మరోరేటు, మనిషికి ఐదు వందలనుండి రెండు వేలవరకు మర పడవలకు, ట్రాక్టర్లకు ఖర్చుపెట్టుకోవాల్సివచ్చిన దుస్థితి. ఈ పరిస్థితుల్లో మర పడవల వాళ్ళు, ట్రాక్టర్లవార్లు, కొంతమంది ఆటోలవాళ్ళు డబ్బు సంపాదనే లక్ష్యంగా వ్యవహరించిన తీరు, మరికొంతమంది ఆహారంతో చేసిన వ్యాపారం మానవత్వానికి మాయని మచ్చ. బయటకు వచ్చిన తర్వాత బస్ చార్జీలకు కూడా డబ్బులు లేక ఎక్కడికి వెళ్ళాలో తెలియని పరిస్థితి. ఇంత పెద్ద విపత్తులో ప్రతి మనిషిని పట్టించుకోవడం అసాధ్యమ్కైనా విఫల కార్యాచరణతోపాటు ప్రజలను ప్రకృతికి వదిలేసి, అశక్తతను, అవసరాలను క్యాష్ చేసుకుంటున్న వారిని కట్టడి కూడా చేయలేకపోవడం ప్రభుత్వాలను అప్రతిష్టపాల్జేసింది. తెలుగు రాష్ట్రాలలోని పరిస్థితులను చూసి చలించిపోయిన ఇతర రాష్రాల ప్రజలు, ఇతర ప్రాంతాల ప్రజలు, ఇంకా అనేక స్థానిక స్వచ్ఛంద సంస్థలు, డివోటీస్, కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల కనీసావసరాలు తీర్చేందుకు కార్యరంగంలోకి దిగి ఆహారము పాలు, నిత్యావసర వస్తువులు ఉచితంగా పంచేందుకు ముందుకు రావడం హర్షణీయం. కానీ ముందు రెండురోజుల్లోనే జరగాల్సిన నష్టమంతా జరిగిపోయింది. గత యాభ్కైయేళ్ళుగా ఇలాంటి విపత్తునెరుగని ప్రజలు ఒకవ్మైపు చావుకోరల్లో చిక్కుకుని, మరొకవ్మైపు ఆర్థిక ఇబ్బందులనెదుర్కొని బ్రతికి ప్రాణాలు దక్కించుకున్నా వరద ముంపునుంచి ఇంకా పూర్తిగా బయటపడలేదు కాబట్టి మానవత్వం చూపి వారికి మనోధ్కైర్యాన్నిద్దాం.!

# స్వర్గం..అవసరమా !

పుణ్యం చేసినవాడు స్వర్గం .. పాపం చేసినవాడు నరకంపోతాడు. పుణ్యం అంటే ఎమిటి ? పాపం అంటే ఎమిటి ? స్వర్గంలో ఏముంటుంది ? నరకంలో ఏమంటుంది ? స్వర్గంలో రంభ ఉర్వశి మేనక తిలోత్తమ లుంటారు . ఈనలుగురు ఎల్లప్పుడు డాన్సుస్తూనేఉంటారు. ఆకలిదప్పులుండవు.పనిచెయ్యాల్సినవసరంలేదు. టీవీలుండవు. రేడియో లుండవు. సెల్ ఫోన్ లుండవు. చదువు కోటానికి పుస్తకాలుండవ్ను. అనెదవసరంలేదు. ఇవన్నియున్నట్లు ఎక్కడరాయలేదు. సినిమాహాల్ ఉండదు. స్వర్గం అనేదానికి అధిపతి ఇంద్రుఁడు. వాడే అక్కడ రాజు . స్వర్గము వెళ్లినవాళ్ళందరూ వాడికింద అణిగిమణిగివుండాలి. మనకున్నట్లు పౌరహక్కులు , ప్రజాస్వామ్యము ఉండవు. ఇంకా పొద్దున్న దేవుడి కి దన్నంపెట్టి , దేవుడికి మూడుపూటలా అన్నంపెట్టి , నిద్రపుచ్చి , మళ్లాలేపి ఇవన్ని పురోహితుడు చేస్తున్నాడు కదా ! వీడు ముందుగా స్వర్గం పోతాడు. ఫాస్టర్ వేషంవేసుకొని , నాన్ని జేబులుకొట్టి , కూంటోణ్ణినడిపిస్తాను ,మూగవాన్ని మాట్లాడిస్తాను అనిమోసంచేసేవాడుకూడా స్వర్గంపోతాడు. రోజుకు ఐదుసార్లో , ఆరుసార్లో గుడ్డపరచుకొని అల్లో అంటు అరచేవాళ్ళు ముందుగా స్వర్గం చేరుకుంటారు. యుద్ధంలో వీరమరణం పొందిన లక్షలాదిమంది స్వర్గం పోతారు. మనుస్మృతిలో చెప్పినట్లు ఏమిఆశించకుండా బ్రహ్మలకు , క్షత్రియులకు , వైస్యులకు సేవలు చేసిన సూద్రులు స్వర్గం చేరుకుంటారు. వీరందరికి అక్కడ ఇళ్ళు ఉన్నట్లు ఏగ్రంధములోను రాయబడలేదు.ఇళ్ళులేకపోతే వానవస్తే ఎలా ! ఎండకు ఎక్కడుండాలి ? ఏదన్న కొరికే కలిగినపుడు ఏమిచెయ్యాలి ? ఆడవాళ్లు ఆనాలుగురుతప్ప ఇంకెవరు లేరుకదా ! చచ్చినవాళ్ళందరూ అనగా పుణ్యంచేసికున్న మనతాతలు , ముత్తాతలు ఇంకా రంభ ఉర్వశి లకోసం క్యూ లోనే ఉన్నారని కందుకూరి వీరేశలింగం ఒక పుస్తకంలో వ్రాశాడు. మనకి ఆఅవకాశం ఇంకా ఎన్నిసంవత్సరాలకు వస్తదో !!
కనుక ఎందుకబ్బా ఆస్వర్గం ? అవసరమా ?

**నార్నెవెంకటసుబ్బయ్య**
**9290617819**

# విపక్షనేతకు నిలువెల్లా విషమేనా?

● ప్రకృతి నష్టానికన్నా మిన్నగా మాటలు ● పరిపక్వత లేని మాటలతో ప్రభుత్వం పై యుద్ధం ● అడుగడుగునా వరదో బురద రాజకీయం
● వికృతరాజకీయాలతో పరిస్తితులను పక్కదారి పట్టించే యత్నం ● తన భాధను జనం భాధగా చిత్రించేందుకు తెగ తాపత్రయం

**నీరుకొండ ప్రసాద్**
**9849625610**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను సృష్టించిన బీభత్సం మాటలకందనిది. ఏక దాటిగా కురిసిన మూడురోజులు కుండ పోత వానలతో సామర్థ్యానికి మించి వరద రావడంతో బుడమేరు పొంగి విజయవాడను ముంచేసింది.గత 50 ఏళ్లలో ఎన్నడూ రానంత వరద రావడంతో విజయవాడ జలమయం అయి జనజీవనం స్తంభించింది.ఇళ్ళు,రోడ్ల పై 7 అడుగులు మేర నీరు నిలిచింది. నదులు, వాగులు, వంకలు, చెరువులు ఏకమయ్యాయి. రోడ్లకు, కాల్వలకు, చెరువులకు గండ్లు పడ్డాయి. హైవేలపైకి వరద నీరు ఉప్పొంగడంతో రవాణా నిలిచిపోయింది. రైళ్లు, బస్సులు, విమానాలు రద్దయ్యాయి. లక్షల ఎకరాల్లో పంటలు నీటి పాలయ్యాయి. విజయవాడ కన్నీటి వాడ అయింది. జల ప్రళయంలో చిక్కుకొన్న ఆపన్నులకు ఆపన్న హస్తం అందించేందుకు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టి భాధితులను ఆదుకోవడంకోసం తనదైన శైలిలో సియం చంద్రబాబు కంటి మీద కునుకు లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటించి నేను వున్నాను అధైర్య పడకండి ఆదుకొంటాను అంటూ భరోసా ఇస్తున్నారు. ప్రజలను రక్షిస్తూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసి, కేంద్రంతో మాట్లాడి హర్యానా, లాంటి సుదూర ప్రాంతాల నుంచి ఆర్మీ హెలీకాప్టర్లను, స్పీడ్ బోట్లను తెప్పించి ప్రజలకు పాలు, ఆహారం, తాగునీరు, కొవ్వొత్తులు, టార్చు,బట్టలు అన్నీఅందించే విధంగా యంత్ర%శీ%గాన్ని ప్రజల వద్దకు పంపించారు.కలెక్టరేట్ను తన కార్యాలయంగా మార్చుకుని అయిదు రోజులుగా రాత్రి,పగలు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ, బాధితులను ప్రత్యక్షంగా కలుసుకుని ధైర్యం చెబుతూ మధ్యలో సమీక్షలు నిర్వహిస్తూ అలుపెరగకుండా సీయం చంద్రబాబు శ్రమిస్తున్నారు.భాధితులకు బాసటగా నిలిచేందుకు సీయం చంద్రబాబు అయిదు రోజులుగా సహాయక చర్యలు చేపట్టి రాత్రీ,పగలు నిర్విరామంగా శ్రమిస్తున్నారు.మంత్రులు, అధికారులు,పార్టీ కార్యకర్తలు బాధితులను ఆదుకునే పనిలో వున్నారు. సెక్యూరిటీ కారణాల రీత్యా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించవద్దని సియం చంద్రబాబుకు నిఘా వర్గాలు సూచించినా, ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారి దగ్గరకు వెళ్లకుండా ఎలా ఉంటామని ముంపు ప్రాంతాలకు వెళ్ళి బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసు కొంటు వారిని పరామర్శిస్తున్నారు.అంతేకాదు చంద్రబాబు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగున్నర గంటలపాటు 22 కిలోమీటర్ల దూరం జేసీబీ యంత్రంపై నిలబడి పర్యటించారు.ఎక్కువ మంది బాధితులను కలవాలని వరద నీటిలో జేసీబీ పై తిరుగుతూ ప్రతి చోటా బాధితులతో మాట్లాడి వారికి సాయం అందుతోందా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొన్నారు.రాత్రి,పగలు 74 ఏళ్ల వయస్సు లోతిరుగుతూ భాధితులను పరామర్శించి ఆదుకొంటాను ,అధైర్య పడకండని ముఖ్యమంత్రి చంద్రబాబు భాధితులకు భరోసా ఇవ్వడం అసాధారణం. విపత్తులు విరుచు పడ్డప్పుడు అర్ధరాత్రి ప్రజలను పరామర్శించిన ముఖ్యమంత్రి ఉన్నారా? ప్రజల మధ్యన నిలబడి సాయం అందించిన పరిస్తితి వుందా? గత ఐదేళ్ళ ప్రభుత్వంలో అది జరిగిందా?అయినా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వికృత రాజకీయం చేస్తూ విషం కక్కుతున్నాడు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు జగన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తోంది. జగన్, చంద్రబాబుపై అసంబద్ధ ఆరోపణలు చేసినట్టుగానే ఆయన ముఠా కూడా విషం కక్కుతున్నది. విజయవాడలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా జగన్ రెడ్డి, చంద్రబాబు ఇంటికి, బుడమేరు వరదలకు లింక్ పెట్టి పొంతలేని ఆరోపణలు చెయ్యడం ఆయన అజ్ఞానికి నిదర్శనం. విజయవాడ ముంపు ప్రాంతాల్లో మంచినీళ్లు దొరకడం లేదని, బిస్కెట్లు మాత్రమే ఇస్తున్నారని వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.పదే పదే అమరావతి మునిగిందని, చంద్రబాబు ఇల్లు మునిగిందంటూ రోత రాజకీయ పార్టీ దుష్ప్రచారానికి పరిమితమైంది తప్ప, లక్షలాది వరద బాధితులను ఆదుకోవటంలో విఫలమైంది. గత అయిదు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నడుము లోతు నీళ్లలో నడుస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నారు. కానీ వైసీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడా అడ్రస్ లేరు. మాజీ సీఎం జగన్రెడ్డి కూడా కెమెరా ముందు కాసేపు నటించి,మొసలి కన్నీరు కార్చి వెళ్లిపోయాడు.బుడమేరుకు, కృష్ణా నదికి ఎలాంటి సంబంధం లేదని, బుడమేరు ఎక్కడ ఉందో జగన్కు తెలియదని, బుడమేరు వాగును నదిగా పోల్చటంతో జగన్రెడ్డి పిచ్చి ఎంత పీక్స్ కు చేరిందో అర్థం అవుతుంది. తన భాధను జనం భాధగా చిత్రించేందుకు ప్రభుత్వం పై విషం కక్కడం ఏమిటి? జగన్ రెడ్డిలో నిలువెల్లా విషమే ప్రవహిస్తుంది.నోరు తెరిస్తే విషమే బయటికి వస్తుంది.మానవత్వం చూపించి ఆపత్కాలంలో ఆదుకోవాల్సిన వారు శవాల మీద పేలాలు ఏరుకొనే దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతూ విపత్కర పరిస్థితుల్లో వికృత మనస్తత్వంతో విషం చిమ్ముతున్నాడు.విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ముంపుపై ముందస్తు హెచ్చరికలు చేయలేదని,చంద్రబాబు ఇల్లు కాపాడుకోవడానికి బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడ మీదకు వదిలారని మాట్లాడారు.అసలు బుడమేరుకు గేట్లు లేవని తెలియని అజ్ఞాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎలా అయ్యాడో తెలియదు.చంద్రబాబు పై ఆరోపణలు చేసి రాజకీయం జుర్రుకోనే ప్రయత్నం చేశారు.ఆపదలో వున్నవారిని ఆదుకోవాల్సిన సమయంలో కుట్రలు చెయ్యడం,సహాయక చర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నం చెయ్యడం బాధ్యాతా రాహిత్యం.గత ఐదేళ్లు వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడంతో ఇప్పుడు ఏ వ్యవస్థ బాధ్యతగా పనిచేయని పరిస్థితి.బుడమేరు కు గండి పడటం పై కొందరికి అనుమానాలు తలెత్తు తున్నాయి. కూటమి ప్రభుత్వాన్ని,సియం చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలన్న కుట్రతో స్వార్థ రాజకీయ శక్తులు,క్రిమినల్స్ ఈ పాపానికి ఒడి గట్టరన్ననమ్మకం ఏముంది? ఎందుకంటే రాజకీయ ప్రయోజనం పొందాలని సొంత బాబాయినే గొడ్డలితో నరికి చంపి సొంత మీడియాలో నారా సుర రక్త చరిత్ర అని వార్తలు రాయించి రాజకీయ ప్రయోజనం పొందిన వారిపై ఇలాంటి అనుమానాలు రాకుండా ఎలా ఉంటాయి. రాష్ట్ర ప్రయోజనాలు,ప్రజా ప్రయోజనాలు కన్నా తమకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమను కొనే వారు ఎంత కైనా,దేనికైనా తెగిస్తారు. జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా వుంది. ఆయన ఆలోచనలు, విపరీత,వికృత ధోరణి తెలియని వారు లేరు. కూటమి ప్రభుత్వాన్నిపని చేయలేని పరిస్థితి కల్పిం చాలనే ప్రణాళికతో వున్నారు. చంద్రబాబు ను ప్రశాంతంగా పరిపాలన చేసు కొనే అవకాశం కల్పిస్తే, ఆయన నుంచి తిరిగి అధికారం పొందడం అసాధ్యమన్న భయంతో ఇటువంటి వికృత విమర్శలు,ఆరోపణలు చేస్తున్నట్లు అర్థం అవుతుంది. కేంద్రంతో మాట్లాడి రాష్ట్ర అభివృద్ధికి కావలసిన నిధులు తెస్తున్నాడన్న ప్రచారం జరగడంతో చంద్రబాబు నాయుడు పట్ల ప్రజలలో సానుకూల భావాలు వ్యాప్తి చెందు తున్నాయి. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగి పోతాయన్న నమ్మకం ఏర్పడుతున్నది. ఇది తనకు మరింత నష్టం అని, ఐదేళ్లలో తాను చేయ లేకపోయిన పనులు మూడు నెలల్లోనే చంద్రబాబు మొదలు పెట్టేయడం వల్ల తన ప్రతిష్టకు భంగం కలుగుతున్నదని,తాను రాజకీయంగా సమాధి కావాల్సి వస్తుందని భావిస్తున్నాడు జగన్ రెడ్డి .భ్రష్టు పట్టిన వ్యవస్థలను చక్కదిద్ది పరిపాలన గాడిలో పెట్టకుండా, చంద్రబాబు తన దృష్టిని అభివృద్ధి మీద, తన తప్పుల పై విచారణ చేపట్టకుండా చెయ్యడం, పరిపాలన సజావుగా జరగ కుండా నష్టం చేసే కుట్రలు చేసి ప్రభుత్వాన్నిసాఫీగా నడవనివ్వకుండా అభివృద్ధిని అడ్డుకోవాలన్న లక్ష్యం జగన్ లో కనిపిస్తుంది. ఒక వరద బాధితుల మధ్య నిలబడి ముఖ్యమంత్రే స్వయంగా ఆదుకొనేందుకు నానా అవస్థలు పడుతూ సర్వశక్తులు ఒడ్డుతుంటే ,విపత్కర పరిస్థితుల్లో వికృత విమర్శలు చేసి రాజకీయంగా బతకాలనుకోవడం జగన్ రెడ్డి గతిమాలిన రాజకీయాలకు నిదర్శనం.ఎన్ని తప్పుడు విమర్శలు చేసినా ఆపద సమయంలోభాదితులకు అండగా నిలబడింది ఎవరో ప్రజలు గ్రహించలేనంత అమాయకులు మాత్రం కాదు.



# 'బుల్డోజర్ సంస్కృతి' ఇంకానా...! ఇకపై చెల్లదు

● ప్రభుత్వాలకు చెంప ఛెళ్లుమనిపించిన సుప్రీం కోర్ట్ తీర్పు ● 'సత్వర న్యాయం' పేరుతో ఇండ్లను కూల్చ టం చట్ట విరుద్ధం
● వ్యక్తిగతంగా గిట్టని వారిపై రాజకీయంగా కక్ష తీర్చుకునే యత్నం ● తగిన సాక్షాలతో నేరం రుజువైతే తప్ప కూల్చటం న్యాయ సమ్మతం కాదు
● బుల్డోజర్లను కూల్చి వేయడం యోగి ప్రభుత్వానికి ఒక రివాజు ● ఇతే పంథాను అనుసరిస్తున్న తెలంగాణలోని రేవంత్ సర్కార్

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

సుప్రీంకోర్టు 2-9-2024 (సోమవారం) ఇచ్చిన తీర్పులో 'సత్వర న్యాయం' అనే పేరుతో నిందితుల ఇండ్లను కూల్చివేయటం చట్ట విరుద్ధమని స్పష్టంగా పేర్కొంది.ఈ తీర్పు ప్రత్యక్షంగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ కు పరోక్షంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి వారికి , వారి ప్రభుత్వ పాలనకు చెంపపెట్టు లాంటిదని చెప్పాల్సి ఉంటుంది. న్యాయం ముసుగులో ఈ ప్రభుత్వాలు తమకు వ్యక్తిగతంగా గిట్టని వారిపై రాజకీయంగా కక్ష తీర్చుకోవడానికి ఇలాంటి ప్రతీకార దాడులకు తెగబడటం చట్టవిరుద్ధం. రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తమ తీర్పులో తేటగా తేల్చి చెప్పింది.కొన్ని సందర్భాలలో నిందితులపై నేరం రుజువైనప్పటికీ కూడా వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్న ఇండ్లను,లేదా వారు వ్యాపారం చేసుకుంటున్న దుకాణాలను కూల్చి వేసి వారి ఆర్థిక మూలాలు దెబ్బతీయడం,వారి ఇళ్ళను కక్షతో కూల్చివేయటం సరికాదని తీర్పు చెప్పింది...ఇలాంటి చర్యలు అవసరమైతే ఆయా ప్రభుత్వాలు అధికార బలంతో కాకుండా ... చట్టబద్ధంగా నియమ,నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలి. అంతే కానీ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు. అంటే ఎక్కడైనా, ఏదైనా చట్టం నిబంధనల ఉల్లంఘింన జరిగితే, తగిన సాక్షాలతో నేరం రుజువైతే తప్ప కూల్చటం న్యాయ సమ్మతం కాదు.ఒకవేళ అక్రమ కట్టడాలను కూల్చి వేయాల్సి వస్తే అప్పుడు కూడా నిందితులకు ముందొస్తు నోటీసు తప్పక ఇవ్వాలి.వారికి న్యాయపరమైన రక్షణ పొందేందుకు అవకాశాలు కల్పించాలి. ఆ తర్వాతే బుల్డోజర్ కు పని చెప్పాల్సి ఉంటుంది.ఈ కోర్టు తీర్పులో పేర్కొన్న మార్గదర్శక నియమాలను ఇకముందైనా ప్రభుత్వాలు విధిగా పాటించాలి. గత పదేళ్ళుగా ఉత్తర ప్రదేశ్ లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యోగి నేతృత్వంలో కోర్టు కేసులూ, విచారణలు జరపకుండానే శిక్షలు అమలు పేరుతో ముఖ్యమంత్రి సినిమాల్లో హీరో వర్షిప్ ను పొందడం కోసం ఆగమేఘాల మీద బుల్డోజర్లను నిందితుల ఇండ్ల మీదకు నడిపించి వేలాది ఇండ్లను,దుకాణాలను ఒక మతాన్ని టార్గెట్ చేసుకొని కూల్చడం జరిగింది. అందుకే బాధితులు గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దూకుడికి కళ్ళెం వేశారు. ఒక మతం వారికి హిసాత్మక ఉగ్రవాద ఘటనలతో సంబంధం ఉన్నదని ముద్రవేసి ప్రభుత్వం ఆ వ్యక్తుల ఇండ్లను లక్ష్యంగా చేసుకొని బుల్డోజర్లను నడిపించి ఇళ్లను,షాపులను కూల్చి వేయడం యోగి ప్రభుత్వానికి ఒక రివాజుగా మారింది. ఒక వర్గం,ఒక మతానికి చెందిన వారే ఈ బుల్డోజర్ కూల్చివేతలకు బలైపోతున్నార నే ఆరోపణలు జాతీయ,అంతర్జాతీయ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ విమర్శను తప్పించుకునేందుకు అప్పుడప్పుడు కొందరు హిందువుల ఇళ్ళను కూడా మున్సిపల్ నియమాలను ఉల్లంఘించి నిర్మాణాలను చేశారని చెబుతూ ఇండ్లను నిర్ధాక్ష్యంగా కూల్చివేశారు.నిందితులపై కోర్టుకు వెళితే వారు స్టే ఆర్డర్ తెచ్చుకుంటారు. కనుక ప్రభుత్వం నిందితులకు కోర్టుకు వెళ్ళే అవకాశం లేకుండా కోర్టుకు శెలవదినాలను చూసుకొని రెండవ శనివారం, ఆదివారం చూసుకొని " సత్వర న్యాయం" ముసుగులో ఇళ్లను,దుకాణాలను కూల్చడం "యోగీ మార్క్" అయింది. ఈ ప్రక్రియకు ఆధ్యుడైన యోగి ఆదిత్యనాథ్ 'బుల్డోజర్ బాబా' గా ప్రసిద్ధి చెందాడు. ఆయన అనుచరులు యోగిని ఇతర మతస్థులను క్రూరంగా అణచివేసే ఒక 'హీరో'గా హైలెట్ చేశారు.అయితే ఈ దేశ పౌరులకు ప్రభుత్వం నుండి ఏవైనా సమస్యలు ఎదురైతే కోర్టులను ఆశ్రయించి రక్షణ పొందే హక్కును భారత రాజ్యాంగం తన పౌరులకు ఇచ్చింది. కోర్టులను ఆశ్రయించి స్టే ఆర్డర్,బేయిల్ పొందే తదితర రాజ్యాంగ రక్షణ హక్కులను హరించే, లేదా నిరాకరించే అధికారం స్థానిక,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు కూడా లేదు. యోగి అనుసరించే ఈ చట్ట వ్యతిరేక, ప్రమాదకరమైన ధోరణి మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కు కూడా ఎగబాకింది.మంచి కంటే ఇటువంటి అవలక్షణాలు తొందరగా ప్రభుత్వాలు ఎడాప్ట్ చేసుకుంటాయి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం నిందితునిగా పేర్కొన్న వ్యక్తి పేరు మీద కాకుండా ఇతరుల పేరు మీద నిర్మించిన ఇండ్లను కూడా కూల్చడం పరిపాటిగా మారింది.ఈ చర్య తీవ్ర విమర్శలకు గురైంది.రాజస్థాన్ లో ఉదయపూర్ లో ఇటీవల తన క్లాస్ మేట్ ను కత్తితో పొడిచిన ఓ విద్యార్థి తండ్రికి చెందిన ఇంటిని ప్రభుత్వం బుల్డోజర్ తో కూల్చివేసింది. ఈ విపరీతమైన హింసాయుత చట్ట వ్యతిరేక ధోరణిని సుప్రీం కోర్ట్ ప్రశ్నించింది.ఇలాంటి అవలక్షణాలను నిన్నటి దాకా బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రమే పరిమితమై ఉండేది. అయితే ఈ 'బుల్డోజర్ సంస్కృతి' లేదా 'సత్వర న్యాయం' అనే ప్రమాదకరమైన, అనారోగ్యకరమైన వైరస్ ఇప్పుడు తెలంగాణలో రేవంత్ సర్కార్ కు కూడా వ్యాపించింది. దీనిని రేవంత్ హైడ్రా పేరుతో ఆచరణలోకి తెచ్చాడు. నిబంధనలకు వ్యతిరేకంగా చెరువులను, కుంటలను, నాలాలను,ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో ఇళ్ళు,ఆకాశ హర్మ్యాలు, ఫామ్ హౌజ్ లు కట్టారంటూ రేవంత్ ప్రభుత్వం పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు నడపటం ఇప్పుడు వివాదాస్పదమైంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ జాతీయ స్థాయిలో వ్యతిరేకిస్తున్న ఈ "బుల్డోజర్ల సంస్కృతిని"... "సత్వర న్యాయాన్ని" అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ అమలు చేయడం విచిత్రమా లేక గతంలో బీజేపీతో అంటకాగినందుకు సహజంగా సంక్రమించిన జీన్స్ లక్షణమా!? ఇంతకు రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ విధానాలను అనుసరిస్తాడా లేక పాత వాసనలు చంపుకో లేక బీజేపీ (యోగి) విధానాలనే అనుసరిస్తాడా? అనేది ఆపార్టీ అగ్ర నేతలే నివృత్తి చేయాలి. పైగా ఈ అతిక్రమణలపై విపక్షలో ఉన్నప్పుడు ఆంధ్ర జ్యోతి రాధాకృష్ణ కు ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోలో... ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అయ్యప్ప సొసైటీ అపార్టు మెంట్లను కట్టిన వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చడాన్ని స్పష్టంగా వ్యతిరేకించాడు. ఇప్పుడు రేవంత్... యోగి మార్గాన్నే అనుసరిస్తున్నాడు. రేవంత్ చర్యలపై కేంద్ర కాంగ్రెస్ అగనేతలు తమ వైఖరిని స్పష్టం చేయాలి. అయితే రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విచక్షణా రహిత కూల్చివేతల పర్వానికి న్యాయస్థానంలో బ్రేకులు పడ్డాయి. అయితే చెరువులు,కుంటలు,నాలాలు లేదా ప్రభుత్వ భూములను ఆక్రమించి భవనాలను కట్టుకోవటాన్ని సిద్ధాంత రిత్యా విపక్షాలు కూడా సమర్ధించటం లేదు. అయితే ప్రభుత్వ చర్యలు, న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా జరగాలి. పేదలు, మధ్యతరగతి వేతన జీవులు బ్యాంకుల నుండి లోన్ తీసుకొని నిర్మించుకున్న ఇళ్ళను కూల్చవద్దని మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి,దమ్ము,ధైర్యం ఉంటే పారదర్శకంగా ముందుగా రాజకీయ నేతలు,మాజీ న్యాయమూర్తులు,పోలీసు బాసులు, ఉన్నత ఐఏఎస్ అధికారులు, బడా వ్యాపార వేత్తలు,సినిమా రంగ ప్రముఖులు, మొదలైన బిగ్ షాట్స్ ఆక్రమించి... ఫామ్ హౌస్ లు, విలాసవంతమైన విల్లాలు, ఆకాశ హర్మ్యాలను ముందుగా కూల్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు.అంతకంటే ముందు జీ.హెచ్.ఎమ్.సీ. నిర్మాణాలు, ప్రభుత్వ భవనాలు కూడా చట్టవ్యతిరేకంగా చెరువులను,నాలాలను ఆక్రమించి కట్టారు. ముందు వాటి సంగతి కూడా తేల్చమని వామ పక్షాలు, సామాన్య ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఆనాడు లంచాలు తెగ మేసి అప్పణంగా ప్రజలను దోచుకొని...అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరో ముందుగా వారి పేర్లు బయట పెట్టాలి. వారి అక్రమ సంపాదనను ప్రభుత్వం జప్తు చేయాలి.ఈ అధికారుల వెనుక ఉన్న అసలు రాజకీయ నేతలు ఎవరో... వారి పేర్లను పార్టీలకు అతీతంగా బయట పెట్టాలి. అలాంటి నిందితులకు కూడా చట్ట ప్రకారం ముందస్తు నోటీసులు ఇవ్వాలి. నిందితుల అధికార పత్రాలను ప్రభుత్వం పరిశీలించాలి. వారి వాదనలు వినాలి. చట్టపరంగా పద్ధతిప్రకారం ముందుకు పోవాలని తెలంగాణ హైకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. బాధితులకు న్యాయపరమైన ఉపశమనం పొందే అవకాశం ప్రభుత్వం కల్పించాలని కూడా కోర్టు తన తీర్పులో సూచించింది. ప్రభుత్వం ఇచ్చే కూల్చివేత్త ఉత్తర్వులను షోకాజ్ నోటీసులుగా పరిగణించాలని చెప్పటం గమనార్హం. ఇప్పుడు వేరే కేసుల్లోనూ సుప్రీంకోర్టు అదే మాట చెప్పింది. చట్టం నేరస్తులను శిక్షించమంటుంది. అది కూడా కోర్టులో బహిరంగ విచారణ తర్వాతే జరగాలి. "న్యాయం జరపటమే కాదు.న్యాయం జరుగుతున్నట్లు అనిపించాలి,కన్పించాలి కూడా" శిక్ష నేరస్తునికి పడాలి. అమాయకులైన అతని కుటుంబ సభ్యులకు కాదు.వారిని అన్యాయంగా రోడ్డుమీదికి తేవడం చట్ట విరుద్ధం. న్యాయవిరుద్ధం. ధర్మ విరుద్ధం కూడా.రాజ్యాంగం పౌరులకు కల్పించిన న్యాయపరమైన హక్కులను ప్రభుత్వమే హరించి వేయడం ఎంత మాత్రం సమర్ధనీయం కాదు. చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలే దానిని అతిక్రమించరాదు.ఇలా చేస్తే న్యాయ ప్రక్రియ పట్ల ప్రభుత్వాల అపనమ్మకాన్ని, వ్యతిరేకతను సూచిస్తుంది. న్యాయ వ్యవస్థలో ప్రతిదీ ఒక పద్ధతి ప్రకారం పోవాల్సి ఉంటుంది. అంటే ఎంతో కొంత ఈ ప్రక్రియలో జాప్యం తప్పనిసరిగా జరుగుతుంది.బాధితులకు తక్షణ న్యాయం జరగాలి నిజమే. ఎప్పుడో పదేళ్ళకు న్యాయం జరిగితే లాభమ లేదు. ఆలస్యంగా జరిగే న్యాయం ఒక రకంగా అన్యాయమే. కానీ దానికి భిన్నమైన "సత్వర న్యాయం" కూడా మరొక రకంగా అన్యాయమే అనేది సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయం కూడా.



# విశ్వమంతా వినాయకుడు

విఘ్నాలను పోగొట్టేందుకు ఒక దేవతను పూజించడం అనేది మన దేశంలో మాత్రమే కాకుండా అన్ని ప్రాచీన నాగరికతల్లోనూ కనిపిస్తుంది. గ్రీకు వారు దర్శినస్ అని పిలిచినా, రోమన్లు జేనస్ అని, ఈజిప్షియన్లు గునీస్ అని పిలిచినా వారంతా వినాయక రూపాలే. భారతీయుల వినాయక ఆరాధనా సంప్రదాయాన్ని ప్రపంచం నలుమూలలా విస్తరింప చేశారు. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో క్యారెట్ పట్టుకున్న వినాయకుణ్ణి గర్భధాతు గణపతి అంటారు. ఈ గణపతి విగ్రహాలు చైనా, జపాన్ దేశాల్లో లభించాయి. ఆగ్నేయాసియా దేశాలలో భారతీయులకు వాణిజ్య సంబంధాలు ఉండడం వల్ల భారతదేశానికి వెలుపల కూడా మన నాగరికత విస్తరించింది. అందులో ప్రముఖంగా చెప్పుకోవలసింది గణపతి ఆరాధనను గురించే.

**కొలంబస్‌కు ముందు నుంచి** ప్రాచీనకాలం నుంచే అమెరికాలో వినాయకుడి ఆరాధన ఉంది. దివాన్ చమన్ లాల్ తన 'హిందూ అమెరికా' అనే గ్రంథంలో కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుగొనే ముందే (1492) హిందువులు అక్కడికి చేరారనీ, వినాయకుని ఆరాధించారని అభిప్రాయపడ్డారు. అమెరికా ఖండంలోని పెరూ, మెక్సికోలలో ఇంకా తెగకు చెందిన ఆదివాసులలో గణపతి ఆరాధన ఉన్నట్లు ఆధారాలు లభిస్తున్నాయి. **లంకా ద్వీపంలో గణేశుడు** శ్రీలంకలోని 'పోలిన్నరువ' సమీపంలోని శివాలయంలోని ఒక స్తంభంపైన చతుర్భుజాలు, చేతిలో కుడుమును కలిగి ఉన్న వినాయకుని శిల్పం ఉంది. కొలొంబోకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలో 'కటర్ గమ్'లో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకునికి ప్రత్యేక సన్నిధి ఉంది. ఈ వినాయకుడిని హిందువులతో పాటు మహ్మదీయులు, క్రైస్తవులు కూడా పూజించడం విశేషం.

**ఏనుగుల దొర** చైనా భాషలో వినాయకుడిని 'కువాన్ షి-ఆయేన్' అని పిలుస్తారు. ఇక్కడి శాసనాల్లో వినాయకుని ఏనుగుల దొరగా పేర్కొన్నారు. చైనాలో క్రీ.శ. 531 ప్రాంతానికి చెందిన వినాయకుని శిల్పం ఒకటి 'కుంగ్-హ్సియన్' ఆలయ గోడలపై లభించింది. అలాగే 'తుని హువాన్' గుహలోని గోడలపై వినాయకుని విగ్రహం కనిపిస్తుంది. వీటిలో వినాయకుడు ఒక చేతిలో కమలం, మరో చేత 'చింతామణి' ని ధరించి ఉన్నాడు. అలాగే ఇద్దరు వినాయకులు ఒకరినొకరు కౌగిలించుకున్న రూపంలోని ప్రతిమ కూడా లభించింది. ఈ కవల వినాయక ప్రతిమ జపాన్ వినాయక ప్రతిమను పోలి ఉన్నది.

**బౌద్ధంలో వినాయకుడు**గణపతి ఆరాధన 10వ శతాబ్దం నాటికి బాగా విస్తృతమైనట్లు తెలుస్తోంది. 'హేరంబ గణపతి'ని నేపాల్ లో ఆరాధిస్తారు. ఇక్కడ అనేక గణేశ కాంస్య విగ్రహాలు లభ్యమయ్యాయి. ఇక్కడ వినాయకునికి మూషికవాహనంతో పాటు సింహం కూడా వాహనంగా కనిపిస్తుంది. కొన్ని విగ్రహాల్లో ఒక కాలి కింద సింహం, మరో కాలి కింద మూషికం ఉండగా, మరికొన్నింటిలో రెండు కాళ్ళ క్రింద రెండు ఎలుకలు ఉండడం కనిపిస్తుంది. కాగా, ఈ దేశంలో బుద్ధుడు రాజగృహం వద్ద తన శిష్యుడైన ఆనందుడికి గణపతినీ స్తుతించే గణపతి హృదయాన్ని ఉపదేశించినట్లు ప్రచారంలో ఉంది. బౌద్ధ ప్రచారానికి శ్రీలంకకు చేరుకున్న మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడి కుమార్తె అక్కడ వినాయకుడి ఆలయాన్ని కట్టించినట్లు నేపాల్ దేశంలో ప్రచారంలో వుంది.

**మూడు కన్నుల దేవర**జావాలో అత్యంత ప్రాచీనకాలం నుంచే వినాయక ఆరాధన ఉన్నది. జావాలోని గణపతి విగ్రహాల్లో 'డియాంగ్ ప్లే బ్యూ'లోని విగ్రహం ప్రధానమైంది. 13వ శతాబ్ది నాటి ఈ విగ్రహం కిరీటాలంకృతునిగా కనిపిస్తుంది. బాలిద్వీపంలో 8, 9 శతాబ్దాలనాటి వినాయకుడి విగ్రహాలు అనేకం లభించాయి. వీటికి మూడు కన్నులు ఉండడం విశేషం.

**సుమో యోధుడు** జపాన్ లో వినాయకుని 'కాంగితెన్', 'వినాయక్ శోదెన్' అని వ్యవహరిస్తారు. కాంగి తెన్' అంటే శుభాన్నీ, సమృద్ధినీ ప్రసాదించేవాడు అని అర్థం. క్రీ.శ 806లో 'కోబోదాయిష్" అనే బౌద్ధమతస్తుడు జపనీయులకు వినాయకుడ్ని పరిచయం చేశారు. ఇద్దరు వినాయకులు ఒకరినొకరు కౌగిలించుకున్న రూపంలోని ప్రతిమలున్నాయి. రెండు, నాలుగు ఆరు, చేతులు కలిగి, వివిధ భంగిమలలో ఉన్న వినాయక విగ్రహాలు కూడా కనిపిస్తాయి. భక్ష్యపాత్ర, గొడుగు, ధనుర్బాణాలు, కందమూలాలను వినాయకుడు చేతులలో ధరించి కనిపిస్తాడు. సుమో యోధులను పోలిన విగ్రహాలు కూడా జపాన్ దేశంలో దర్శనమిస్తాయి.

**ఇస్లాం దేశాల్లో** ఆఫ్ఘనిస్తాన్లోని కొన్ని ప్రాంతాల్లో నేటికీ గణపతి ఆరాధన సాగుతూ ఉంది. కాబూల్ నగరానికి దగ్గరలో ఉన్న 'సకరేధర్' లో వినాయకుడి విగ్రహం లభించింది. నిలుచున్న ఈ వినాయకునికి ఇరువైపులా రెండు గణాలు కనిపిస్తాయి. చతుర్భుజాలు కలిగిన వినాయకుడు తన రెండు చేతులనూ ఈ గణాలపై ఉంచాడు. ఈ విగ్రహం గుప్తులు లేదా కుషాణుల కాలం నాటిదై ఉంటుందని చరిత్రకారుల భావన.

**నాలుగు తలల గణపతి** ప్రాచీన కాలం నుంచీ మన దేశంలో సాంస్కృతిక సంబంధాలను కలిగిన కాంబోడియలో గణపతి ఆరాధన అప్పటి నుంచే కనిపిస్తున్నది. 6వ శతాబ్దం నాటి అంకార్ వట్ శాసనం గణపతి ఆలయానికి బానిసలను దానం చేసినట్లు చెబుతున్నది. కాంబోడియాలోని 'చో చుంగ్ డ్రి' లో గణపతి ఆలయ శిథిలాలు ఇంటికి కనిపిస్తున్నాయి. 'కుక్ ట్రాప్యాంగ్ కుల్' దేవాలయంలో వినాయకుని విగ్రహాలు ఉన్నాయి. 'స్టేక్ థార్స్ కెండల్' మ్యూజియంలో నాలుగు తలల గణపతి విగ్రహం ఉంది.



**వియత్నాంలో**ఈ దేశంలో గణపతి ఆలయాలను నిర్మించినట్లు 8వ శతాబ్దం నాటి శాసనాల్లో ఉంది. లభించిన అనేక వినాయకుడి విగ్రహాల్లో 'ద్విభుజ గణపతి' విగ్రహం అపూర్వమైంది. ఒక చేతిలో మోదకపాత్ర, మరొక చేతిలో చేతికర్రను ధరించిన వినాయకునికి తల బోడిగా ఉండడం, యజ్ఞోపవీతం, ఆభరణాలు లేకపోవడం దీని ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**ఇతర దేశాలలో**మయన్మార్ (బర్మా)లో 11వ శతాబ్దం నాటికే గణపతి ఆరాధన ఉన్నట్లు తెలుస్తున్నది. రంగూన్ మ్యూజియంలో ఆరుచేతుల గణేశ ప్రతిమ ఉన్నది. థాయ్ లాండ్, బ్యాంకాక్ ఆలయంలోని వినాయక విగ్రహం జకార్తా మ్యూజియంలో గణేశ విగ్రహం గణేశారాధనకు నిదర్శనాలు. మంగోలియాలో నాట్య గణపతి విగ్రహాలు లభించాయి. ఇండోనేషియాలో గణపతి బొమ్మతో ఉన్న కరెన్సీ వాడకంలో ఉన్నది. సయామ్ లో లభించిన వినాయకుడు కూర్మ వాహనుడు. ఆయన చేతిలో చింతామణి ఉండడం ఒక విశేషం.

**రామకిష్టయ్య సంగనభట్ల ,9440595494**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## బేర్మన్న మార్కెట్లు

**సెన్సెక్స్ 1000 పాయింట్లు ఢమాల్**
**రూ.5లక్షల కోట్ల సంపద ఆవిరి**
**సెన్సెక్స్ 1,017 పాయింట్లు, నిఫ్టీ 292 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరికొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలు నష్టపోయాయి. నేటి ట్రేడింగ్లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కుంగిపోగా.. నిఫ్టీ 24,900 మార్కు కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 80,981.93 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1,017 పాయింట్ల నష్టంతో 81,183 వద్ద ముగిసింది. నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎస్బీఐ, బీపీసీఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, హెచ్సీఎల్టెక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ లైఫ్, గ్రాసిమ్, కోల్ ఇండియా షేర్లు నష్టాల్లో నిలిచాయి. ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్అండ్టీ, హీరో మోటార్కార్ప్, హెచ్యూఎల్ షేర్లు లాభపడ్డాయి. తర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.13 డాలర్ల వద్ద ముగిసింది. బంగారం ఔన్సు 2548.50 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## వరద బాధితులకు అరబిందో రూ. 10 కోట్లు విరాళం



ఇటీవల భారీ వర్షాలతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రల లోని పలు ప్రాంతాలు ముంపునకు గురి అయి, వరదలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ప్రాణ, ఆస్తి నష్టం జరగ్గా చాలా మంది నిరాశ్రయులయ్యారు. వరద భాదితులను ఆదుకునేందుకు మానవతా దృక్పధంతో విరివిగా విరాళాలు అందించాలన్న ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పిలుపు మేరకు పలు స్వచ్ఛంద సంస్థలు విరాళాలు ప్రకటిస్తుండగా , అందులో భాగంగా ఎల్లప్పుడూ ప్రజాహితం కొరకు పాటుపడే అరబిందో ఫార్మా లిమిటెడ్ ఉపాధ్యక్షులు & మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి మరియు డైరెక్టర్ ,అరబిందో ఫార్మా ఫౌండేషన్ అలాగే అరబిందో ఫార్మా లిమిటెడ్ & అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ పి. శరత్ చంద్ర రెడ్డి గార్లు మరొక సారి వారి ధాతృత్వాన్ని చాటుకున్నారు. అరబిందో ఫార్మా లిమిటెడ్ యొక్క దాతృత్వ విభాగం అయిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వార తమ వంతు సాయంగా తెలంగాణ రాష్ట్ర సిఎం రిలీఫ్ ఫండ్ కు రూపాయలు 5 కోట్లు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ కు రూపాయలు 5 కోట్లు మొత్తము 10 కోట్లు రూపాయలు విరాళంగా అందించారు.

## వేదాంత డిస్ప్లే గ్లాస్ బిజినెస్ 10 రెట్లు వృద్ధి



ముంబై : జపనీస్ డిస్ప్లే గ్లాస్ తయారీదారు అయిన అవన్స్ట్రేట్ ఇంక్. లో 46.57% ఈక్విటీని కొనుగోలు చేసిన తర్వాత, 98%కి తన హోల్డింగ్ను ఏకీకృతం చేసిన తర్వాత డిస్ప్లే గ్లాస్ వ్యాపారం 10 రెట్లు వృద్ధి చెందుతుందని వేదాంత లిమిటెడ్ ప్రకటించింది. హోయా కార్పొరేషన్. ఏఎస్ఐ ఇప్పుడు వేదాంత లిమిటెడ్ ద్వారా పూర్తిగా నిర్వహించబడుతుంది మరియు నియంత్రించబడుతుంది మరియు ఎటువంటి బాహ్య రుణం లేకుండా ఉంది. హై-టెక్ డిస్ప్లే మరియు గ్లాస్ సబ్స్ట్రేట్ తయారీ భవిష్యత్తుపై దృష్టి సారించి, ఆవిష్కరణ మరియు విస్తరణకు ఏఎస్ఐసిద్ధంగా ఉంది. గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ మరియు డిస్ప్లే పరిశ్రమలో దాని ఆర్అండ్ డి సామర్థ్యాలను పెంపొందించుకోవడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం మరియు పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ను తీర్చడానికి దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా ఏఎస్ఐ తన పాత్రను పటిష్టం చేసుకోవడానికి బాగానే ఉంది. అవన్ స్ట్రాట్ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకర్ష్ హెబ్బార్ మాట్లాడుతూ, "అవాన్స్ట్రేట్కు ముందున్న అపారమైన సంభావ్యతపై మాకు నమ్మకం ఉంది. పెద్ద-స్థాయి కార్యకలాపాలలో వేదాంత యొక్క నిరూపితమైన నైపుణ్యం మరియు డైనమిక్ మార్కెట్పై లోతైన అవగాహనతో, కార్యాచరణ సామర్థ్యం మరియు ఆవిష్కరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మేము బాగా సన్నద్ధమయ్యామన్నారు.

## పిఎం కేర్స్ ఫండ్కు మారుతీ సుజుకి రూ 3 కోట్ల విరాళం



న్యూఢిల్లీ : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద వంటి పరిస్థితులను ఎదుర్కొన్న వివిధ రాష్ట్రాలలో ఉపశమనం కోసం మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ తన సిఎస్ఆర్ ప్రయత్నంలో భాగంగా ప్రధాని కేర్స్ నిధికి Iరూ 3 కోట్లు విరాళంగా అందించింది. ఇటీవలి వరదలు భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రాణనష్టం మరియు జీవనోపాధితో సహా విస్తృతమైన విధ్వంసానికి కారణమయ్యాయి. మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ సహకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ సహాయ మరియు పునర్నిర్మాణ ప్రయత్నాలకు మద్దతునివ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ హిసాషి టేకుచి మాట్లాడుతూ, "ఇటీవలి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వ్యక్తులు మరియు కుటుంబాలకు మేము సంఘీభావంగా నిలుస్తాము. సంక్షోభ సమయాల్లో, కలిసికట్టుగా ఉండి పునర్నిర్మాణం చేయడం సమిష్టి బాధ్యత. బాధిత కమ్యూనిటీల కోసం ప్రభుత్వ సహాయ మరియు పునరావాస ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నామన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ గ్లోబెక్స్ అవార్డులు



గ్లోబెక్స్ అవార్డ్ అనేది కేవలం గుర్తింపునకు సంకేతం కాదు. ఇది విలువైన లక్షణాలను ప్రతిబింబిస్తుంది. కరుణ, పట్టుదల, నిరంతర వృద్ధికి నిబద్ధతగా నిలుస్తుంది. మారిషస్లో ఆఫ్రో-ఆసియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పేరుతో ఒక ఛాంబర్ను ఏర్పాటు చేసారు. మారుతిటస్ బిజినెస్ మ్యాన్ డా. రామేశ్వర రామధూన్, మరియు భారత దేశం నుండి డా. పి.వి. మజీద్ మరియు డా. వెంకట కె. గంజామ్ కలసి ఈ ఛాంబర్ ను ప్రారంభించారు. గ్లోబెక్స్ అవార్డ్స్ వేడుకలో ఆఫ్రో-ఆసియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ లోగో ను ఆవిష్కరించనున్నారు. భారతదేశానికి సంబంధించిన ఛాంబర్ను స్థాపించడం వెనుక వెంకట్ విషన్ మరియు చొరవ వున్నది. వెంకట కే గంజాం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ%×% సెక్రటరీ జనరల్గా నియమితులయ్యారు. హైదరాబాద్లో జరిగిన గ్లోబెక్స్ అవార్డుల కార్యక్రమంలో ఆఫ్రో-ఏషియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.వి.మజీద్, ఏర్పాటును ప్రకటించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వేదిక మాత్రమే కాదు. ఇది ఆఫ్రికా, ఆసియా మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి రూపొందించిన ఒక సంస్థ. సహజ వనరులు, మానవ ప్రతిభ , సాంస్కృతిక వారసత్వం సమృద్ధిగా ఉన్న ఈ రెండు ఖండాలు 21వ శతాబ్దంలో ప్రపంచాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా గ్రహించడానికి, వినూత్న మార్గాల్లో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆఫ్రో-ఏషియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సెక్రటరీ జెనరల్ వెంకట కె.గంజాం తెలిపారు.సెక్రటరీ జెనరల్ వెంకట కె.గంజాం తెలిపారు.

## కాయిన్ స్విచ్ నుంచి క్రిప్టో ఇన్వెస్ట్మెంట్ సొల్యూషన్

భారతదేశపు అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ కాయిన్ స్విచ్. అలాంటి కాయిన్ స్విచ్ ఇవాళ స్పెషలైజ్ డ్ క్రిప్టో ఇన్వెస్ట్ మెంట్ సర్వీసుల్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కాయిన్ స్విచ్ బిజినెస్ హెడ్ బాలాజీ శ్రీహరి మాట్లాడుతూ.. అమెరికాలో ఇటీవలి బిటిసి -ఈటిహెచ్, ఈటిఎఫ్ ల ఆమోదం తర్వాత, గ్లోబల్ క్రిప్టో స్పేస్పై చాలామంది పెట్టుబడిదారులకు ఆసక్తి పెరిగింది. తద్వారా మేం భారతీయ మార్కెట్కు విస్తరించాలని భావిస్తున్నాము. మేము ఇప్పటికే హెచ్ఎన్ఐ లు మరియు సంస్థలలో అధునాతన పెట్టుబడి పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ను గమనిస్తున్నాము. ఈ సరికొత్త ఆఫర్తో, క్రిప్టో పెట్టుబడికి సురక్షితమైన, అనుకూలీకరించిన మరియు వృత్తిపరమైన విధానాన్ని అందిస్తున్నాం. అంతేకాకుండా ఈ డైనమిక్ మార్కెట్ను నమ్మకంగా నావిగేట్ చేయడానికి మా వినియోగదారులకు అవసరమైన సాధనాలు మరియు అంతర్దృష్టులతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు ఆయన. ఈ సరికొత్త సర్వీసును హెచ్ఎన్ఐలకు మరియు సంస్థలకు అందిస్తారు. ఈ సర్వీసుల్లో ప్రీమియమ్ క్రిప్టో ఇన్వెస్ట్ మెంట్ అవకాశాలు, వ్యక్తిగత సలహాలు, రోబోస్ట్ రిస్క్ మేనేజ్ మెంట్ సొల్యూషన్స్ ఉంటాయి.

## టేలర్ స్విఫ్ట్తో ఆక్లాండ్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ తొలి విశ్వవిద్యాలయ కోర్సు



ఆక్లాండ్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ గ్లోబల్ పాప్ ఐకాన్తో ఆస్ట్రేలియా లో మొట్టమొదటి విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుగా గుర్తించబడే ఒక మార్గదర్శక వేసవి పాఠశాల కోర్సు, టేలర్ స్విఫ్ట్: కమ్యూనికేషన్స్ ప్రొఫెషనల్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఏయుటి స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ స్టడీస్ అందించే, ఈ కోర్సు ఆధునిక కమ్యూనికేషన్ విభాగాల లెన్స్ ద్వారా టేలర్ స్విఫ్ట్ యొక్క 18 సంవత్సరాల కెరీర్ను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తుంది. సీనియర్ లెక్చరర్ రెబెక్కా ట్రెలీస్ ( స్విఫ్ట్ కమ్యూనికేషన్లో నైపుణ్యాన్ని ఆమె మీడియా విజయానికి చోదక శక్తిగా హైలైట్ చేసింది. "తన కెరీర్ మొత్తంలో, టేలర్ స్విఫ్ట్ సాహిత్యం, సంగీతం మరియు పాప్ సంస్కృతి దృగ్విషయం యొక్క క్యూరేటెడ్ ఇమేజ్లో నైపుణ్యాన్ని ప్రదర్శించింది" అని ట్రెలీస్ చెప్పారు. "కమ్యూనికేషన్స్ ప్రొఫెషనల్గా స్విఫ్ట్ యొక్క పరాక్రమం, మీడియాలో ఆమె కెరీర్ని క్యూరేట్ చేయడానికి మరియు నిర్వహించడానికి వెన్నెముకగా కూడా పరిశీలించబడాలి."స్విఫ్ట్ యొక్క గ్లోబల్ ప్రభావాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడానికి ఫిబ్రవరి 2024లో జరిగిన అకడమిక్ కాన్ఫరెన్స్ అయిన స్విఫ్ట్పోసియమ్పై అధిక ఆసక్తి ఉన్న నేపథ్యంలో కొత్త కోర్సు వచ్చింది. ఏయుటి మరియు ఆస్ట్రేలియాలోని భాగస్వామ్య విశ్వవిద్యాలయాల సహ-నిధులతో జరిగిన ఈ కాన్ఫరెన్స్, గాయకుడి విస్తృత ప్రభావాన్ని ప్రతిబింబిస్తూ, హై-స్కూల్ విద్యార్థులు మరియు అభిమానుల నుండి అపారమైన దృష్టిని ఆకర్షించింది.

## మైఖేల్ కోర్స్ స్పెషల్ ఎడిషన్ వాచ్ ఆవిష్కరించిన అనుష్క శర్మ




దేశంలో లగ్జరీ వాచ్ ల్యాండ్స్కేప్ను పునర్నిర్వచించే ఒక సంచలనాత్మక చర్యలో, బాలీవుడ్ ప్రముఖ నటుడు మరియు మైఖేల్ కోర్స్ వాచ్ అంబాసిడర్ అనుష్క శర్మ తన ప్రత్యేకమైన పరిమిత-ఎడిషన్ టైమ్పీస్ను ఆవిష్కరించారు. ఈ సహకారం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుంది, ఇది ఒక మహిళా భారతీయ సెలబ్రిటీ వాణిజ్యపరంగా అందుబాటులో ఉన్న సంతకం వాచ్ను ప్రారంభించడం ఇదే మొదటిసారి. అనుష్క శర్మ మాట్లాడుతూ.., "మైఖేల్ కోర్స్తో నా స్వంత సంతకం గడియారాన్ని రూపొందించడం చాలా బహుమతి పొందిన అనుభవం. వారి బ్రాండ్ అంబాసిడర్గా, నేను వారి అతుకులు లేని టైంలెస్ గాంభీర్యం మరియు ఆధునిక అధునాతనతను ఎల్లప్పుడూ మెచ్చుకున్నాను. ఈ పరిమిత-ఎడిషన్ వాచ్తో, నేను కోరుకున్నాను. నా వ్యక్తిగత శైలిని ప్రతిబింబించేలా మాత్రమే కాకుండా, నేను ధరించే ప్రతిసారీ గడియారం నా కోసం కలిగి ఉన్న వ్యక్తిగత ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఏదైనా సృష్టించడానికి.. సుసంపన్నమైన అటవీ ఆకుపచ్చ ముఖం మరియు స్పోర్టి బ్రాస్లెట్తో జత చేసిన సొగసైన కేసింగ్ అధునాతనత మరియు కార్యాచరణ రెండింటినీ కలిగి ఉంటుంది. ప్రతి ఒక్కరితో ఈ ప్రత్యేక సృష్టిని పంచుకోవడానికి నేను సంతోషిస్తున్నాను మరియు మీలో ప్రతి ఒక్కరూ దీన్ని ఎలా తయారు చేస్తారో చూడడానికి నేను సంతోషిస్తున్నాను." అని అన్నారు.

## లీడర్స్ వీక్తో టీచ్ ఫర్ ఇండియా ఉపాధ్యాయుల దినోత్సవం



ఉపాధ్యాయులను స్మరించుకునేలా, బాలల్లో విద్యా సమానత్వం కోసం పనిచేస్తున్న టీచ్ ఫర్ ఇండియా లీడర్స్ వీక్ని నిర్వహించింది. భారతదేశం వ్యాప్తంగా తక్కువ ఆదాయాన్ని గడిస్తున్న సముదాయాలలోని విద్యార్థులను ప్రేరేపించి, సాధికారత కలిపంచేందుకు విభిన్న రంగాలకు చెందిన 200 మంది ప్రభావవంతమైన వ్యక్తులను ఈ కార్యక్రమం ఒక్క చోటుకు చేర్చింది. నారాయణ్ మూర్తి, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో యంగ్ గ్లోబల్ లీడర్ డాక్టర్ రితేష్ మాలిక్, ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు మరియు బోర్డ్ మెంబర్ ఆదిత్య ఘోష్, మేక్మైట్రిప్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ దీప్ కల్రా, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు ఆకాశ్ చౌదరి, పేయూ సీటీఓ నరేంద్ర బాబు, ఎన్డీటీవీలో మాజీ ఎడిటర్ సోనియా సింగ్, ఐఆర్ఎస్ అధికారిణి సుసాన్ థామస్, ఏఐ అడ్వైజరీ క్లౌడ్ టీసీఎస్ మరియు కన్సల్టింగ్ గ్లోబల్ హెడ్, వంటల ప్రభావశీలి క్రిష్ అశోక్తో పాటు వివిధ రంగాలకు చెందిన సంజనా సాగి, లక్ష్మి మంచు, వరుణ్ గ్రోవర్ మరియు కేతకి మాతేగాంకర్ వంటి ప్రముఖులు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, పుణె మరియు కోల్కతాలోని టీచ్ ఫర్ ఇండియా తరగతి గదులను సందర్శించారు. లీడర్స్ వీక్ అనేది టీచ్ ఫర్ ఇండియా 15 ఏళ్ల వార్షికోత్సవాన్ని ఆచరించుకునేందుకు నిర్వహిస్తున్న ఒక ప్రత్యేక కార్యక్రమం. దీనిలో 5000 మంది సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు ఉండగా, దేశవ్యాప్తంగా ది50 మిలియన్ల బాలల జీవితాల్లో వీరు మార్పులు తీసుకువచ్చారు. టీచ్ ఫర్ ఇండియా వ్యవస్థాపకుడు, సీఈఓ షాహీన్ మిస్త్రీ మాట్లాడుతూ "పలువురు నాయకులు, వారి రంగంలోని నిపుణులు, మా తరగతి గదుల్లోకి తిరిగి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉంది. మా విద్యార్థులకు వారు ప్రేరణ అందించారు. మా తరగతి గదులు భారతదేశ భవిష్యత్తును కలిగి ఉంటాయి. మా విద్యార్థులు మరియు నాయకుల మధ్య భాగస్వామ్య స్ఫూర్తిని చూడటం ఒక విశేషం. ఈ ఉపాధ్యాయుల దినోత్సవం మాకు నిజంగా ప్రత్యేకమైనది. విద్యా సమానత్వం వైపు ఉద్యమంలో చేరడానికి ఎంచుకున్న ప్రతి వ్యక్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము" అని తెలిపారు.

## సరికొత్త టాటా అల్ట్రా ఈవీ 7 ఎం ఆవిష్కరించిన టాటా మోటార్స్



బెంగళూరు : దేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు, టాటా మోటార్స్, ప్రవాస్ 4.0లో అత్యాధునిక మాస్ మొబిలిటీ సొల్యూషన్ల యొక్క ఆకట్టుకునే శ్రేణిని ప్రదర్శించింది - ఇది 3-రోజుల ద్వైవార్షిక ఈవెంట్ సురక్షితమైన, స్మార్ట్ మరియు స్థిరమైన సమీకృత మాస్ మొబిలిటీ సొల్యూషన్లను హైలైట్ చేస్తుంది. కంపెనీ సరికొత్త టాటా అల్ట్రా ఈవీ 7 ఎం ని ఆవిష్కరించింది - ఇది సున్నా-ఉద్గార, ఇంట్రా-సిటీ ఎలక్ట్రిక్ బస్సును అర్బన్ మాస్ మొబిలిటీ అవసరాలకు సరిగ్గా సరిపోయే డిజైన్హోహోతో రూపొందించబడింది. టాటా మాగ్నా ఎం, టాటా మ్యాజిక్ బై-ఫ్యూయల్, టాటా అల్ట్రా ప్రైమ్ సిఎన్జి, టాటా వింగర్ 9%ా%, టాటా సిటీరైడ్ ప్రైమ్ మరియు టాటా ఎల్పిఓ 1822 వంటివి టాటా మోటార్స్ ప్రదర్శించిన కొన్ని ప్రయాణీకుల రవాణా ఎంపికలు మాత్రమే. ప్రతి ఒక్కటి వివిధ రకాల అప్లికేషన్లు మరియు డ్యూటీ సైకిల్స్లో ప్రత్యేకమైన పరిష్కారాలను అందించడానికి రూపొందించబడింది. హెడ్ కమర్షియల్ ప్యాసింజర్ వెహికల్ బిజినెస్, టాటా మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ , ఆనంద్ ఎస్, మాట్లాడుతూ "ప్రవాస్ 4.0 యొక్క సురక్షితమైన, స్మార్ట్ మరియు స్థిరమైన మొబిలిటీ యొక్క థీమ్ మా దృష్టితో సంపూర్ణంగా సమలేఖనం టచేయబడింది. ఈ ఈవెంట్ మాకు వాటాదారులతో నిమగ్నమవ్వడానికి మరియు మా అత్యాధునిక పరిష్కారాలను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఎలక్ట్రిక్ బస్సు స్థలంలో మా తాజా సమర్పణ, అల్ట్రా ఈవీ 7ఎం తో సహా, వారి సంబంధిత విభాగాలలో అనుకూలీకరించిన పరిష్కారాలను అందించే విస్తృత శ్రేణి ఎగ్జిబిట్లను ప్రదర్శించడం మాకు గర్వకారణం. ఈ సరికొత్త మోడల్ మా కస్టమర్ల ప్రత్యేక డిమాండ్లను పరిష్కరిస్తూ మెట్రోలు మరియు చిన్న నగరాలు రెండింటికీ ఖచ్చితంగా సరిపోతుంది. ప్రవాస్ 4.0లో మా భాగస్వామ్యం మా కస్టమర్లకు అధిక సంపాదన సామర్థ్యాన్ని మరియు లాభదాయకతను నిర్ధారించే వినూత్నమైన, సమర్థవంతమైన మరియు సుస్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది." అన్నారు.

## మెనోపాజ్ వెల్నెస్ పరిష్కారించిన ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్




పూణె : మహిళల ఆరోగ్య సంరక్షణ విభాగంపై బలమైన దృష్టి సారించిన ప్రముఖ భారతీయ ఫార్మా కంపెనీ అయిన ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, మహిళలకు రుతుక్రమం ఆగిన సమయంలో వారికి మద్దతుగా నిలిచేందుకు ఉద్దేశించిన ప్రత్యేక శ్రేణి ఆర్తను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఉత్పత్తులు మెనోపాజ్ సమయంలో మహిళలు ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరిస్తాయి, మహిళల ఆరోగ్య అవసరాలపై అవగాహనతో శాస్త్రీయ పరిశోధనలను మిళితం చేస్తాయి. ఈ పరివర్తన సమయంలో మహిళల శారీరక, భావోద్వేగ మరియు మానసిక శ్రేయస్సును ఆర్త్ సంపూర్ణంగా అందిస్తుంది. ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ హెల్త్టైమ్ డైరెక్టర్ శ్రీమతి నమితా థాపర్ లాంచ్పై మాట్లాడుతూ, "ఎమ్క్యూర్లో, ఈ జీవితంలో ఎదురయ్యే ప్రత్యేకమైన సవాళ్లను మేము అర్థం చేసుకున్నాము మరియు మహిళలను శక్తివంతం చేసే సమగ్రమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము. ఈ దశలో సాఫీగా ప్రయాణించడానికి. ఆర్త్తో, మహిళలు మంచి ఆరోగ్యం మరియు స్వీయ-బలంతో మెనోపాజ్ను నావిగేట్ చేయడంలో సహాయపడటానికి సరసమైన ఉత్పత్తులతో అవగాహన పెంచడం మరియు ప్రాప్యతను పెంచడం మా దృష్టి అని అన్నారు.

## బ్లాక్ చెయిన్ ఇన్నోవేషన్లో ఆల్గోభారత్




హైదరాబాద్, : దేశంలో ఆల్గోరాండ్ ఫౌండేషన్ తన కార్యకలాపాలను ఆల్గో భారత్ పేరుతో మొదలుపెట్టింది. ఇందుకోసం ఆల్గో భారత్ ఇటీవలే రోడ్ టు ఇంపాక్ట్ ఇన్షియేటివ్ యొక్క రెండో ఎడిషన్ను ప్రారంభించింది. అందులో భాగంగా భారతదేశంలో అల్గోరాండ్ ఫౌండేషన్ యొక్క కార్యకలాపాలు చూస్తున్న డాక్టర్ నిఖిల్ వర్మ నేతృత్వంలోని బృందం ఎనిమిది నగరాల్లో పర్యటించింది. ప్రతి ఈవెంట్లో యువ వెబ్ 3 డెవలపర్లు, స్టార్టప్ టీమ్లు నాలుగు నెలల పాటు జరిగే వర్క్ షాప్ ల ప్రక్రియలో పోటీ పడతారు. అంతేకాకుండా ఆ తర్వాత డిసెంబర్ ప్రారంభంలో ఫౌండేషన్ యొక్క ఇండియా సమ్మిట్లో కూడా ఒకరితో ఒకరు పోటీ పడతారు. స్థిరమైన, వాస్తవ-ప్రపంచ బ్లాక్చెయిన్ పరిష్కారాల కోసం పర్యావరణ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో మరింతగా ముందుకు వెళ్తోంది. అందులో భాగంగా ఆల్గోభారత్ రోడ్ టు ఇంపాక్ట్ కార్యక్రమం ద్వారా డిజిటల్గా సాధికారత కలిగిన సమాజాన్ని పెంపొందించడం, ఆర్థిక వృద్ధిని నడపడం, సామాజిక సవాళ్లను పరిష్కరించడం మరియు సాంకేతికతలో ప్రపంచ నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి భారతదేశ 2047 దృష్టికి అనుగుణంగా ఉంది. స్టార్టప్లు మరియు డెవలపర్లను పెంపొందించడం ద్వారా, కొత్త వ్యాపార నమూనాలను ప్రారంభించే బ్లాక్చెయిన్ సొల్యూషన్ల అభివృద్ధికి ఈ ప్రయత్నాలు మరింత మద్దతుని మద్దతుని ఇస్తాయి. ఇది వెబ్ 3 ఆవిష్కరణకు భారతదేశాన్ని గ్లోబల్ హబ్గా మార్చుతుంది. ఈ సందర్భంగా భారతదేశంలో ఆల్గోర్యాండ్ ఫౌండేషన్ లీడ్ నిఖిల్ వర్మ మాట్లాడుతూ.. "భారత డెవలపర్ కమ్యూనిటీ నుండి వస్తున్న అభిరుచి మరియు సృజనాత్మకత నిజంగా ఆకట్టుకునేవి. సూరత్ నుండి త్రివేండ్రం వరకు, అనేక నగరాల్లో స్థానిక పరిశ్రమలలో విప్లవాత్మకమైన బ్లాక్చెయిన్ పరిష్కారాలు అందుతున్నాయి ఇది సప్లై చెయిన్స్ ని మెరుగుపరచడం, సుస్థిరతను అభివృద్ధి చేయడం లేదా ఆరోగ్య సంరక్షణ లేదా ఎమ్.ఎస్.ఎమ్.ఈ లకు ఫైనాన్సింగ్కు ప్రాప్యతను మెరుగుపరచడం వంటివి. ఈ ఆవిష్కరణలు గేమ్-ఛేంజర్స్. భారతదేశం కేవలం బ్లాక్చెయిన్ విప్లవంలో భాగం కాదని, దానికి నాయకత్వం వహిస్తుందని నిరూపిస్తుంది. ఈ ప్రాజెక్టులకు మద్దతిచ్చినందుకు మాకు గౌరవం చాలా పెరిగింది. దీని ద్వారా అల్గోరాండ్ పర్యావరణ వ్యవస్థలో మరింత అభివృద్ధి చెందడాన్ని చూసి మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు ఆయన.

## నిఫ్టీ 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్ను ఆవిష్కరించిన మోతీలాల్ ఓస్వాల్



హైదరాబాద్ : మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తన తాజా కొత్త ఫండ్ ఆఫర్ "మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ 500 మొమెంటమ్ 50 ఇండెక్స్ ఫండ్"ను ఈరోజు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది భారతదేశపు మొట్టమొదటి 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్. ఎంఓఎఎంసి ద్వారా కొత్త ఫండ్ నిఫ్టీ 500 మొమెంటం 50 టోటల్ రిటర్న్ ఇండెక్స్ను ప్రతిబింబించే/ట్రాకింగ్ చేసే ఓపెన్-ఎండ్ ఫండ్ నిఫ్టీ 500 ఇండెక్స్లోని లార్జ్, మిడ్ మరియు స్మాల్-క్యాప్ సెగ్మెంట్లలో అత్యధిక మొమెంటమ్లో ఉన్న స్టాక్లకు ఎక్స్పోజర్ను అందిస్తుంది. జూలై 31, 2024 నాటికి గత 1 సంవత్సరంలో ఇండెక్స్ 75.2% & గత 5 సంవత్సరాలలో 35.9% రాబడిని అందించింది. నిఫ్టీ 500 మొమెంటం 50 బలమైన పనితీరు సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, ఇది అధిక అస్థిరతను కూడా అనుభవించవచ్చు.

## 11న విడుదల కానున్న ఎంజి విండ్సర్, 'ఏరోగ్లైడ్'





గురుగ్రామ్ : జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఎంతగానో అంచనా వేయబడిన మరియు సరికొత్త ఎంజి విండ్సర్ భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ 'ఏరోగ్లైడ్' డిజైన్ ను వీడియో ద్వారా ఈ రోజు విడుదల చేసింది. ఈ అత్యంత ఆధునికమైన డిజైన్ గొప్ప కళాపనితనంతో నిరంతరంగా ఆధునిక ఏరోడైనమిక్స్ తో సమీకృతం చెందుతుంది. డ్రైవింగ్ అనుభవాన్ని సౌకర్యం మరియు ఉత్తమదనం యొక్క మరొక స్థాయికి తీసుకువెళ్తుంది, వ్యాపార తరగతి ప్రయాణానికి చిహ్నంగా నిలుస్తుంది. ద ఏరో గ్లైడ్ డిజైన్ ఏరోడైనమిక్ శ్రేష్టత యొక్క కళకు ప్రతిరూపంగా నిలిచింది, ఎంజి విండ్సర్ లో చేసే ప్రతి ప్రయాణం విలాసవంతంగా ఉన్నంత సాఫీగా ఉండేలా నిర్ధారించడానికి ఖచ్చితంగా రూపొందించబడింది. ఇది వ్యాపార తరగతి ప్రయాణం యొక్క నిరంతర సొగసుదనం నుండి ప్రేరణ పొందుతుంది, మరియు డిజైన్ యొక్క ఏరో అంశం వాహనం రద్దీలో కూడా సులభంగా ప్రయాణించడాన్ని నిర్ధారిస్తుంది. ఏరోడైనమిక్స్ కు ఇచ్చిన ఈ ప్రాధాన్యత ఇంటిలిజెంట్ సియువి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి తోడ్పడటమే కాకుండా ఈ వాహనంలో ప్రయాణించే అందరికీ ఒక ఉత్తమమైన ప్రయాణం కేటాయిస్తుంది. ప్రత్యేకమైన ఈవి ప్లాట్ ఫాంపై రూపొందించబడిన, ఎంజి విండ్సర్ పొడవైన వీల్ బేస్ తో మద్దతునిస్తుంది. ఇది శ్రేణిలో మొదటిసారి ప్రారంభమైంది మరియు శ్రేణి కంటే ఒక స్థాయి ఎక్కువగా ఉన్న వాహనాలతో పోల్చదగినది, విశ్రాంతిదాయకమైన డ్రైవ్ అనుభవం కోసం కావలసినంత కేబిన్ స్థలాన్ని నిర్ధారిస్తుంది. సరికొత్త విండ్సర్ నిర్మాణపరమైన కళాఖండంగా మరియు రాచ వంశస్థుల వారసత్వానికి చిహ్నంగా పేరు పొందిన యుకేలోని దిగ్గజ విండ్సర్ కోట నుండి ప్రేరణ పొందింది. ఎంజి విండ్సర్ దిగ్గజపు కోట వలే సూక్ష్మమైన కళాపనితనం మరియు శ్రేష్టతకు నిబద్ధతలను ప్రదర్శిస్తుంది.

## 200 మిలియన్ డాలర్లు సమీకరించిన రాపిడో



దేశపు అతిపెద్ద రైడ్-షేరింగ్ ప్లాట్ఫారమ్ రాపిడో , దాని సిరీస్ ఈ ఫండింగ్లో $200 మిలియన్ల కమిట్మెంట్లను అందుకుంది, ఇది దేశవ్యాప్తంగా షేర్డ్ మొబిలిటీని మార్చే లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. సిరీస్ ఈ ఫండింగ్ రౌండ్కు వెస్ట్బ్రిడ్జ్ క్యాపిటల్ నాయకత్వం వహించింది, ఇది భారతదేశంలో పెట్టుబడులపై దృష్టి సారించిన ప్రముఖ పెట్టుబడి సంస్థ. ఈ రౌండ్లో కొత్త పెట్టుబడిదారులు థింక్ ఇన్వెస్ట్మెంట్స్ మరియు ఇన్వస్ ఆపర్చునిటీస్తో పాటు ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ నెక్సస్ కూడా పెట్టుబడులు పెట్టింది. ఈ తాజా పెట్టుబడి, రాపిడో యొక్క పోస్ట్-మనీ వాల్యుయేషన్ను $1.1 బిలియన్లకు పెంచింది, ఇది అర్బన్ మొబిలిటీ సెక్టార్లో దాని బలమైన స్థానాన్ని బలపరుస్తుంది.ఫండింగ్పై రాపిడో సహ వ్యవస్థాపకుడు అరవింద్ సంక మాట్లాడుతూ, "ఈ కొత్త ఫండింగ్ ద్వారా, మా ఆఫర్లను అన్వేషించడానికి మరియు విస్తరించడానికి మేము ఆసక్తిగా ఉన్నాము. మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను మేము తీర్చగలమని నిర్ధారిస్తున్నాము. గత సంవత్సర కాలంలో, మేము గణనీయమైన వృద్ధిని సాధించాము, మా రోజువారీ రైడ్లు 2.5 మిలియన్లకు పెరిగాయి. ఈ ఫండింగ్ మా సేవలను నిరంతరం మెరుగుపరచుకోవటం కొనసాగించడానికి మాకు శక్తినిస్తుంది, మా కస్టమర్లకు మెరుగైన సేవలందించడానికి మరియు ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన నగర ప్రయాణం అందించటంలో గణనీయమైన పురోగతిని సాధించడానికి అనుమతిస్తుంది" అని అన్నారు.

## ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో 'నేచురల్ స్టార్ నాని'



నేచురల్ స్టార్ గా పేరుపొందిన తెలుగు నటుడు నాని ఇటీవల ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో కనిపించారు. ఈ ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో నాని అనే తన ముద్దుపేరు గురించి, మరచిపోలేని ఫ్యాన్ ఇంటరాక్షన్ గురించి, భవిష్యత్తులో తను కలిసి పనిచేయాలని కలలు కనే నటులు, దర్శకుల గురించి ఇలా మరెన్నో విషయాల గురించి ఓపెన్ అయ్యారు. నేచురల్ స్టార్ ట్యాగ్ రావడం గురించి "ఇది కేవలం ఒక ప్రత్యేకమైన పాత్ర కాదు, ఒక ప్రక్రియ. మొదట్లో నేను ఎంచుకున్న సినిమాలు, నేను అనుసరించిన నటనా శైలి వల్ల నన్నందరు 'సహజ నటుడు' అంటే నేచురల్ యాక్టర్ అని పిలవడం మొదలుపెట్టారు. జండా పై కపిరాజు దర్శకుడు మొదట 'నేచురల్ స్టార్ నాని' అనే టైటిల్ కట్ పెట్టాడని, ఆ తర్వాత భలే భలే మగాడివోయ్ అనే బ్లాక్ బస్టర్ కామెడీకి కూడా 'నేచురల్ స్టార్' అనే టైటిల్ కూడా పెట్టాలనుకుంటున్నానని దర్శకుడు చెప్పాడు. మొదట్లో అతను జోక్ చేస్తున్నాడని అనుకున్నాను. కానీ, కొంత పట్టుబట్టి డైరెక్టర్ అ టైటిల్ ఉపయోగించాడు. ఇంకా అ సినిమా విజయం తర్వాత ప్రేక్షకులు ఆ ట్యాగ్ ను ఆదరించారు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అభిమానుల ప్రేమ, సపోర్ట్ నన్ను ఆ ట్యాగ్ ని ఇష్టపడేలా చేసింది" దీనితో పాటు తనపై చెరగని ముద్ర వేసిన ఒక అభిమానితో జరిగిన సంభాషణను కూడా నాని గుర్తుచేసుకున్నారు.

## ఎలక్ట్రానిక్ ఇండియా, ప్రొడక్ట్రోనికా ఇండియా

సెమికాన్ ఇండియా 2024 ప్రపంచ వాణిజ్యంలో 70% ప్రాతినిధ్యం వహిస్తున్న ఆధునిక తయారీకి గ్లోబల్ వాల్యూ చెయిన్లు అవసరం. భారతదేశంలో, ఎలక్ట్రానిక్స్ రంగానికి గ్లోబల్ వాల్యూ చెయిన్లు చాలా ముఖ్యమైనవి, 75% ఎగుమతులు వాటిపై ఆధారపడి ఉన్నాయి. భారతదేశం తన స్థానాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఆవిష్కరణ, సహకారం మరియు సాంకేతికత స్వీకరణపై దృష్టి పెట్టాలి. ఈ పరివర్తనను నడపడానికి, మెస్సే మున్చెన్ ఇండియా ఎలెక్ట్రానికా ఇండియా మరియు ప్రొడక్ట్రోనికా ఇండియా 024 యొక్క అతిపెద్ద ఎడిషన్ను నిర్వహిస్తోంది, ఇందులో చిన్న భాగాల నుండి క్లిష్టమైన తయారీ ప్రక్రియల వరకు సమగ్ర సాంకేతిక పరిష్కారాలు ఉన్నాయి. భారతీయ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు పెరుగుతున్న ప్రపంచ ప్రాముఖ్యతపై మెస్సే మున్చెన్ ఇండియాసిఈఓ భూపిందర్ సింగ్ ఇలా అన్నారు, "ఎలక్ట్రానికా ఇండియా మరియు ప్రొడక్ట్రోనికా ఇండియా యొక్క రాబోయే ఎడిషన్ భారతీయ ఎలక్ట్రానిక్స్ రంగం యొక్క విస్తరిస్తున్న ప్రపంచ స్థాయికి స్పష్టమైన నిదర్శనం. దేశీయ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల ప్రపంచ ఎలక్ట్రానిక్స్ విలువ గొలుసులో కీలకమైన ఆటగాడిగా భారతదేశం ఆవిర్భవించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ పెరిగిన ప్రపంచ ప్రమేయం ఆవిష్కరణ మరియు సహకారం కోసం పెరుగుతున్న అవకాశాలను నొక్కిచెప్పడమే కాకుండా సాంకేతిక పురోగతి మరియు పరిశ్రమలో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కీలక కేంద్రంగా భారతదేశం యొక్క పాత్రను సుస్థిరం చేస్తుంది. ఎలక్ట్రానిక్ ఇండియా, ప్రొడక్ట్రోనికా ఇండియా మరియు సెమికాన్ ఇండియాలను కలిసి నిర్వహించడానికి వ్యూహాత్మకంగా భాగస్వామ్యం చేయడం ద్వారా, సోమీ మరియు మెస్సే మున్చెన్ ఇండియా మొత్తం ఎలక్ట్రానిక్స్ విలువ గొలుసును ఒకే పైకప్పు క్రింద ఏకీకృతం చేస్తున్నాయి.

# హర్యానా ఎన్నికల బరిలో భారత సంపన్న మహిళ



చండీగఢ్: భారత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ హరియాణా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్నాళ్లక్రితం వరకు ఆమె బీజేపీ టికెట్తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కానీ, ఇటీవలే కమలం పార్టీ 67మంది అభ్యర్థులతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో హిస్సార్ నియోజకవర్గం ఉన్నా, సావిత్రికి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడినుంచి పోటీ చేసి విజయం సాధించారు. బీజేపీ ప్రకటన తర్వాత ఆమె జిందాల్ చౌక్కు చేరుకొగా.. భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈనేపథ్యంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ... "హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది" అని పేర్కొన్నారు. తాను బీజేపీలో చేరలేదని..కాంగ్రెస్ను వీడలేదని, తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపీ నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బీజేపీ సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ప్రకటించారు. బీజేపీ హయాంలో చాలా పనులు చేసినా ఇంకొన్ని మిగిలే ఉన్నాయన్నారు.ఈసారి విజయం సాధిస్తే పెండింగ్లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. భాజపా టికెట్ ఇచ్చిన కమల్గుప్తాకు స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి తరుణ్ జైన్ నిరసన వ్యక్తంచేశారు.గురువారం తన ఇంట్లో సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేశారు.

# సింగపూర్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం



- మరింత బలపడనున్న భారత్-సింగపూర్ బంధం
- నాలుగు రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
- ఐరాసలో భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ప్రకటించిన సింగపూర్
- ఇరుదేశాల మధ్య పెరగనున్న పెట్టుబడుల ప్రవాహం

సింగపూర్: భారత్–సింగపూర్ బంధం మరింత బలపడనుంది. ద్వైపాక్షిక సంబంధాలను ఇరు దేశాలు తాజాగా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఉన్నతీకరించుకున్నాయి. సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సేవల రంగాలకు సంబంధించి నాలుగు కీలక అవగాహన ఒప్పందాలను (ఎంవోయూలు) కూడా కుదుర్చుకున్నాయి. సింగపూర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన వేళ గురువారం ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఆ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంలతో మోదీ విడివిడిగా భేటీ అయ్యారు. పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారితో విస్తృతంగా చర్చలు జరిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి సింగపూర్ మద్దతు ప్రకటించింది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తి:** ప్రగతి పథంలో సింగపూర్ ప్రస్థానాన్ని లారెన్స్ వాంగ్తో సమావేశంలో మోదీ కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికీ సింగపూర్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశీయంగా అనేక సొంత సింగపూర్లను తయారుచేసుకోవాలని భారత్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ దిశగా సింగపూర్తో కలిసి పనిచేస్తుండటం సంతోషాన్నిస్తోందన్నారు. అనుసంధానత, డిజిటలైజేషన్, ఔషధాలు–ఆరోగ్యసేవలు, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, రక్షణ, భద్రత, విద్య, కృత్రిమ మేధ (ఏఐ), ఫిన్టెక్, శాస్త్ర సాంకేతికత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార స్థాయిలను మోదీ, వాంగ్ సమీక్షించారు. సింగపూర్ను దిల్లీకి కీలక ఆర్థిక భాగస్వామిగా ప్రధాని అభివర్ణించారు. భారత్లో ఆ దేశ పెట్టుబడులు 16 వేల కోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు గుర్తుచేశారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు ప్రవాహం మరింత పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

**భారత్లో పెట్టుబడులకు అపార అవకాశాలు:** సింగపూర్లోని పలు ప్రముఖ కంపెనీల సీఈవోలు, పలువురు వ్యాపారవేత్తలతో రౌండ్టేబుల్ సమావేశంలో మోదీ పాల్గొన్నారు. భారత్లో విమానయానం, ఇంధనం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారితో అన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో దేశీయంగా ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని.. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు భారత్కు 100కుపైగా కొత్త విమానాశ్రయాలు, మరిన్ని విమానయాన సంస్థలు అవసరమని తెలిపారు. భారత్లో తుక్కు వ్యాపారంలోనూ పెట్టుబడులకు పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాత వాహనాలన్నింటినీ తుక్కుగా మార్చాలని తాము ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. రాబోయే కొన్నేళ్లలో భారత్ ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మోదీ వ్యాఖ్యానించారు. తెమాసెక్ హోల్డింగ్స్, జీఐసీ ప్రైవేట్ లిమిటెడ్, చాంగీ ఎయిర్పోర్ట్ గ్రూప్, డీబీఎస్ గ్రూప్ తదితర కంపెనీల సీఈవోలు మోదీని కలిసినవారిలో ఉన్నారు. వచ్చే కొన్నేళ్లలో భారత్లో రూ.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెడతామని సింగపూర్ కంపెనీలు తాజాగా హామీ ఇవ్వడం విశేషం.

సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం కోసం ఆ దేశంలో తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత్ ఏర్పాటుచేయనున్నట్లు మోదీ ప్రకటించారు. ఈ తరహా కేంద్రం ప్రపంచంలో ఇదే మొట్టమొదటిది అవుతుందని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు సింగపూర్లో 'ఇన్వెస్ట్ ఇండియా' కార్యాలయాన్ని స్థాపిస్తామని కూడా ప్రధాని చెప్పారు.

# గుజరాత్‌లో 25వేల ఇంకుడు గుంతలు



అహమ్మదాబాద్: ప్రధాని మోడీ శుక్రవారం గుజరాత్లో కొత్తగా 'జల్ సంచయ్ జన్ భగీదారీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని క్రింద గుజరాత్ అంతటా దాదాపు 24,800 ఇంకుడు గుంతలను(రెయిన్ వాటర్ హార్వెస్టింగ్) నిర్మించనున్నారు. వర్షపు నీటిని సేకరించి, నీటి కొరత సమస్య నుంచి బయటపడటం దీని లక్ష్యం. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మాట్లాడిన మోడీ, నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. జీవులన్నీ నీటి నుండి ఉద్భవించాయి, అందుకే నీటిని దానం చేయడం, పొదుపు చేయడం చాలా ముఖ్యం. నీటి సంక్షోభాలకు పరిష్కారాలను కనిపెట్టాలి. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు కృషి చేయాలని చెప్పారు. భారతదేశ సాంస్కృతిక చైతన్యంలో నీటి సంరక్షణ ఎల్లప్పుడూ అంతర్భాగం, నీటి కొరతను పరిష్కరించడానికి కొత్త, వినూత్న సాంకేతికతను అవలంబించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా, ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో వస్తున్న వరదలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్లో ఇంత భారీ వర్షాలు గతంలో ఎన్నడూ చూడలేదు. దేశంలోని మరికొన్ని రాష్ట్రాలు కూడా వరదలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి విపత్కర సమయాల్లో దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ భుజం భుజం కలిపి సహాయం చేసుకుంటున్నారు. అన్ని శాఖలు కూడా వరదలపై సమన్వయంతో పని చేస్తున్నాయని మోడీ చెప్పారు.

# కమలా హారిస్‌కు విరాళాల వెల్లువ

- డొనాల్డ్ ట్రంప్ కంటే రెట్టింపు విరాళాలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ .. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# దేశంలో స్వచ్ఛ భారత్ గేమ్ ఛేంజర్

- పారిశుధ్యం మెరుగుపరచడం ద్వారా విప్లవాత్మక మార్పు
- పిల్లల మరణాలను తగ్గించడంలో శౌచాలయాల పాత్ర కీలకం
- అమెరికాకు చెందిన ఆహార పరిశోధక సంస్థ అధ్యయనంలో వెల్లడి
- అధ్యయనాన్ని ఎక్స్ లో షేర్ చేసిన ప్రధాని మోడీ



ఢిల్లీ: ప్రజారోగ్యంలో స్వచ్ఛ భారత్ గేమ్ ఛేంజర్ అని, శిశు, పిల్లల మరణాలను తగ్గించడంలో సరైన శౌచాలయాల పాత్ర ఎంతో ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శానిటేషన్ను మెరుగుపరచడంద్వారా విప్లవాత్మక మార్పును చూడగలమని అభిప్రాయపడ్డారు. 'స్వచ్ఛ భారత్లో భాగంగా శౌచాలయాల నిర్మాణం.. శిశు మరణాలు' అనే అంశంపై బ్రిటిష్ సైంటిఫిక్ జర్నల్ నేచర్లో ప్రచురితమైన అధ్యయనాన్ని గురువారం ప్రధాని ఎక్స్లో పంచుకున్నారు. స్వచ్ఛ భారత్ ప్రయోజనాలను అధ్యయనం గుర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు.

**శౌచ్యాలయాలతో ప్రాణరక్షణ**

దేశంలో చిన్నారుల మరణాలను తగ్గించడంలో స్వచ్ఛ భారత్ కింద నిర్మించిన శౌచాలయాలు గణనీయ పాత్ర పోషిస్తున్నాయని అమెరికాకు చెందిన అంతర్జాతీయ ఆహార పాలసీ పరిశోధక సంస్థ చేపట్టిన అధ్యయనం వెల్లడించింది. ఈ సంస్థ మన దేశంలోని 35 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 600 జిల్లాల్లో 2000–2020 సంవత్సరాల మధ్య నిర్వహించిన జాతీయ స్థాయి సర్వేలు, ఇతర గణాంకాలపై అధ్యయనం చేసింది. 'ఒక జిల్లావ్యాప్తంగా 10% మరుగుదొడ్లను అదనంగా నిర్మిస్తే శిశు మరణాలు 0.9%, ఐదేళ్లలోపు పిల్లల మరణాలు 1.1% తగ్గాయి. దేశంలో 2014 అక్టోబరు 2న ప్రారంభించిన స్వచ్ఛ భారత్తో 2024 జులై వరకు 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారు. వీటి కారణంగా పరిసరాలు, వ్యక్తిగత పారిశుద్ధ్యం పెరిగింది. ఫలితంగా ప్రతి ఏడాది 60,000–70,000 మంది పిల్లల ప్రాణాలు నిలిచాయి. పైగా మరుగుదొడ్లను నిర్మించుకున్న ప్రతి కుటుంబం... ఆసుపత్రులపై చేసే ఖర్చు తగ్గడంతో ఏడాదికి రూ.50వేల వరకు లబ్ధి పొందింది. ఇలాంటి వినూత్న విధానాలను పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు అనుసరించాలి' అని అధ్యయనం సూచించింది.

**2030కల్లా 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్: మోడీ**

ఇదే వేగం, పరంపర కొనసాగితే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యమైన 500 గిగా వాట్లను 2030కల్లా సాధించగలమని ప్రధాని మోడీ తెలిపారు. గత పదేళ్లలో సౌర విద్యుత్లో 32 రెట్ల సామర్థ్యాన్ని సాధించామని చెప్పారు. అంతర్జాతీయ సౌర పండగ సందర్భంగా గురువారం ఆయన వీడియో సందేశమిచ్చారు. 'గత కొన్నేళ్లుగా హరిత ఇంధన ఉత్పత్తి కోసం విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధన లక్ష్యాల్లో పారిస్ ఒప్పందాన్ని చేరుకున్న తొలి జీ–20 దేశంగా భారత్ నిలిచింది. సౌర విద్యుత్లో అసాధారణ విజయం సాధించడం ఇందులో కీలకం' అని మోదీ పేర్కొన్నారు. వేదాల్లోనే సౌర ఇంధన ప్రాముఖ్యం గురించి ఉందని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సౌర పండగ గురువారం ప్రారంభమైంది.

# జెలెన్‌స్కీని అధ్యక్షుడిగా గుర్తించం



రష్యా: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని చట్టబద్ధంగా ఎన్నుకొన్న వ్యక్తిగా భావించడం లేదని రష్యా తేల్చి చెప్పింది. 2014 తిరుగుబాటు తర్వాత ఆ దేశంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. ఇక జెలెన్స్కీని తాము ఉక్రెయిన్ దేశాధ్యక్షుడిగా గుర్తించడం లేదని తెలిపారు. వాస్తవానికి జెలెన్స్కీ అధ్యక్షకాలం ఈ ఏడాది మే 20వ తేదీతో ముగిసింది.కానీ, యుద్ధం కొనసాగుతుండటంతో ఎన్నికలు నిర్వహించకూడదని ఆయన నిర్ణయించారు.

ఈ పరిణామాలపై ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్లో పెస్కోవ్ మాట్లాడుతూ.. 2014లో అక్కడ (ఉక్రెయిన్లో) కుట్రతో చట్టబద్ధ ప్రభుత్వాన్ని కూల్చారు. ఇప్పుడు ప్రజాప్రభుత్వం కనుమరుగు కావడంతో ఆ దేశం తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. ఇక ఉక్రెయిన్తో వివాదాలను రాజకీయ, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవడానికి రష్యా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కానీ, ఆ దేశ నాయకత్వం, పశ్చిమదేశాలు మాత్రం చర్చలకు సిద్ధంగా లేవని విమర్శించారు. గతంలో రష్యా అధినేత పుతిన్ కూడా ఉక్రెయిన్ నాయకత్వ చట్టబద్ధతను ప్రశ్నించారు. జూన్లో సెయింట్ పీటర్స్బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరంలో ఆయన మాట్లాడుతూ "మేం కీవ్పై యుద్ధం మొదలుపెట్టామని ఎవరన్నారు. అది పూర్తిగా తప్పు. ఉక్రెయిన్లో తిరుగుబాటుతో మొదలైంది. అది పూర్తిగా చట్ట విరుద్ధమైంది" అని వ్యాఖ్యానించారు. అసలు జెలెన్స్కీ కాలవ్యవధి ముగియడంతో అధికారం పార్లమెంట్కు అప్పగించి అతడు వైదొలగాలని నాడు పుతిన్ సూచించారు. భవిష్యత్తులో జరిగే అప్రజాస్వామిక నిర్ణయాలకు బలిపశువును చేయడానికి వీలుగా జెలెన్స్కీని పశ్చిమ దేశాలు అధికారంలో ఉంచాయన్నారు. తాజాగా రష్యా శాంతి చర్చల ప్రస్తావనను తరచూ తీసుకొస్తోంది. కీవ్తో చర్చలకు సిద్ధంగా ఉన్నామని నిన్న పుతిన్ స్వయంగా వెల్లడించారు. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో–కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని ఆయన సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరిన వినేశ్ ఫొగాట్, భజరంగ్ పూనియా



- హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ రెజ్లర్ల చేరికతో ఆసక్తికర రాజకీయం
- రైల్వేలో ఉద్యోగానికి రాజీనామా చేసిన వినేశ్
- రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన వినేశ్, భజరంగ్

ఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, భజరంగ్ పూనియా కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ సీనియర్ నేతల మధ్య హస్తం తీర్థం పుచ్చుకున్నారు. ఇక, వినేష్ ఫోగట్, భజరంగ్ పునియా ఇటీవలే కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్గాంధీని కూడా కలిశారు. ఇకపోతే, రోడ్ నంబర్ 10, రాజాజీ మార్గ్ లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తో ఇద్దరు రెజ్లర్లు భేటీ య్యారు. "చక్ దే ఇండియా, చక్ దే హర్యానా! ప్రపంచంలో భారతదేశం గర్వపడేలా చేసిన మా ప్రతిభావంతులైన చాంపియన్లు వినేష్ ఫోగట్, భజరంగ్ పునియాలతో భేటీ అయ్యాను. మీ ఇద్దర్ని చూసి గర్విస్తున్నా" అని ఖర్గే సోషల్ మీడియా ఎక్స్ లో పోస్ట్ చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ రెజ్లర్ల చేరికతో అక్కడ రాజకీయం ఆసక్తికరంగా మారింది.వీరిద్దరూ హస్తం పార్టీలో చేరడంతో ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే చర్చ నడుస్తోంది. వినేశ్, భజరంగ్ చేరిక వల్లే హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఇప్పటి వరకు ప్రకటించలేదని సమాచారం.

**రైల్వేలో ఉద్యోగానికి రాజీనామా:** ఈ పరిణామాల మధ్య వినేష్ ఫొగాట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రైల్వేలో ఉద్యోగానికి రాజీనామా చేశారు.అనంతరం వారిద్దరూ మీడియాతో మాట్లాడారు. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్భూషణ్ శరణ్ సింగ్పై పలువురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో జరిగిన ఆందోళనల్లో వినేశ్, పునియా కీలకంగా వ్యవహరించారు. తాజాగా ఆ అంశాన్ని వారు ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ తమ కన్నీళ్లను అర్థం చేసుకుందన్నారు.

**మమ్మల్ని రోడ్డుపై ఈడ్చుకెళ్లినప్పుడు..ఫొగాట్:** "నిరసన సమయంలో మమ్మల్ని రోడ్డు మీద ఈడ్చుకెళ్లినప్పుడు.. భాజపా మినహా అన్ని పార్టీలు అండగా నిలిచాయి. మా కన్నీళ్లను కాంగ్రెస్ అర్థం చేసుకుంది. నా పోరాటం ముగియలేదు. ప్రస్తుతం ఆ అంశం కోర్టుపరిధిలో ఉంది. కచ్చితంగా న్యాయమే గెలుస్తుంది. ఇప్పుడు నాకు మరో వేదిక దొరికింది. దేశసేవలో శక్తివంచన లేకుండా ముందుకు సాగుతా. నేను వారితోనే ఉన్నానని నా సోదరీమణులకు చెప్పాలనుకుంటున్నాను. మీ కోసం ఎవరూలేనప్పుడు నేను, కాంగ్రెస్ పార్టీ మీ వెంట ఉంటాం" అని ఆమె ఫొగాట్ అన్నారు. అలాగే అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరిన సంగతి తెలిసిందే. దానికి వెనక ఏదైనా రాజకీయ కుట్రకోణం ఉందా..? అని అడిగిన ప్రశ్నకు ఆమె మాట్లాడుతూ.."అది నాకు ఎంతో ఉద్వేగపూరితమైన అంశం. దానిపై నేను సవివరంగా మాట్లాడతా. దానిపై నేను స్పందించేవరకు వేచి ఉండండి" అని అన్నారు.దేశం బాధలో ఉంటే.. కొందరు పండగ చేసుకున్నారు: పునియా. "ఈ దేశ కుమార్తెల కోసం మా గళం వినిపించినందుకు మూల్యం చెల్లించుకుంటున్నాం. రాజకీయాల కోసమే రాద్ధాంతం చేశామన్నారు. గతంలో భాజపా మహిళా ఎంపీలందరికీ లేఖలు రాశాం. మహిళల తరఫున గొంతు వినిపించాలని వేడుకున్నాం. కానీ, ఎవరూ ముందుకు రాలేదు.. పార్టీ గీసిన గీత దాటలేదు. భాజపా మినహా అన్ని పార్టీలు మాకు అండగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, దేశాభివృద్ధికి శక్తిమేర కృషి చేస్తాం. పారిస్ ఒలింపిక్స్ ఫొగాట్ ఫైనల్కు చేరుకున్నప్పుడు దేశమంతా సంబరపడింది. కానీ, ఆ తర్వాత రోజు ఆమెను అనర్హురాలిగా ప్రకటించినప్పుడు అందరూ బాధతో కుంగిపోయారు. కానీ, ఒక ఐటీ సెల్ మాత్రం సంబరాలు చేసుకుంది" అని పునియా వ్యాఖ్యలు చేశారు.ఇదిలా ఉంటే.. వీరు హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా?లేదా? అని తెలియాల్సి ఉంది. "దీనిపై పార్టీకి చెందిన ఎన్నికల ప్యానెల్ నిర్ణయం తీసుకుంటుంది" అని కాంగ్రెస్ తెలిపింది. వీరు కాంగ్రెస్లో చేరడంపై స్పందించిన భాజపా.."ఎవరైనా ఏ పార్టీలో అయినా చేరొచ్చు. కానీ ప్రజలు,మేధావులు ప్రశ్నలడుగుతారని విమర్శనాత్మకంగా వ్యాఖ్యానించింది.

# భారీగా ఆయుధాలు కొంటున్న బంగ్లాదేశ్



ఢాకా: రిజర్వేషన్ కోటాని వ్యతిరేకిస్తూ బంగ్లాదేశ్ హింసాత్మక అల్లర్ల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి భారత్ పారిపోయి రావాల్సి వచ్చింది. అయితే, ప్రస్తుతం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మహ్మద్ యూనస్ ఉన్నారు. షేక్ హసీనా దిగిపోయిన తర్వాత లౌకిక దేశంగా ఉన్న బంగ్లా నెమ్మదిగా ఇస్లామిక్ రాడికల్ పాలన దిశగా వెళ్తోంది. మరోవైపు బంగ్లాదేశ్ గతంలో ఎప్పుడూ లేని విధంగా తన ఆర్మీ కోసం భారీగా మందుగుండు సామాగ్రి, ఆయుధాలను పాకిస్తాన్ నుంచి కొనుగోలు చేస్తోంది. పాక్ రక్షణ రంగ సంస్థలు కూడా బంగ్లాదేశ్ ఆర్డర్లను వేగంగా డెలివరీ చేసేందుకు ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ఆదేశాలు అందుకున్నాయని తెలుస్తోంది.


# కర్ణాటకలో 'కరోనా' స్కామ్ కలకలం

- కీలక పత్రాలు మాయం
- ముడా స్కామ్ తో ఇబ్బంది పడుతున్న సీఎం సిద్ధు
- కరోనా స్కాంతో చిక్కుల్లో పడిన బీజేపీ



బెంగళూరు: కర్ణాటకలో వరుస కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయి. ముడా భూముల స్కాంతో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఇబ్బందిపడుతుండగా.. తాజాగా మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. అయితే ఈ స్కాం బీజేపీ హయాంలో జరిగినది కావడంతో కాంగ్రెస్ కు విపక్ష బీజేపీ ఆయుధాన్ని అందించింది. ఇప్పటి వరకు దూకుడుగా ఉన్న బీజేపీ తాజాగా వెలుగుచూసిన స్కాంతో చిక్కుల్లో పడింది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై క్యాబినెట్లో చర్చించిన సిద్దరామయ్య ప్రభుత్వం.. భాజపా హయాంలో చోటుచేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది. సీఎం సిద్దరామయ్య ప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు– విజయనగరలో స్థలాలు కేటాయించింది. సీఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని భాజపా ఆరోపించింది. ఈ తరుణంలో భాజపా నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది.క్యాబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్దరామయ్య.. కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్లు దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్ధూ ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరు నెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే 'కొవిడ్' కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్కే పాటిల్ అసహనం వ్యక్తంచేశారు. "ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటుచేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు.

# ఆర్టికల్ 370పై అమిత్ షా సంచలన కామెంట్స్



ఢిల్లీ: జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 మీద కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 అనేది ఒక ముగిసిన చరిత్ర అని, దానిని తిరిగి పునరుద్ధరించడం ఎన్నటికీ జరగదని అన్నారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో అమిత షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. 2014లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జమ్మూ కాశ్మీర్ కు గోల్డెన్ పీరియడ్ మొదలైందన్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దయ్యాక ఇక్కడ శాంతి స్థాపనకు మార్గం సుగమం అయిందన్నారు. జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదానికి, వెనుకబాటుకు కారణమే 370 ఆర్టికల్ అని, దానిని ఎట్టి పరిస్థితుల్లో పునరుద్ధరించేది లేదని అమిత్ షా తేల్చి చెప్పారు. 2019లో కేంద్ర ప్రభుత్వం జమ్మూకాశ్మీర్ యొక్క స్వయం ప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ రద్దు చేసి, ఆ ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. ఆర్టికల్ 370 రద్దయ్యాక అక్కడ జరుగుతున్న మొదటి అసెంబ్లీ ఎన్నికలు ఇవే. మూడు విడతలుగా.. సెప్టెంబరు 18న, సెప్టెంబర్ 25న, అక్టోబర్ 1న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు ప్రకటించనున్నారు.

# ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ

- కాంగ్రెస్ లో చేరిన మాజీ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్
- 2014లో ఆప్ లోచేరిన న్యాయవాది రాజేంద్రపాల్
- 2020లో సీమాపురి నుంచి గెలిచిన గౌతమ్
- దళిత హక్కుల కోసం పోరాడి గుర్తింపు పొందిన రాజేంద్రపాల్




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రముఖ దళిత నాయకుడు, సీమాపురి ఎమ్మెల్యే గౌతమ్.. కాంగ్రెస్ సీనియర్లు కేసీ వేణుగోపాల్, దేవేందర్ యాదవ్, పవన్ ఖేరా సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం ఇండియా కూటమిలో భాగంగా ఆప్, కాంగ్రెస్ మధ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. వచ్చే ఏడాది ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, దేశరాజధానిలో అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకున్న కాంగ్రెస్ కు ఇది కలిసొచ్చే అంశం అనవచ్చు.

**ఇంతకూ ఎవరీ ర్యాజేంద్ర పాల్ గౌతమ్ ఎవరు?**

వృత్తిరీత్యా న్యాయవాది అయిన రాజేంద్ర పాల్ గౌతమ్ 2014లో ఆప్ లో చేరారు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సీమాపురి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దళిత హక్కుల కోసం రాజేంద్ర పాల్ గౌతమ్ పోరాడారు. ఇకపోతే, 2022 అక్టోబర్ లో సుమారు పదివేల మంది బౌద్ధమతంలోకి మారారు. ఆ కార్యక్రమానికి రాజేంద్ర పాల్ గౌతమ్ హాజరయ్యారు. దీంతో, ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాజేంద్ర పాల్ క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు, ఇటీవలే ఆప్ ఎమ్మెల్యే కర్తార్ సింగ్ తన్వర్, మాజీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ వరుస ఫిరాయింపులతో ఢిల్లీలో ఆప్ బలహీనపడే అవకాశంఉంది.మరోవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్–కాంగ్రెస్ మధ్య పొత్తు కుదరనట్లుగా తెలుస్తోంది. ఇరు పార్టీల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినా సఫలీకృతం కాలేదు. దీంతో ఒంటరిగానే బరిలోకి దిగాలని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది్కి రాకపోవడంతో ఒంటరిగానే బరిలోకి దిగాలని ఆప్ భావిస్తోంది. 5–6 స్థానాలు కంటే ఎక్కువ ఇవ్వలేమని హస్తం పార్టీ తెగేసి చెప్పింది. పంచాయితీ కొలిక్కి రాకపోవడంతో ఒంటరిగానే బరిలోకి దిగాలని ఆప్ భావిస్తోంది.

# శ్రీవారి భక్తులకు శుభవార్త



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డులంటే భక్తులకూ ఎంతో ఇష్టం. అయితే భక్తుల ఇష్టాన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారీలు అడ్డదారి తొక్కుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేయడంతోపాటు, భాగ్యనగరంలోని అందరి భక్తులకు లడ్డూను అందుబాటులోకి తెచ్చేలా.. తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు వారంలో ఒకరోజే అందుబాటులో ఉండే తిరుపతి లడ్డూ ఇకపై అన్ని రోజులు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని హిమాయత్?నగర్?టీటీడీ దేవాలయం ఇన్?స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. ఇక నుంచి ప్రతిరోజూ హైదరాబాద్?నగర భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు(టీటీడీ)లో రూ.50కే లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఇప్పటివరకు కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూలు విక్రయించేవారు. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉండనుంది.

**భక్తులకు అందుబాటులో** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కావాలనే భక్తులు దళారులను ఆశ్రయించకుండా ఉండేందుకు టీటీడీ స్థానిక ఆలయాలతోపాటు సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు ప్రారంభమైంది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి లోని కోదండరామ స్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, అప్పలయగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట లోని కోదండరామ స్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ టీటీడీ దేవాలయం, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, అమరావతి,రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు ప్రారంభమయ్యాయి. దీంతో స్వామివారి ప్రసాదం భక్తులకు మరింత చేరువైనట్టైంది.

# ఖమ్మంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే

- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కితాబు
- ఖమ్మం, పాలేరు, మధిర ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- రైతులతో మాట్లాడిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- రాష్ట్ర ప్రభుత్వం నివారణ చర్యలతో ప్రాణనష్టం చాలా వరకు తగ్గిందన్న కేంద్రమంత్రి
- ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్రం రూ.3,300 కోట్లు విడుదల



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. మున్నేరు వాగు పొంగడంతో ముంపునకు గురైన ప్రాంతాలను కేంద్రమంత్రి పరిశీలించారు. పాలేరు మెయిన్ కెనాల్ వద్ద హెలికాప్టర్ ల్యాండైంది. అక్కడ కాల్వ తెగిపోవడంతో ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారికి జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి భట్టివిక్రమార్క చూపించారు. ఆ తర్వాత రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వరదల కారణంగా తాము సర్వస్వం కోల్పోయామని రైతులు కేంద్రమంత్రికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఓ రైతు తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తుండగా కేంద్రమంత్రి కుర్చీలో నుంచి లేచి నిలబడి ఆ రైతును వేదిక పైకి పిలిచి ఓదార్చారు. తాను కూడా రైతునేనని, తనకు రైతుల కష్టాలు తెలుసునని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 100 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని, దీంతో వరి, మిర్చి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యల కారణంగా ప్రాణనష్టం చాలా వరకు తగ్గిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కాగా, రైతులతో మాట్లాడిన అనంతరం బండి సంజయ్‌తో కలిసి హైదరాబాద్ చేరుకున్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రూ.3,300 కోట్ల వరద సాయాన్ని విడుదల చేసింది.

# తెలంగాణ భారీ వర్షాలు



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** భారీ వర్షాలు తెలంగాణను ముంచెత్తాయి. కుండపోత వర్షాలకు రాష్ట్రంలోని పలు జిల్లాలు వరద ముంపునకు గురయ్యాయి. వాగులు, వంకలు పొంగి పొర్లాయి. అనేక ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ముంపు ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి వర్ణణాతీతం. వరదలకు ఎంతో మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. పంటల పొలాలు నీటమునిగి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా భారీగా నష్టం వాటిల్లింది. గడిచిన వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి ఉమ్మడి ఖమ్మం , నల్గొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగింది. వర్షాల కారణంగా ఇరవై మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వర్షాలు, వరదకు వరద బాధితులు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే వరద వల్ల చనిపోయిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు పంటకు పది వేల ఆర్థిక సహాయం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఈనెల 1న మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఇవాళ రాష్ట్రానికి కేంద్ర మంత్రులు శివ రాజ్ సింగ్ చౌహన్, బండి సంజయ్‌లు రానున్నారు. ఉదయం ఖమ్మం జిల్లాలో కేంద్రమంత్రులు పర్యటించనున్నారు. నేరుగా వరద బాధితులతో ముఖాముఖీ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం తరువాత సచివాలయంలో ముఖ్యమంత్రితో రేవంత్‌తో కేంద్ర మంత్రులు భేటీ అవుతారు. వరదల వల్ల దాదాపు వేల కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చింది.

**కేంద్రమంత్రుల పర్యటన** తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రులు ఖమ్మంలో పర్యటిస్తారు. తొలుత ఖమ్మం జిల్లాలో ఏరియల్ సర్వే ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు కోదాడకు బండి సంజయ్ వెళ్లి అక్కడి వరద బాధితులను సమస్యలు అడిగి తెలుసుకుంటారు. పార్టీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు తదితరులు సంజయ్‌తో పాటు వరద ప్రాంతాల్లో పర్యటిస్తారు. ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో, పార్టీ నాయకులు ములుగు, మహబూబాబాద్ ప్రాంతాల్లో వరద బాధితులను పరామర్శిస్తారు. అలాగే కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ పర్యటించనున్నారు. ఏపీలో విజయవాడ పరిసర ప్రాంతాల్లోని వరద ప్రభావిత ప్రాంత రైతులతో కేంద్ర మంత్రి ఈరోజు చర్చించనున్నారు.

# త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

- బీఆర్ఎస్ నుంచి వచ్చిన ముగ్గురు
- ఎమ్మెల్యేలకు కీలక పదవులు
- మూడు కమిషన్లకు కూడా చైర్మన్ల నియామకం
- విద్యకు ఆకునూరి, బీసీకి నిరంజన్, రైతుకు కోదండరెడ్డి దాదాపు ఖరారు
- భట్టి, ఉత్తమ్తో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: త్వరలో మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. మరో 15 నుంచి 20 కార్పొరేషన్ చైర్మన్ ల నియామకంపై ఇప్పటికే స్పష్టత వచ్చినట్టు తెలిసింది. మూడు కమిషన్లకు కూడా చైర్మన్, సభ్యులను నియమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లోనే వీటిని భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే హైకమాండ్ నుంచి అనుమతి తీసుకున్న సీఎం రేవంత్.. ఇటీవల సెక్రటేరియెట్ లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ భేటీ అయిన సందర్భంలో వీటిపై చర్చించి ముగ్గురు కలిసి ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. బుధవారం సీఎం నివాసంలో రేవంత్ తో భట్టి భేటీ అయిన సందర్భంలో కూడా ఈ నియామకాలపై చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండు నెలల కిందట 35 ప్రభుత్వ సంస్థల కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం.. మిగిలిన కార్పొరేషన్లకూ త్వరలోనే చైర్మన్ లను నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో కీలకమైన ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ప్రాజెక్టు కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యేల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక్కరికే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవి దక్కింది. మిగతా ఎమ్మెల్యేలకు ఎలాంటి పదవీ రాలేదు. అయితే, ఇందులో ఓ ముగ్గురు ఎమ్మెల్యేలకు మాత్రం కీలకమైన కార్పొరేషన్ పదవులు ఇస్తామని సీఎం రేవంత్ చేరికల సందర్భంలో హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ఇప్పుడు ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ఫ్రంట్ వంటి వాటిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇవ్వనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇక మిగిలిన కార్పొరేషన్ల చైర్మన్ పదవులు మాత్రం పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు ఇవ్వనున్నారు. మూడు కమిషన్లకు చైర్మన్లు గత నెల 31తో బీసీ కమిషన్ పదవీ కాలం ముగియడంతో త్వరలోనే దీనికి చైర్మన్ తో పాటు సభ్యులను నియమించి కుల గణనను చేపట్టనున్నారు. ఈ కమిషన్ కు చైర్మన్ గా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ను నియమించనున్నట్టు గాంధీ భవన్లో ప్రచారం సాగుతోంది. రెండు రోజుల క్రితం విద్య కమిషన్ ను ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి చైర్మన్ గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమించనున్నట్టు సమాచారం. అలాగే, రైతు కమిషన్ ను కూడా ఏర్పాటు చేయనున్నారు. దీనికి కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిని నియమించనున్నారని కాంగ్రెస్ లో ప్రచారం సాగుతోంది.

# పిసిసి అధ్యక్షునికి అభినందనల వెల్లువ



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామం.ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహేష్ కుమార్ గౌడ్ పార్టీకి చేసిన ఎనలేని సేవలకు అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వడం ఆనందదాయకం.పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన డానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే ఉదాహరణ.మహేష్ కుమార్ గౌడ్, రేవంత్ రెడ్డి గార్లు పార్టీని, ప్రభుత్వాన్ని జోడెడ్ల లాగా ముందుకు తీసుకు వెళ్తారనే దాంట్లో ఎలాంటి సందేహమూ లేదు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, కష్టపడి పని చేసే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తూ, మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# 28న ఓటర్ల తుది జాబితా



- 13న ముసాయిదా వర్షాలు, వరదలతో రీషెడ్యూల్
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు
- సవరించిన షెడ్యూల్

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా తయారీకి స్టేట్ ఎలక్షన్ కమిషన్ (ఎస్ఈసీ) రీషెడ్యూల్ రిలీజ్ చేసింది. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా గతంలో ఇచ్చిన షెడ్యూల్ ను సవరించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి గురువారం కొత్త షెడ్యూల్ ప్రకటించారు. వాస్తవానికి గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గత నెల 21న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. దాని ప్రకారం ఈ నెల 6న ముసాయిదా, 21న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలి. కానీ రాష్ట్రంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాల్లోని అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయి సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. దాన్ని గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 18న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. 19న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. 26న జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 28న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి

- ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కదారు తొలుత మాట్లాడుతూ జర్నలిస్టుల కందరికీ న్యాయం జరిగే విధంగా మనమందరం పోరాటం, ఐక్యత తో మన హక్కులు సాధించు కోవాలని కోరారు, ఇపుడున్న హౌజింగ్ సొసైటీ లలో కలిపిన అందరికి న్యాయ పరంగా సీనియారిటీ విధంగా , జంట నగరాల జర్నలిస్టులకు పెన్షన్, ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాలు, ఉచిత బస్ ప్రయాణం పట్ల రాష్ట్రప్రభుత్వం ఒక నిర్దిష్ట పాలసీ రూపకల్పన చేయ అత్యంత అవశ్యం అని పేర్కొన్నారు, సీనియర్ జర్నలిస్టులు బాధ తప్త జర్నలిస్టులు తమ తమ గోడులు విన్నవించారు,ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని




వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 52 సంవత్సరాలు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని ఆయన స్వస్థలం భువనగిరికి కుటుంబసభ్యులు తరలించారు. ఈ సాయంత్రం 4 గంటలకు భువనగిరి శివారు మగ్గంపల్లిలోని ఫామ్ హౌస్ లో అంత్యక్రియలు జరగనున్నాయి. తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి కీలక పాత్ర పోషించారు. 2009లో ఆయన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వైఎస్ మరణానంతరం కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి... వైసీపీలో చేరారు. 2009లో స్వతంత్ర అభ్యర్థిగా భువనగిరి అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. ఆ తర్వాత 'యువ తెలంగాణ పార్టీ'ని స్థాపించారు. అనంతరం ఆ పార్టీని బీజేపీలో విలీనం చేశారు. ఆర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో... కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత కొన్ని రోజులకే బీఆర్ఎస్ లో చేరారు. గత ఎన్నికల్లో జిట్టాకు బీఆర్ఎస్ నుంచి భువనగిరి ఎంపీ సీటు ఇస్తారనే ప్రచారం జరిగింది. కానీ, అది జరగలేదు. ఇంతలోనే ఆయన అనారోగ్యం బారిన పడటం, తిరిగిరాని లోకాలను వెళ్లిపోవడం జరిగిపోయింది. జిట్టా మృతి పట్ల రాజకీయ నాయకులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# టీచర్ల బదిలీ చేపట్టాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:.ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో సచివాలయం నుంచి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినాయక చవితి ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు పై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పాఠశాలలు హాస్టల్లో అస్తిత్వానికి ఆత్మగౌరవానికి అభివృద్ధికి ప్రత్యేకంగా నిలవాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ దిశలో అంతా కలిసి పనిచేయాలని, స్కూల్, హాస్టల్ లను అమ్మ ఒడిలా తీర్చిదిద్దాలన్నారు. శాఖ కార్యదర్శి నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఒకే కుటుంబంగా పనిచేయాలి. విద్యార్థులే మా ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వారి సమస్యలు పరిష్కరించేలా అంతా కృషి చేయాలన్నారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశాము ఇంకా బోధన, ఇతర సిబ్బంది సమస్యలు వుంటే పరిష్కరిస్తాం. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, వర్షాకాలంలో టీచర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యార్థులు హాస్టల్ విడిచి వాగుల వద్దకు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలన్నారు.విద్యార్థులు జ్వర బారిన పడితే ఇంటికి పంపకుండా మనమే మెరు గైన వైద్యం అందించాలని హాస్టల్ విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకోవాలన్నారు. అప్పుడే మీ పిల్లలను దేవుడు మంచిగా చూస్తాడు. హాస్టల్స్ అంటే సొంత ఇంటిలా విద్యార్థులు ఫీల్ అవ్వాలని,నాణ్యమైన వేడి బోజనాన్ని అందించాలని ఆదేశించారు.వేడి చేసి చల్లార్చిన తాగు నీటి ని ఇవ్వాలి.తప్పకుండా మెనూ ఫాలో కావాలి.సరుకుల సరఫరా సరిగా లేకపోతే టెండర్లు రద్దు చేస్తాం అని హెచ్చరించారు.

చిన్న చిన్న సమస్యలను బూతద్దం లో పెట్టీ చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల స్థైర్యాన్ని దెబ్బ తీసేలా కొందరు వ్యవహరిస్తున్నారు. టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవరించాలన్నారు. మానవత్వాన్ని జోడించి మంచి విద్యను నాణ్యమైన సేవలను అందించాలన్నారు.

మీ కృషే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదని, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉంది. ఎస్ టి విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు.

మట్టి గణపతిని పూజించండి

# పర్యావరణాన్ని రక్షించుదాం

ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. వినాయక పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బిబిపేట మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎం గార్డెన్స్ లో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం, పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించి భక్తులకు అవగాహన కల్పించాలి, 20 వేల మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఒక అడుగు ముందుకు వేసిన చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారు ఇలాగే సమాజానికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి పనులు చేయాలని వారిని ప్రోత్సహించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా ఎన్నో చేపట్టి నా సహాయం కూడా తీసుకోవాలన్నారు.

# జైనూర్ బాధితురాలిని నేతల పరామర్శ

- జైనూర్ ఘటన అత్యంత దారుణమన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇలాంటి ఘటనలు పెరిగాయని విమర్శ



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** బాధితురాలి ఒళ్ళంతా గాయాలు కనిపిస్తున్నాయన్న సునీతా లక్ష్మారెడ్డి కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన ఆదివాసి మహిళను బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివాసి మహిళపై షేక్ మగ్దూం అనే ఆటో డ్రైవర్ లైంగిక దాడికి యత్నించిన ఘటనపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈరోజు బాధితురాలిని, ఆమె కొడుకును బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోజు ఏం జరిగిందో ఆమె తనయుడు వివరించాడు. తన తల్లి రాఖీ కట్టేందుకు ఆటోలో వెళుతుంటే అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి నిందితుడు దాడి చేసినట్లు చెప్పాడు. తన తల్లి ప్రతిఘటించిందని, దీంతో గాయాలు అయినట్లు చెప్పాడు. జైనూర్ ఘటన అత్యంత దారుణమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 1,900 అత్యాచార కేసులు నమోదయ్యాయని మండిపడ్డారు.

తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడితే ప్రభుత్వం నుంచి స్పందన కరవైందన్నారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు మతకలహాలు జరిగేవని, కానీ కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు కనిపించాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందన్నారు. దేశంలోనే క్రైమ్ రేట్ మన వద్దే తక్కువ అని ఎన్నో సంస్థలు వెల్లడించాయని, కానీ ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాంగ్రెస్ దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తుపాకులు రాజ్యమేలుతున్నాయన్నారు. కొత్త డీజీపీ వచ్చాక రాష్ట్రంలో మతకల్లోహాలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పుడు డయల్ 100 కూడా పని చేయడం లేదన్నారు. జైనూర్ ఘటనపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళపై అత్యాచారయత్నం జరిగితే పరామర్శించడానికి సీఎంకు సమయం చిక్కడం లేదా? అని ప్రశ్నించారు. ఆమెకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైనూర్ బాధితురాలి ఒళ్ళంతా గాయాలు కనిపిస్తున్నాయని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవడం లేదని ఆరోపించారు. గత ఎనిమిది నెలల్లో మహిళలపై అరాచకాలు పెరిగాయని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అసలు హైదరాబాద్ నగరంలోనే మహిళలకు భద్రత, భరోసా లేవన్నారు. బయటకు వెళ్లిన మహిళలు, అమ్మాయిలు ఇంటికి ఎలా వస్తారనే భయం కుటుంబ సభ్యుల్లో నెలకొందన్నారు.




# మట్టి వినాయకుడే మహోన్నతం

## పర్యావరణ పరిరక్షణే మన లక్ష్యం కావాలి

## నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడే బాధ్యత మనదే

**పవిత్రమైన వినాయక చవితి పండుగ భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి నాడు జరుపుకుంటారు. ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టమైనది. ఈ రోజున ప్రతి భక్తుడు తన ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజాదికాలు నిర్వహించి, భగవంతుడి ఆశీర్వాదం పొందుతారు. అయితే వినాయక విగ్రహం అనగానే ప్రస్తుతం మనకు మార్కెట్ లో లభించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసిన విగ్రహాలను చాలా మంది వాడుతుంటారు. కానీ అలాంటి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి. అంతే కాకుండా ధర్మ గ్రంధాలలో కూడా మట్టి గణపతులనే వాడాలని పేర్కొని ఉంది. అసలు మట్టి వినాయకుడినే ఎందుకు పూజించాలి.. ఆ విగ్రహం పరిమాణం ఎలా ఉండాలి.. పురాణాలు ఏం చెబుతున్నాయి.. మొదలగు విషయాలను సమగ్రంగా తెలుసుకుందాం.**

మట్టి గణపతి ప్రాముఖ్యత ఏమిటంటే, పురాణాల ప్రకారం, గణేశుడు మట్టితో చేసిన విగ్రహం రూపంలోనే ఎక్కువగా మనకు కనిపిస్తాడు. మట్టి గణపతిని పూజించడం ద్వారా అనేక యాగాల ఫలితాలు పొందుతారని పండితులు చెబుతున్నారు. మట్టి గణపతిని పూజించడం వల్ల పాజిటివ్ ఎనర్జీ లభిస్తుంది. మట్టితో చేసిన గణపతి విగ్రహం ప్రయోజనాలు హిందూ మత గ్రంధాలు, పురాణాలలో కూడా ప్రస్తావించారు. మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, ఇలా పూజించడం ద్వారా వినాయకుడి పూజా ఫలం కూడా సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు. పురాణాల్లో కూడా మట్టి గణేశుడికే ఎందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మట్టి గణపతిని శుభప్రదంగా భావిస్తారు. ఆచార్య వరాహమిహిరుడు తన గ్రంథం బృహత్సంహితలో భూసంబంధమైన లేదా మట్టి విగ్రహాలను పూజించడం శుభప్రదమని వర్ణించాడు.



### విగ్రహం పరిమాణం ఎంత ఉండాలి?

వాస్తు నిపుణుల ప్రకారం ఇంటి లోపల గణపతి విగ్రహం సుమారు 7 నుండి 9 అంగుళాల పొడవు ఉండాలి. ఇంతకంటే పెద్ద విగ్రహాన్ని ఇంట్లో పెట్టుకోకూడదు. అయితే దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో విగ్రహం ఎత్తుకు సంబంధించి ఎలాంటి నియమం లేదు.

### మట్టి వినాయకుడిని ఎలా పూజించాలి

వినాయక చవితి రోజు ఉదయం స్నానం చేసి కొత్త బట్టలు ధరించండి. నదీ తీరంలో శుభ్రమైన ఒండ్రు మట్టిని తీసుకురండి. ఈ మట్టితో మీరు వినాయకుని విగ్రహాన్ని మీరే తయారు చేసుకోవచ్చు. విగ్రహాన్ని తయారు చేసిన తర్వాత, దానిపై స్వచ్ఛమైన నెయ్యి , సింధూరం రాయండి. దీని తరువాత, విగ్రహానికి పవిత్రమైన దారం కూడా ధరించేలా చేయండి. ఇప్పుడు విగ్రహాన్ని ఆసనంపై ప్రతిష్ఠించండి. విగ్రహాన్ని ధూపదీపాలతో పూజించాలి. అలాగే విగ్రహానికి ఐదు ఎర్రని పువ్వులు సమర్పించాలి. వినాయక వ్రతంలో నైవేద్యం చాలా ముఖ్యమైనది. పూజ అనంతరం సాయంత్రం వినాయక విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేయడం ఉత్తమమైన పని అని పండితులు చెబుతున్నారు. నిష్టా నియమాలు పాటించేవారు 10 రోజుల పాటు వినాయకుడికి ఇంట్లో పూజలు చేయవచ్చని, రోజూవారీ కార్యాల్లో బిజీగా ఉండేవారు. వినాయక చవితి రోజు సాయంకాలం విగ్రహాన్ని నిమజ్జనం చేయవచ్చని పండితులు చెబుతున్నారు.

### యోగశాస్త్ర రహస్యాలు

మట్టి గణపతిని పూజించటంలో యోగశాస్త్ర రహస్యాలు కూడా ఉన్నాయి. మానవ శరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం. ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి అధిష్ఠాన దేవత గణపతి. మూలాధారం పృథ్వీ తత్త్వం కలిగి ఉంటుంది. పృథ్వి అంటే భూమి. కాబట్టి, భూమికి సంకేతంగా మట్టితో విగ్రహం చేసి, మూలాధారానికి అధిదేవత అయిన గణపతిని అర్చించాలి. దీనివల్ల గణపతి అనుగ్రహం సత్వరమే కలుగుతుంది.



### మట్టి పంచభూతాలకు ప్రతీక

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాల్లోని ప్రతి భూతంలోనూ, దాని తత్త్వం 1/2 వంతు, మిగిలిన నాలుగు భూతాల తత్త్వాలు ఒక్కొక్కటి 1/8 వంతుగా ఉంటాయి. ఉదాహరణకు భూమిని తీసుకుంటే అందులో భూతత్త్వం 1/2 భాగం అయితే, 1/8 భాగం జలం, 1/8 భాగం అగ్ని, 1/8 భాగం వాయువు, 1/8 భాగం ఆకాశం ఉంటాయి. దీన్నే పంచీకరణం అంటారు. ఒక్కో తత్త్వానికి ఒక్కో అధిష్ఠాన దేవత ఉంటారు. భూతత్త్వానికి అధిష్ఠాన దేవత గణపతి, ఆకాశ తత్త్వానికి ఈశ్వరుడు (శివుడు), జల తత్త్వానికి నారాయణుడు, అగ్ని తత్త్వానికి అంబిక, వాయు తత్త్వానికి ప్రజాపతి (బ్రహ్మ) అధిదేవతలు. మనం పూజించే మట్టి విగ్రహంలో గణపతి తత్త్వం 1/2 భాగం ఉండగా, మిగిలిన దేవతల తత్త్వాలు అన్నీ కలిపి 1/2 భాగం ఉంటాయి.


### మట్టి గణపతి.. పంచ మహాభూతాల సమాహారం

**ఆకాశత్ పతితం తోయం యథా గచ్ఛతి**
**సాగరం, సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి**

ఎన్నో రూపాల్లో, ఎన్నో విధాలుగా కనిపించినా పరమాత్మ ఒక్కడే అనే సందేశం మట్టి గణపతి ఆరాధనలో వ్యక్తమవుతుంది. మనం మట్టితో చేసే గణపతి విగ్రహం పంచమహాభూతాల సమాహారం. ఆ మట్టి ప్రతిమను పూజించటం ద్వారా పంచభూతాలను, వాటి అధిష్ఠాన దేవతలను పూజిస్తున్నాం అన్నమాట. ఈ ప్రయోజనం ఇతర పదార్థాలతో చేసే గణపతి మూర్తులను ఆరాధించడం వల్ల కలగదు. ఏ తత్త్వాలతో ఒక వస్తువు ఏర్పడుతుందో, తన జీవితకాలం పూర్తయిన తర్వాత ఆ తత్త్వాలలోనే ఆ వస్తువు లయం అవుతుంది. ఇది సృష్టి ధర్మం. వినాయక విగ్రహాన్ని నీళ్లలో కలపడం వల్ల, ఆ విగ్రహంలో ఉన్న పంచతత్త్వాలు క్రమంగా వాటిలో లీనమవుతాయి.

– సత్యగోపాల్, హైదరాబాద్

## రంగు రద్దు... మట్టే ముద్దు



మట్టిలోంచే సకల ప్రాణులు, సంపదలు వచ్చాయని మనం చాలాసార్లు చెప్పుకున్నాం. అది ఒక కారణమైనా..మట్టి వినాయకుని చేయాలంటే చెరువుల నుంచి బంకమట్టిని సేకరించాలి. ఇంటికో గంపెడు మట్టి తీయడంవల్ల, అందరూ తమకు తెలియకుండానే తలో చెయ్యివేసి, చెరువుల్లో పూడిక తీసినట్టవుతుంది. చెరువుల్ని బాగు చేసినట్టవుతుంది. ఇదీ ఓ కారణమైనా..అసలు కారణం మరొకటి ఉంది. అసలు వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కదా. అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితోనే చేయాలి. మట్టి వినాయకునే పూజించాలి. అప్పుడే...భక్తి..ముక్తి..శక్తి. అలాగే మట్టి వినాయకుడిని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానం. మనకు జీవాన్ని, జీవితాన్ని, మనుగడని ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయకచవితి ద్వారా లభిస్తోంది. అలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకుని మట్టి వినాయకుడిని పూజించాలి. వినాయకచవితి పండగ అంటేనే ప్రకృతితో ముడిపడి వుంటుంది. వినాయకచవితికి ఉపయోగించే మట్టి వినాయకుడి ప్రతిమగానీ, పత్రిగానీ ప్రకృతికి ప్రతిరూపాలే. అదేవిధంగా మట్టి వినాయకుడిని మాత్రమే పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుంది. వినాయకుడి బొమ్మని మట్టితోనే చేయాలని శాస్త్రం చెబుతోంది. అయితే ఈమధ్యకాలంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తోనే వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విష పదార్థంతోనే సమానం. మనకు అన్నీ ఇస్తున్న మట్టిని పూజించడం మానేసి విష పదార్థాన్ని పూజించడం ఎంతవరకు సమంజసం? అలాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసే నీళ్ళు పూర్తిగా కలుషితమైపోతాయి. మట్టి వినయాకుడితో అయితే కాలుష్యం అనే ప్రశ్నే వుండదు. అందువల్ల మట్టి వినాయకుడిని పూజించడం మనకీ మంచిది, పర్యావరణానికీ మంచిది. పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా తనను మట్టితో చేసేవారినే ఇష్టపడతాడు.



## మట్టి వినాయకుడి తయారీ

1. ఇంట్లో వినాయకుణ్ని తయారు చేయడం కోసం బంకమట్టిని మాత్రమే వాడాలి. ఎర్రమట్టి వాడితే ఆకారం నిలవదని గుర్తుంచుకోండి. దానికోసం బయట నుంచి నేరుగా మట్టిని కొనుగోలు చేయొచ్చు. లేదా ఇంటికి సమీపంలో నల్లమట్టి దొరికితే తెచ్చుకోండి.
2. దాన్ని ముందు జల్లించి పెద్ద బండల్లాంటివి ఉంటే తీసేయాలి.
3. ఇప్పుడు ఈ మట్టిని శుభ్రం చేయడం కోసం నీళ్లలో నానబెట్టాలి. ఆ మట్టిని ఒక గుడ్డలో వడకట్టితే నీరంతా కారిపోతుంది. గణేషుని తయారీ కోసం వాడే మట్టి కాబట్టి శుభ్రం చేయడం తప్పనిసరి.
4. ఆ మట్టి నీళ్లు వడిచిపోయి ముద్దలాగా తయారవుతుంది. ఇప్పుడు విగ్రహం తయారీ కోసం పల్లెం, చెంచాలు కావాలి.
5. విగ్రహం బేస్ తయారు చేయడానికి ముందు ఒక లోతైన పల్లెం తీసుకోండి. దానికి కొబ్బరి నూనె రాయండి. దాంట్లో మట్టి ముద్దను పెట్టి ప్లేట్ ఆకారంలోకి తీసుకురండి. నూనె రాయడం వల్ల మట్టి పల్లెం నుంచి సులభంగా బయటకు వస్తుంది. బయటకు తీస్తే బేస్ రెడీ.
6. ఇప్పుడు ఆ బేస్ పక్కలకు టూత్ పిక్ సాయంతో మంచి కమలాల డిజైన్ వేయండి.
7. అలాగే పాదాల తయారీ కోసం అలాంటి ఆకారంలో ఉండే పెద్ద చెంచాలు వాడండి. వాటికి కొబ్బరి నూనె రాసి మట్టి నింపి బయటకు తీస్తే పాదాల ఆకారం వస్తుంది. వాటిని తీసి పక్కన పెట్టండి. చేతుల కోసం కాస్త చిన్న చెంచాలు వాడి చేతులు రెడీ చేయండి. కొబ్బరి నూనెతో వీటిని కాస్త సాగదీసినట్లు ఆకారం చేస్తే చాలు. టూత్ పిక్ తో వేళ్ల లాగా గాట్లు పెట్టండి.
8. ఇప్పుడు బొజ్జ తయారీ కోసం ఒక గుండ్రటి గిన్నెలో మట్టిని పెట్టుకుని అచ్చులాగా బయటకు తీస్తే రెడీ అవుతుంది. వీటన్నింటినీ ఒకచోట సరిగ్గా అమర్చాలి.
9. బేస్ తీసుకుని దాని మీద టూత్ పిక్ సాయంతో బొజ్జ ఆకారం ఉంచండి. కింది వైపు టూత్ పిక్ పెట్టి కాళ్లు, పైన చేతులు అమర్చండి. అలాగే తల ఆకారం కూడా చేయండి.
10. ఇప్పుడు కాస్త మట్టిలో నీళ్లు కలిపి విగ్రహం వెనక పూతలాగా పూయండి. దీంతో ఆకారం చక్కగా నిలుస్తుంది. కొబ్బరి నూనె రాశారంటే మంచి ఫినిషింగ్ కూడా వచ్చేస్తుంది.
11. చివరగా విగ్రహాన్ని సాబుదానా, బియ్యం సాయంతో నగలుగా చేసి అలంకరించండి. వీలైతే కుంకుమలో నీళ్లు కలిపి అక్కడక్కడా రంగులు వేయండి. గణపతి విగ్రహం రెడీ అవుతుంది.




# మనకు నాణ్యమైన స్పిన్నర్ ఒక్కడూ లేడు

తాను బీసీసీఐ కోచ్గా ఎందుకు రాలేకపోయానో వెల్లడించిన వీరేంద్ర సెహ్వాగ్ తాజాగా భారత స్పిన్ విభాగంపై స్పందించాడు. ప్రస్తుతం ఉన్న బ్యాటర్లు స్పిన్ను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడుతున్నట్లు పేర్కొన్నాడు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్లో భారత బ్యాటర్లు స్పిన్కు దాసోహమయ్యారని గుర్తు చేశాడు. రోహిత్, విరాట్ కోహ్లితో సహా ప్రతిఒక్కరూ స్పిన్ను ఆడలేకపోయారు. దీనింతటికి కారణం దేశవాళీ నుంచి మెరుగైన స్పిన్నర్లు రాలేకపోవడమేనని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.

భారత్ నుంచి అత్యుత్తమ స్పిన్నర్లు రాకపోవడానికి ప్రధాన కారణం ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడటమే. టీ20ల్లో కేవలం 24 బంతులను మాత్రమే వేసే అవకాశం ఉంది. దీంతో బంతిని ఫ్లైట్ చేసి విసిరే అవకాశం ఉండదు. బ్యాటర్లను ఔట్ చేసే నైపుణ్యం సాధించడం కష్టంగా మారింది. ఇక భారత క్రికెటర్లూ అతి తక్కువగానే దేశవాళీలో ఆడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్లో కంటే డొమెస్టిక్లోనే ఎక్కువ స్పిన్ను ఆడే అవకాశం దొరుకుతుంది.

భారత బ్యాటర్లు స్పిన్ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే దేశవాళీ క్రికెట్ బెస్ట్. మా కాలంలో ద్రవిడ్, సచిన్, గంగూలీ, లక్ష్మణ్, యువీ.. అందరూ దేశవాళీలో ఆడేవాళ్లం.

వన్డే లేదా నాలుగు రోజుల గేమ్లను ఆడటం వల్ల ఇంటర్నేషనల్లో మెరుగ్గా రాణించేవాళ్లం. స్పిన్ను ఎదుర్కొనేందుకు బాగా ఉపయోగపడేవి. ప్రస్తుతం బిజీ షెడ్యూల్తో ఆటగాళ్లకు ఆడే అవకాశం ఉండటం లేదు.

అంతేకాకుండా ఇప్పుడున్న టీమ్లో నాణ్యమైన స్పిన్ బౌలర్లు లేరనేది నా అభిప్రాయం. బంతిని సరిగ్గా ఫ్లై చేసి వికెట్లను తీయలేకపోతున్నారు అని సెహ్వాగ్ వెల్లడించాడు.

# పారాలింపిక్స్‌లో దూసుకెళ్తున్న భారత్

## కంచుతో చరిత్ర సృష్టించిన అథ్లెట్ కపిల్




పారా వీరులు అదరగొట్టారు. వైకల్యాలను దాటి సంకల్ప బలంతో సాగుతున్న భారత పారా అథ్లెట్లు పారిస్లో పతక వేటలో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే పారాలింపిక్స్ చరిత్రలో అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసిన భారత్ ఖాతాలో తాజాగా 25వ పతకం చేరింది. పారాలింపిక్స్ జూడోలో దేశానికి పతకం అందించిన తొలి అథ్లెట్గా కపిల్ చరిత్ర సృష్టించాడు. అంధుడైన అతను కంచును ముద్దాడాడు.

పారిస్ భారత పారాలింపిక్స్ చరిత్రలో బుధవారం వరకూ జూడోలో పతకమే లేదు. కానీ గురువారం అద్భుత ప్రదర్శనతో కపిల్ పర్మార్ చరిత్ర తిరగరాశాడు. పురుషుల 60 కేజీల జే1 విభాగంలో కాంస్యం సాధించాడు. కంచు పతక పోరులో ప్రపంచ నంబర్వన్ కపిల్ 10-0 తేడాతో ఎలీల్టన్ (బ్రెజిల్)ను చిత్తుచేశాడు. కేవలం 33 సెకన్లలోనే ప్రత్యర్థి పనిపట్టాడు. ఇప్పాన్ (ప్రత్యర్థి వీపు మ్యాట్కు తగిలేలా పడేసి)తో అతను విజేతగా నిలిచాడు. సోటో మకికోమి విన్యాసంతో ప్రత్యర్థిని పడగొట్టాడు. తన కుడి కాలితో ప్రత్యర్థి ఎడమ కాలిని వంచిన కపిల్.. అతణ్ని పైకి లేపి వీపు కింద తగిలేలా పడేశాడు. అంతకుముందు సెమీస్లో కపిల్ ఇలాగే అబాది (ఇరాన్) చేతిలో కపిల్ తలవంచాడు. మరోవైపు మహిళల 48 కేజీల జే2 క్వార్టర్స్లో కోకిల 0-10తో నాట్బెక్ (కజకిస్థాన్) చేతిలో ఓడిపోయింది. అనంతరం రెపిచేజ్లోనూ ఆమె 0-10తో యులియా (ఉక్రెయిన్) చేతిలో పరాజయం పాలైంది. దృష్టి లోపం ఉన్న జూడోలు ఈ విభాగాల్లో పోటీపడ్డారు.

త్రుటిలో చేజారె: పారా ఆర్చరీలో మరో పతకం త్రుటిలో చేజారింది. పారా ఆర్చరీ మిక్స్ టీమ్ రికర్వ్ ఓపెన్ కాంస్య పతక పోరులో హర్విందర్ సింగ్- పూజ జాత్యన్ షూటాఫ్లో 4-5తో డెజాన్- జివా (స్లోవేనియా) చేతిలో పోరాడి ఓడింది. తొలి రౌండ్లో 33-30తో భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ తర్వాతి రౌండ్లో 29-34తో తడబడింది. మూడో రౌండ్లో 38-33తో తిరిగి జోరు చూపించినా.. నాలుగో రౌండ్లో 29-34తో నిలవడంతో ఓవరాల్గా 4-4తో స్కోరు సమమైంది. షూటాఫ్లో ప్రత్యర్థి ద్వయం 19 స్కోరు చేయగా.. మన జోడీ 17 పాయింట్లే రాబట్టింది. అంతకుముందు సెమీస్లో అయిదో సీడ్ హర్విందర్- పూజ జోడీ 2-6 తేడాతో టాప్సీడ్ స్టెఫానో- ఎలిజబెతా (ఇటలీ) చేతిలో ఓడిపోయింది. మరోవైపు మిక్స్ 50మీ. రైఫిల్ ప్రోన్ ఎస్హెచ్1 క్వాలిఫికేషన్లో సిద్ధార్థ (615.8) 22వ, మోనా (610.5) 30వ స్థానాల్లో నిలవడంతో ఫైనల్ చేరలేకపోయారు. ఈ క్రీడల 10మీ.ఎయిర్ రైఫిల్లో మోనా కాంస్యం గెలిచిన సంగతి తెలిసిందే. ఇక నలుగురు రన్నర్లు పోటీపడ్డ మహిళల 100మీ. టీ12 ఫైనల్లో సిమ్రన్ (12.31సె) చివరి స్థానంలో నిలిచింది. పారా పవర్లిఫ్టింగ్ పురుషుల 65 కేజీల విభాగంలో అశోక్ ఆరో స్థానంలో నిలిచాడు. అతను ఉత్తమంగా రెండో ప్రయత్నంలో 199 కేజీల బరువెత్తాడు.

కోమాను దాటి.. పోడియంపై కపిల్ పర్మార్ చిన్నప్పటి నుంచి చలాకీగా ఉండేవాడు. ముగ్గురు సోదరులు, ఓ సోదరితో కలిసి ఆటలాడేవాడు. జూడో సాధన చేసే అన్నయ్యతో కలిసి తాను మెళకువలు నేర్చుకున్నాడు. ఈ ఆటలో ఛాంపియన్గా ఎదగాలనుకున్నాడు. కానీ 9 ఏళ్ల వయసులో పొలాల్లో ఆడుకుంటూ వెళ్లి నీటి పంపును పట్టుకున్నాడు. అంతే ఒక్కసారిగా కరెంట్ షాక్తో ఎగిరిపడ్డాడు. స్పృహ కోల్పోయిన అతణ్ని గ్రామస్థులు గుర్తించి ఆసుపత్రిలో చేర్చారు. కపిల్ కోమాలోకి వెళ్లిపోయాడు. ఆరు నెలల తర్వాత అతనికి మెళుకువ వచ్చింది. కానీ కళ్లు తెరిస్తే చీకటే. ఆ ప్రమాదంతో అతను చూపు కోల్పోయాడు. అతి స్వల్ప దృష్టి మాత్రమే మిగిలింది. అయినా అతను కుంగిపోలేదు. పోరాటాన్ని ఎంచుకున్నాడు. సంకల్ప బలంతో అంధుల జూడోలో అడుగుపెట్టాడు. కోచ్లు భగవాన్ దాస్, మనోజ్ ప్రోత్సాహంతో జూడో ప్రాక్టీస్ మొదలెట్టాడు. చూపు లేకపోయినా ప్రత్యర్థిని కిందపడేయడంపై పట్టు సాధించాడు. 2018లో జాతీయ ఛాంపియన్షిప్లో విజేతగా నిలిచాడు. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదిగాడు. 2019 కామన్వెల్త్ ఛాంపియన్షిప్లో పసిడి నెగ్గాడు. గతేడాది జూడో గ్రాండ్ప్రిలో స్వర్ణం, ఐబీఎస్ఏ ప్రపంచ క్రీడల్లో కాంస్యం, ఆసియా పారా క్రీడల్లో రజతంతో మెరిశాడు. పురుషుల జే1 60 కేజీల విభాగంలో ప్రపంచ నంబర్వన్గా ఎదిగాడు. మధ్యప్రదేశ్కు చెందిన 24 ఏళ్ల కపిల్ ఇప్పుడు పారిస్లో చారిత్రక పతకం సాధించాడు. అతని తండ్రి ట్యాక్సీ డ్రైవర్. సోదరి ఓ పాఠశాలను నడిపిస్తోంది. శిక్షణ ఖర్చుల కోసం అన్నతో కలిసి కపిల్ టీ స్టాల్లో నడిపేవాడు. పారాలింపిక్స్ అంధుల జూడోలో క్రీడాకారులిద్దరూ సహాయక సిబ్బంది సాయంతో మ్యాట్పైకి వస్తారు. ఈ ప్రత్యర్థులు ఒకరినొకరు పట్టుకునేలా రిఫరీ సాయం చేస్తాడు. ఆ తర్వాత వీళ్లు తలపడతారు.

**క్లబ్ త్రోలో అదుర్స్**

పురుషుల క్లబ్ త్రో ఎఫ్51లో భారత పారా అథ్లెట్లు ధరంవీర్, ప్రణవ్ సూర్మ అదరగొట్టారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ముగిసిన ఈ ఫైనల్లో ధరంవీర్ స్వర్ణం, ప్రణవ్ రజతం గెలిచారు. ఆసియా రికార్డును బద్దలుకొడుతూ 34.92మీ. ప్రదర్శనతో ధరంవీర్ అగ్రస్థానంలో నిలిచాడు. తొలి నాలుగు ప్రయత్నాల్లోనూ ఫౌల్స్ చేసిన అతను.. అయిదో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన అందుకున్నాడు. తొలి ప్రయత్నంలోనే క్లబ్ను 34.59మీ. విసిరిన ప్రణవ్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. సెర్బియా అథ్లెట్ జెలికో (34.18మీ) కాంస్యం నెగ్గాడు. భారత వెటరన్ అథ్లెట్ అమిత్ కుమార్ (23.96మీ) చివరి స్థానంలో నిలిచాడు. నడుం కిందిభాగం చచ్చుబడిపోయిన పారా అథ్లెట్లు ఈ విభాగంలో పోటీపడ్డారు.

**గురువు అమితానందం**

పారాలింపిక్స్లో బుధవారం అర్ధరాత్రి తర్వాత ముగిసిన పురుషుల క్లబ్ త్రో ఎఫ్51లో అమిత్ కుమార్ చివరి స్థానంలో నిలిచాడు. కానీ ఫైనల్ ముగిశాక అతని కళ్లు ఆనందంతో వెలిగిపోయాయి. అదే విభాగంలో తన శిష్యుడు ధరంవీర్ పసిడి నెగ్గడం, ప్రణవ్ సూర్మ రజతం సాధించడమే అందుకు కారణం. దీంతో ఉపాధ్యాయ దినోత్సవానికి ఒక రోజు ముందుగానే అమిత్కు పతక గురు దక్షిణ దక్కింది. స్వర్ణాన్ని అమిత్కే అంకితమిస్తున్నట్లు ధరంవీర్ ప్రకటించాడు. నాలుగోసారి పారాలింపిక్స్లో పోటీపడ్డ 39 ఏళ్ల అమిత్ను భారత్లో క్లబ్ త్రో ఆద్యుడిగా చెప్పొచ్చు. హాకీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అమిత్కు 22 ఏళ్ల వయసులో కారు ప్రమాదం కారణంగా వెన్నెముక దెబ్బతినడంతో చక్రాల కుర్చీకే పరిమితమయ్యాడు. చేతులు కూడా బలహీనంగా మారాయి. కాళ్లు, చేతులు సక్రమంగా లేకపోయినా పారాలింపిక్స్లో పోటీపడ్డాడు. తొలుత డిస్కస్ త్రోలో పోటీపడ్డ అతడు తర్వాత క్లబ్ త్రోకు మారాడు. ఈ క్రీడలో పోటీపడ్డ తొలి భారత పారా అథ్లెట్ అతడే. ఆరంభంలో ఎదురైన ఇబ్బందులను దాటి ప్రపంచ ఛాంపియన్షిప్స్, ఆసియా పారా క్రీడల్లో పతకాలు కొల్లగొట్టాడు. ఓ వైపు ఆటగాడిగా కొనసాగుతూనే శిక్షణనివ్వడం మొదలెట్టాడు. మా చేతివేళ్లు కూడా సరిగ్గా పనిచేయవు. అందుకే జిగురు రాసుకుని క్లబ్ను పట్టుకోవాలి. చలి వాతావరణం కారణంగా జిగురు గట్టిపడటంతో త్రో విసరడం కష్టమైంది. కొన్ని సార్లు నా వేలిపై ఉన్న చర్మం కూడా ఊడి వచ్చింది. అయినా నా కల నిజమైంది. ధరంవీర్ పసిడి సాధించాడు. ఇంతకుమించిన గురుదక్షిణ ఉండదు. ప్రణవ్ ప్రదర్శన కూడా సంతోషాన్నిచ్చింది అమిత్ పేర్కొన్నాడు. పురుషుల క్లబ్ త్రోలో పారాలింపిక్స్లో పసిడి గెలిచిన తొలి భారత పారా అథ్లెట్గా చరిత్ర సృష్టించిన ధరంవీర్ను సానబెట్టింది అమితే. గ్రామంలోని కాలువలో నీటి లోతును అంచనా వేయడంలో విఫలమై దూకిన ధరంవీర్ రాళ్లను ఢీకొట్టాడు. దీంతో నడుము కింది భాగం చచ్చుబడిపోయింది. 2014లో పారా క్రీడల గురించి తెలుసుకున్న అతను.. అమిత్ దగ్గర శిక్షణ మొదలెటాడు. ఈ పతకం నా గురువు అమిత్కే అంకితం. కెరీర్ ఆరంభం నుంచి అతని ఆశీర్వాదాలు నాతో ఉన్నాయి. ఫైనల్లో అయిదో ప్రయత్నానికి ముందు అతని కళ్లలోకి చూశా అని 35 ఏళ్ల ధరంవీర్ చెప్పాడు. ఇక ప్రణవ్ కూడా అమిత్ నుంచి సూచనలు అందుకున్నవాడే. 16 ఏళ్ల వయసులో పైకప్పు పెచ్చులూడి పడటంతో ప్రణవ్ వెన్నెముక దెబ్బతింది. గతేడాది ఆసియా పారా క్రీడల్లో హరియాణాకే చెందిన ప్రణవ్, ధరంవీర్, అమిత్ వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు గెలవడం విశేషం.

## భారత్ ఖాతాలో మరో స్వర్ణం

### హైజంప్‌లో స్వర్ణం సాధించిన ప్రవీణ్ కుమార్




పారిస్: పారిస్ పారాలింపిక్స్ 2024 ( 2024)లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. వైకల్యాలను అధిగమించి పతక వేటలో దూసుకెళ్తున్నారు. తాజాగా మన ఖాతాలో మరో పతకం చేరింది. పురుషుల హైజంప్లో అథ్లెట్ ప్రవీణ్ కుమార్ స్వర్ణంతో మెరిశాడు. దీంతో భారత మొత్తం పతకాల సంఖ్య 26కు చేరింది. ఇందులో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్య పతకాలున్నాయి.

శుక్రవారం జరిగిన టీ64 హైజంప్ పోటీల్లో 2.08మీటర్ల ఎత్తు జంప్ చేసి ప్రవీణ్ పసిడి పతకం నెగ్గాడు. ఈ సీజన్లో ఇదే అత్యుత్తమ హైజంప్ రికార్డు కావడం విశేషం. కాగా.. పారాలింపిక్స్లో ప్రవీణ్ వరుసగా రెండో పతకం సాధించాడు. ఉత్తరప్రదేశ్లోని నోయిడాకు చెందిన 21ఏళ్ల అథ్లెట్.. 2021లో జరిగిన టోక్యో పారాలింపిక్స్లో రజతం సాధించాడు. అతిచిన్న వయసులోనే ఒలింపిక్ పతకం సాధించిన పారా అథ్లెట్గా అప్పుడు చరిత్ర సృష్టించాడు.

పారాలింపిక్స్ హైజంప్ పోటీల్లో భారత తరఫున స్వర్ణం సాధించిన రెండో ఆటగాడు ఇతడే. అంతకుముందు మరియప్పన్ తంగవేలు ఈ పోటీల్లో పసిడి నెగ్గాడు. ఇక, పారిస్ పోటీల్లో పతకం నెగ్గిన మూడో హైజంపర్గా నిలిచాడు. ఈ ఏడాది జరుగుతున్న పోటీల్లో ఇప్పటికే హైజంప్ టీ-63 విభాగంలో శరద్ కుమార్ రజతం (1.88 మీటర్లు), తంగవేలు మరియప్పన్ కాంస్యం (1.85 మీటర్లు) సాధించారు.

ఎవరీ ప్రవీణ్ కుమార్..

నోయిడాకు చెందిన ప్రవీణ్కు పుట్టుకతోనే కాలి వైకల్యం ఉంది. ఓ కాలు చిన్నగా ఉండటంతో బాల్యంలో ఆత్మన్యూనతా భావంతో ఉండేవాడు. దాన్ని పోగొట్టుకునేందుకు క్రీడల వైపు ఆసక్తిని మళ్లించాడు. తొలుత వాలీబాల్ ఎక్కువగా ఆడేవాడు. ఆ తర్వాత పారా అథ్లెటిక్స్ కోచ్ డా. సత్యపాల్ సింగ్ అతడి సామర్థ్యాన్ని గుర్తించి హైజంప్లో పోటీ పడమని ప్రోత్సహించాడు. అప్పటి నుంచి అతడి కెరీర్ మలుపుతిరిగింది.

2019లో స్విట్జర్లాండ్లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ జూనియర్ ఛాంపియన్షిప్లో రజతం సాధించాడు. ఆ తర్వాత 2021లో దుబాయ్లో జరిగిన గ్రాండ్ప్రీ అథ్లెటిక్స్ ఈవెంట్లో స్వర్ణంతో సత్తా చాటాడు. అదే ఏడాది టోక్యో పారాలింపిక్స్లో రజతంతో మెరిశాడు. 2022లో ఏషియన్ పారా గేమ్స్లో పసిడి నెగ్గడమే గాక.. 2.05 మీటర్లతో ఆసియా రికార్డును నెలకొల్పాడు.

## శంషాబాద్‌లో కాంస్య పతక విజేత దీప్తికి ఘన స్వాగతం



హైదరాబాద్: పారిస్ పారాలింపిక్స్లో కాంస్యం సాధించిన దీప్తి జీవాంజికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మహిళల 400 మీటర్ల టీ-20 విభాగంలో ఆమె కాంస్యం సాధించింది. పారాలింపిక్స్ అథ్లెటిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్లో భారత్కు తొలి పతకం అందించిన క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. గురువారమే ఢిల్లీకి చేరుకున్న దీప్తి కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసింది. ఈసందర్భంగా ఆమెను సత్కరించారు. ఢిల్లీ నుంచి ఆమె హైదరాబాద్కు చేరుకోగా, భారీ సంఖ్యలో అభిమానులు, అధికారులు ఆమెకు స్వాగతం పలికారు

ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేదు

పారిస్ పారాలింపిక్స్లో రాణించినా.. ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయానని ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం లక్ష్య క్రీడాకారిణి జీవాంజి దీప్తి తెలిపింది. అందుకే కాంస్య పతకం వచ్చిందని చెప్పింది. మహిళల టీ20 400 మీటర్ల పరుగులో కాంస్యం గెలుచుకుని.. గురువారం స్వదేశానికి తిరిగొచ్చిన దీప్తిని కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ సత్కరించారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి దేశం గర్వపడేలా చేశారు అని మాండవీయ ఈ సందర్భంగా అన్నారు.

## కంగ్రాట్స్ టీమ్ ఇండియా పోస్టుపై ట్రోలింగ్..

### పాక్ మాజీ కెప్టెన్ వివరణ!




టీ20 ప్రపంచకప్లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. పొట్టికప్ ముగిసి కూడా దాదావు రెండు నెలలవుతోంది. ఈ సమయంలో పాక్ మహిళా క్రికెటర్ నిదా దార్ పెట్టిన పోస్టు వైరల్గా మారింది. అయితే, ట్రోలింగ్కు గురికావడంతో ఆమె వివరణ ఇచ్చింది. నేను భారత్ను అభినందిస్తూ జూన్ 30నే పోస్టు చేశా. కానీ, పాక్లో ఎక్స్పై పరిమితులు ఉన్నాయి. దీంతో ఆ పోస్టు బుధవారం చేసినట్లు వచ్చింది. ఇదంతా నాకు మీడియా ద్వారానే తెలిసింది. అందుకే, అప్పటి, ఇప్పటి ఫొటోలను జత చేస్తున్నా అని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

బాబర్ను పీఆర్గా నియమించుకో..

భారత్ టీ20 ప్రపంచకప్ గెలిచిన 2 నెలల తర్వాత పాక్ మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ నిదా దార్ కంగ్రాట్స్ సందేశం ట్విటర్లో ఉంచడం ట్రోలింగ్కు దారితీసింది. బుధవారం11.30 సమయంలో ఆమె తన ఎక్స్ ఖాతాలో భారత్ను అభినందిస్తూ సందేశాన్ని పెట్టింది. ప్రపంచకప్ గెలిచినందుకు భారత్కు కంగ్రాట్స్. ముఖ్యంగా ప్రపంచ క్రికెట్కు ఎంతో సేవ చేసినందుకు రోహిత్, కోహ్లికి ప్రత్యేక ధన్యవాదాలు. మీ నాయకత్వం, స్కిల్స్, అంకితభావం వంటివి లక్షమందిలో స్ఫూర్తిని నింపుతాయి. హ్యాపీ రిటైర్మెంట్ లెజెండ్స్. రాహుల్ ద్రవిడ్కు కూడా అని ఆ పోస్టులో రాసుకొచ్చింది. దీనికి తీవ్రస్థాయిలో ట్రోలింగ్ రావడంతో ఆ తర్వాత కొన్ని గంటల్లోనే ఈ పోస్టును ఆమె డిలీట్ చేసింది.

దార్ ఎక్స్ ఖాతాను ఎవరు మేనేజ్ చేస్తారో తెలుసుకోవాలనుందని చాలామంది యూజర్లు కుతూహలం వ్యక్తంచేశారు. ఒక యూజర్ స్పందిస్తూ నీ పీఆర్ చూసే వ్యక్తిని తక్షణమే తొలగించు. ఆ స్థానంలో బాబర్ అజామ్ను నియమించుకో. అతడు ఇవి బాగా చేస్తాడు అని పేర్కొన్నాడు.

నిదా దార్ భూమికి ఎంత దూరంలో ఉందో ఈ పోస్టును చూస్తే అర్థమవుతుంది. ఆమె దాదావు 600 కోట్ల కిలోమీటర్ల దూరం నుంచి ఈ మెసేజ్ చేసింది. అది ఇక్కడికి చేరేందుకు రెండు నెలల సమయం పట్టింది అని మరో వ్యక్తి వెటకారంగా పేర్కొనగా.. దీనికి రిలీజ్ ఇమ్రాన్ ఖాన్ అనే ఖాతా స్పందిస్తూ.. ఇది నిదా తప్పు కాదు. పాకిస్థాన్లో అంతర్జాలం ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్ కంటే ఎంత నిదానంగా ఉందో ఇది తెలియజేస్తోంది. ఆమెను పట్టించుకోవద్దు అని పేర్కొంది.

## జిమ్‌లో శ్రమిస్తున్న రోహిత్ శర్మ

### ఫొటోలు షేర్ చేసిన ఎంసీఏ



టీమ్ఇండియాలో హిట్మ్యాన్ రోహిత్ శర్మ ఫిట్నెస్ విషయంలో తరచూ ఇంటర్నెట్లో ట్రోల్ అవుతుంటాడు. చాలా సందర్భాల్లో అతడు తన ఫిట్నెస్పై మీడియా నుంచి ఇబ్బందికరమైన ప్రశ్నలను ఎదుర్కొన్నాడు. తాజాగా అతడు దేహదారుఢ్యాన్ని మెరుగుపర్చుకోవాలని నిర్ణయించుకొన్నాడు. దులీప్ ట్రోఫీ నుంచి దూరంగా ఉన్న అతడు ముంబయి క్రికెట్ అసోసియేషన్లో ఆధునికీకరించిన జిమ్లో శ్రమిస్తున్నాడు.

ఈ విషయాన్ని ఎంసీఏ ఆధునికీకరించిన మా జిమ్లో తొలిసారి కసరత్తులు చేస్తున్న వ్యక్తి రోహిత్ శర్మ కావడం థ్రిల్లింగ్గా ఉంది. అతడి మార్గదర్శకత్వంలో ఫిట్నెస్ సరికొత్తశకం ప్రారంభం కానుంది అనే క్యాప్షన్తో రోహిత్ ఫొటోలను పంచుకొంది.

బంగ్లాదేశ్తో టెస్టుసిరీస్ మరికొన్నాళ్లలో ప్రారంభం కానుంది. ఈ రెడ్బాల్ సీజన్ను బలమైన విజయాలతో ప్రారంభించాలని టీమ్ ఇండియా భావిస్తోంది. ఈనేపథ్యంలో ప్రధాన ఆటగాళ్లు మొత్తం వార్మప్ కోసం ఇప్పటికే దులీప్ ట్రోఫీ బరిలోకి దిగారు. ఇక శ్రీలంకతో వన్డే సిరీస్లో బ్యాటింగ్లో దుమ్ము రేపిన రోహిత్ శర్మ ఇప్పుడు విశ్రాంతి తీసుకొంటున్నాడు. తాజాగా అతడు ఎంసీఏ జిమ్లో కనిపించడంతో బంగ్లా సిరీస్కు సన్నాహాలు మొదలుపెట్టినట్లు ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్‌కు నీరజ్ చోప్రా అర్హత




మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్కు నీరజ్ చోప్రా అర్హత సాధించాడు. ఒలింపిక్ పతకాల విజేత, భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా బ్రస్సెల్స్ వేదికగా జరగబోయే డైమండ్ లీగ్కు అర్హత సాధించాడు. సెప్టెంబర్ 13, 14వ తేదీల్లో జరగనున్న ఈ పోటీల్లో నీరజ్ బరిలోకి దిగుతాడు. జూరిచ్ డైమండ్ లీగ్లో నీరజ్ పాల్గొనలేదు. అయినప్పటికీ.. అతడు 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్కు అర్హత సాధించాడు. ఈ జాబితాలో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లు, జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ 21 పాయింట్లు, చెక్ రిపబ్లిక్ జావెలిన్ త్రో స్టార్ జాకుబ్ 16 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో నిలిచారు. నదీమ్ అనర్హత..పారిస్ ఒలింపిక్స్లో 92.97 మీటర్లు విసిరి స్వర్ణం కైవసం చేసుకున్న పాక్ స్టార్ అర్షద్ నదీమ్ డైమండ్ లీగ్ ఫైనల్కు అర్హత సాధించలేకపోవడం గమనార్హం. కేవలం 5 పాయింట్లను మాత్రమే సాధించి అనర్హతకు గురయ్యాడు. డైమండ్ లీగ్లో భారత అథ్లెట్ నీరజ్ ఇప్పటి వరకు కేవలం రెండు సీజన్లలో మాత్రమే బరిలోకి దిగాడు. దోహాలో 88.86 మీటర్లు, లుసాన్నెలో 89.49 మీటర్లు విసిరాడు. ఈ సీజన్లో అదే బెస్ట్. బ్రస్సెల్స్లోనైనా 90 మీటర్ల మార్కు తాకాలనే లక్ష్యంతో నీరజ్ ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్లో తీవ్రంగా ప్రయత్నించినా దానిని అందుకోలేకపోయాడు.

## రికార్డు సెంచరీ సీక్రెట్ వెల్లడించిన ఆఫ్రిది

- సచిన్ బ్యాట్ వల్లే సాధ్యమైంది
- శ్రీలంకపై చరిత్ర సృష్టించిన బ్యాట్ నాకెంతో ప్రత్యేకం




శ్రీలంకపై 1996లో కేవలం 37 బంతుల్లోనే వన్డే సెంచరీ బాదిన షాహిద్ అఫ్రిది రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. అదే ఏడాది ఏప్రిల్లో పాక్పైనే సనత్ జయసూర్య (48 బంతుల్లో) చేసిన శతకం రికార్డును అఫ్రిది అధిగమించాడు. దాదాపు 18 ఏళ్లపాటు కొనసాగిన అఫ్రిది రికార్డును 2014లో న్యూజిలాండ్ బ్యాటర్ కోరే అండర్సన్ (36 బంతులు) బద్దలు కొట్టగా.. మరుసటి ఏడాదే ఏబీ డివిలియర్స్ (31 బంతులు) తుడిచిపెట్టేశాడు. ఆ ఒక్కటే కాకుండా పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ ఎన్నో వేగవంతమైన శతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ, శ్రీలంకపై చేసిందే తనకు ప్రత్యేకమని తాజాగా ఓ ఇంటర్వ్యూలో అఫ్రిది వెల్లడించాడు. దానికి కారణం సచిన్ తెందూల్కర్ బ్యాట్తోనే సెంచరీ చేసినట్లు గుర్తు చేసుకున్నాడు.

నేను ప్రతి బ్యాట్ను జాగ్రత్తగా ఉంచుకుంటా. శ్రీలంకపై సెంచరీ చేసి చరిత్ర సృష్టించిన బ్యాట్ నాకెంతో ప్రత్యేకం. ప్రపంచ క్రికెట్లో అభిమాన క్రికెటర్లలో ఒకడైన సచిన్ తెందూల్కర్ బ్యాట్ అది. అతడి బ్యాట్తోనే నేను వరల్డ్ రికార్డు సృష్టించా. దీనికి వకార్ యూనిస్కు కూడా ధన్యవాదాలు చెప్పాలి. లంకతో మ్యాచ్కు ముందు ప్రాక్టీస్ చేస్తుండగా.. వకార్ ఈ బ్యాట్ ఇచ్చాడు. దానితో ఆడమని అడిగాడు. నన్ను తీర్చిదిద్దడంలో ఆ బ్యాట్దే కీలక పాత్ర. తర్వాత కొన్ని మ్యాచుల్లో ఆడాలనుకున్నా. కానీ, దానిని జాగ్రత్త చేసుకోవాలని నిర్ణయించి దాచిపెట్టేశా అని అఫ్రిది వెల్లడించాడు.

నెట్స్లో స్పిన్నర్లపై విరుచుకుపడ్డాడు: అజహర్ మహమూద్

అప్పట్లో శ్రీలంక ఓపెనర్లు సనత్ జయసూర్య, కులువితరణ దూకుడుగా ఆడేవారు. వారిని అడ్డుకోవడం చాలా కష్టంగా ఉండేది. అలా మా జట్టులోనూ ఒకరు ఆడాలని నిర్ణయించుకున్నాం. మూడో స్థానంలో వచ్చే బ్యాటర్ అగ్రెసివ్ బ్యాటింగ్ చేయాలనేది ఆలోచన. నాతోపాటు అఫ్రిదిలో ఒకరం వన్డౌన్లో దిగాలనుకున్నాం. నెట్స్లో ప్రాక్టీస్ చేయండని మా కెప్టెన్ వసీమ్ అక్రమ్ సూచించాడు. స్పిన్నర్లపై అఫ్రిది విరుచుకుపడ్డాడు. అందరూ బెంబేలెత్తిపోయారు. ఆ మరుసటి రోజు లంకతో మ్యాచ్ సమయంలో నంబర్ 3లో అఫ్రిది వెళ్తాడని చెప్పారు. వకార్ యూనిస్ క్రికెట్ దిగ్గజం సచిన్ నుంచి బ్యాట్ తెచ్చినట్లు ఉన్నాడు. సచిన్ బ్యాట్తో ఆడిన అఫ్రిది సెంచరీ చేయడంతోపాటు మాకు కీలక బ్యాటర్గా మారిపోయాడు. అప్పటివరకు బౌలింగ్లోనే ప్రతిభ చూపించిన అఫ్రిది బ్యాటింగ్లోనూ మెరుపులు మెరిపించాడు అని మహమూద్ గుర్తు చేసుకున్నాడు.

సూర్య cinema@suryaa.com
హైదరాబాద్ శనివారం 7 సెప్టెంబర్ 2024



# సూర్య సినిమా

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా, %జాజీ% సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న మాట్లాడుతుంటే అది నిజమైన సక్సెస్ కి నిర్వచనం. ఈ వేడుక చూస్తుంటే మనసు నిండిపోయింది. చుట్టూ వరదలు వున్నాయి. చాలా మందికి కష్టంగా వుంది. ఇలాంటి పరిస్థితిలో సరిపోదా శనివారం ఆడియన్స్ కొంచెం రిలీఫ్ ఇచ్చింది. బయట చాలా గ్లూమీగా వుంది. కాసేపు మైండ్ దాని నుంచి తీసేయడానికి వాళ్ళందరికీ కొంచెం ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చిదన్నది ఈ సినిమాకి దక్కిన బిగ్గెస్ట్ సక్సెస్. మురళీ గారు, కార్తిక్ గారు సూపర్ గా వర్క్ చేశారు. ఎస్జే సూర్య గారి పెర్ఫార్మెన్స్ ని ఒక ప్రేక్షకుడిలా ఎంజాయ్ చేశా. ఆయన సినిమాని ఎంతగానో వోన్ చేసుకొని పని చేశారు. చారు గా ప్రియాంక అద్భుతంగా నటించింది. నిర్మాత గా కళ్యాణ్ ఫస్ట్ సినిమా



## 'సరిపోదా శనివారం'కు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు థాంక్ యూ

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం విజయ వేడుక నిర్వహించింది. నిర్మాత దిల్ రాజు, దర్శకులు హను రాఘవపూడి, శివ నిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ..ఇక్కడికి వచ్చిన నా పెద్ద ఫ్యామిలీకి ..లవ్ యూ ఆల్. థాంక్ యు సో మచ్. ప్రతి టీం మెంబర్ మనసు విప్పి సంతోషంగా ఇది. బ్లాక్ బస్టర్ కొట్టాడు. తను చేసే నెక్స్ట్ ప్రాజెక్ట్ బ్లాక్ బస్టర్ కొట్టాలని కోరుకుంటున్నాను. చైల్డ్ ఎపిసోడ్ లో పని చేసిన పిల్లలు చక్కగా చేశారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. మీ అందరి కష్టం వల్లే సక్సెస్ ని ఇంత ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. శనివారం మాత్రమే రెచ్చిపోయేవాడిని శనివారమోడు అంటారు. సినిమా నచ్చితే రోజూ రెచ్చిపోయే వాళ్ళని తెలుగు ప్రేక్షకులు అంటారు. థాంక్ యూ సో మచ్' అన్నారు.

## ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు 'ఉరుకు పటేల' ... తేజస్ కంచర్ల

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాలభాను ఈ సినిమాను నిర్మించారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. టీజర్, ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచాయి. ఇక సెప్టెంబర్ 7న వినాయక చవితి స్పెషల్‌గా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హీరో తేజస కంచర్ల మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..



హుషారు తరువాత చాలా కథలు విన్నాను. ఏదైనా కొత్తగా ఉండే కథలను చేయాలని అనుకున్నా. అందుకే చాలా రొటీన్ కథలను విన్న తరువాత ఈ పాయింట్ నాకు చాలా నచ్చింది. వివేక్ ఈ పాయింట్‌ను చెప్పినప్పుడు ఎగ్జైట్ అయ్యాను. ఆ తరువాత ఇద్దరం కలిసి కథను రాసుకున్నాం. అలా ఈ మూవీ స్క్రిప్ట్‌ను పూర్తి చేశాం. కథ అయితే రెడీ అయింది.. స్క్రిప్ట్ బాగా వచ్చింది. చాలా మంది నిర్మాతల వద్దకు వెళ్లాం. కథను వినిపించాం. అందరూ బాగానే ఉందని అన్నారు. కానీ నా మీద అంత బడ్జెట్ పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. బిజినెస్ పాయింట్ ఆఫ్ వ్యూలో చూస్తే వాళ్లు కూడా రైటే. అందుకే చివరకు ఈ కథను మా నాన్న విన్నారు. ఆయనకు నచ్చడంతో ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఈ కథ ఉంటుంది. యాస అందరికీ అర్థమయ్యేలా ఉంటుంది. అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలానే ఉంటుంది. నేను పుట్టి పెరిగింది హైద్రాబాద్‌లోనే కాబట్టి యాసతో పెద్ద ప్రాబ్లం ఏమీ రాలేదు.

టీజర్, ట్రైలర్ చూస్తే కథ ఏంటన్నది మీకు అర్థం అవుతుంది. ప్రస్తుతం ఉన్న తరుణంలో కథ ఏంటి? సినిమా ఎలా ఉంటుంది? అనేది ఆడియెన్స్‌కు ముందే హింట్ ఇస్తే బెటర్. అందుకే మా టీజర్, ట్రైలర్ ద్వారా ఈ సినిమా ఎలా ఉండబోతోందనేది ముందే కాస్త చెప్పేశాం.

## 35-చిన్న కథ కాదు కి యునానిమస్ గా రెస్పాన్స్



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన ఫీల్ గుడ్, హెూల్సమ్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఈ సినిమా ప్రిమియర్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హెూల్సమ్ ఎంటర్‌టైన్‌తో అలరించి బ్యూటీఫుల్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ నేపథ్యంలో హీరో విశ్వదేవ్ విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**35-చిన్న కథ కాదు ప్రిమియర్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది ?**

ప్రిమియర్స్ నుంచి ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. యునానిమస్‌గా అందరూ సినిమా అద్భుతంగా వుందని చెప్పడం చాలా ఆనందంగా వుంది. విమర్శ కులు, ప్రేక్షకుల ముక్త కంఠంతో సినిమాని ప్రశంసిస్తున్నారు. సినిమాకి అం దరూ డిస్టింక్షన్ మార్కులు వేశారు.

**ఈ సినిమా కోసం దాదాపు నెల రోజులు వర్క్ షాప్ జరిగిందని విన్నాం ?**

సినిమాలో డైలెక్ట్ ట్రైనింగ్, స్క్రిప్ట్ రీడింగ్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. క్యారెక్టర్స్ పై ఎక్కువగా చర్చించుకునేవాళ్ళం. క్యారెక్టర్ ఆర్క్ ని లోతుగా అర్థం చేసుకోవడానికి ఎక్కువగా డిస్కర్షన్ చేసుకునేవాళ్ళం. డైరెక్టర్ నంద కిషోర్ క్యారెక్టర్‌లో ప్రతి ఆర్క్‌ని చాలా మెచ్యూర్‌గా హ్యాండిల్ చేశాడు. సినిమాని అద్భుతమైన కన్విక్షన్‌తో తీశాడు.

**కెరీర్ బిగినింగ్‌లోనే ఫాదర్ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది ? స్టీరియోటైప్ అవుతుందేమో అని అలోచించారా ?**

స్టీరియోటైప్ అనేది ప్రతి ఇండస్ట్రీలో వుండే సమస్యే. అయితే దాన్ని చేంజ్ చేయవచ్చని నమ్ముతాను. సినిమా అనేది మ్యాజిక్. రెండుగంటల్లో ఎన్నో అద్భుతాలు చేయొచ్చు. ఇలాంటి బలమైన మీడియంని కరెక్ట్ గా వాడుకుంటే ఎలా అయిన మలుచుకోవచ్చు. నా నుంచి రాబోయే కొత్త సినిమా క్యారెక్టర్ చూసి కొందరు 'అసలు ప్రసాద్ ఇలా మారిపోయాడేంటీ' అని షాక్ అవుతు న్నారు. ఈ రోజుల్లో ప్రేక్షకులు మరింత అండర్ స్టాండింగ్‌గా వున్నారు. కొత్తదనం చూపడం మన చేతుల్లోనే వుంటుంది. 35-చిన్న కథ కాదులో నా క్యారెక్టర్ కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కథ విన్నప్పుడే ప్రసాద్ పాత్ర చేయాలని అనుకున్నాను. ప్రతి యాక్టర్ కి ఒక బలం వుంటుంది. ఇంపాక్ట్ ఫుల్ రోల్స్ చేయాలనేది నా ప్రయత్నం.

**నివేద థామస్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

నివేద థామస్ చాలా సపోర్ట్ చేశారు. నేను కొత్త వాడిననే ఫీలింగ్ కలిగించ లేదు. ప్రతి ఒక్కరూ సినిమాకి ఏం చేయగలమనే అలోచించారు. నికేత్, వివేక్ సాగర్ ఇలా స్టార్ టెక్నిషియన్స్ అంతా ఒక వేవ్ లెంత్ లో పని చేశారు. అందుకే సినిమా అవుట్ పుట్ ఇంత అద్భుతంగా వచ్చింది. గౌతమీ గారు, భాగ్యరాజ్ గారు చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమాకి చాలా వాల్యు యాడ్ చేశారు. గౌతమీగారు ఎపుడూ సెట్ లోనే ఉంటూ అందరితో కలివిడిగా వుండటం చాలా నచ్చింది. వారి నుంచి చాలా నేర్చుకున్నాను.

## ఘనంగా '6జర్నీ' టీజర్ లాంచ్

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం '6జర్నీ'. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ అలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలకు సిద్ధమైన ఈ సినిమాను త్వరలోనే విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. గురువారం ఈ మూవీ టీజర్‌ను పటేల్ రమేష్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో.. పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. 'సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. నిర్మాత రవి ప్రకాష్ రెడ్డి, దర్శకుడు బషీర్ మూవీని తెరకెక్కించిన విధానం బావుంది. ఆయనతో పాటు సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. టీజర్ చాలా బాగుంది. విజువల్స్, ఆర్ఆర్ బాగున్నాయి. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. దర్శకుడు బసీర్ మాట్లాడుతూ.. 'మా అందరినీ ఆశీర్వదించేందుకు వచ్చిన రమేష్ రెడ్డి అన్నకి, వెంకట్ రెడ్డి అన్నకి, ప్రతాప్ రెడ్డి అన్నకి థాంక్స్. మాకోసం వచ్చిన మీడియా వారికి థాంక్స్. మా హీరో సమీర్ ఎంతో కష్టపడి నటించారు.



## ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో నందమూరి మోక్షజ్ఞ



నందమూరి కుటుంబ ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగిస్తూ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, నట సింహ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ, సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హనుమాన్ విజయంతో దూసుకు పోతున్న క్రియేటివ్ మేకర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోస్ట్ ఎవైటెడ్ డెబ్యు చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఎం తేజ స్విని నందమూరి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. అద్భుతమైన కథనంతో మన ఇతిహాసాలు ఆధారంగా రూపొందించబడే ఈ చిత్రాన్ని మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. మోక్షజ్ఞను కథానాయకుడిగా పరిచయం చేయడానికి బాలకృష్ణ, కుటుంబం సరైన ప్రాజెక్ట్, దర్శ కుడి కోసం చూశారు. లార్జర్ దెన్ లైఫ్, విజువల్స్ వండర్స్ చిత్రాలను రూపొందించడంలో ప్రశాంత్ వర్మ తన సత్తా చాటారు. ప్రశాంత్ వర్మ ట్రాక్ రికార్డ్, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్, చెప్పుకోదగ్గ పాన్ ఇండియా విజయాన్ని సాధించడంతో, ప్రశాంత్ వర్మ, మోక్షజ్ఞ లాంచ్‌ప్యాడ్‌కు పర్ఫెక్ట్ ఛాయిస్‌గా నిలిచారు. సోషియో-ఫాంటసీ కోసం ప్రశాంత్ వర్మతో కలిసి పని చేయాలనే నిర్ణయం, బాలకృష్ణ విజన్ కి అనుగుణంగా మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశం చిరస్మరణీయంగా, మైల్ స్టోన్ గా వుంటుంది, మోక్షజ్ఞ తన అరంగేట్రం కోసం, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ అందించడానికి శిక్షణ తీసుకున్నారు. నందమూరి అభి మానులను, ప్రేక్షకులని అలరించడానికి నటన, ఫైట్లు, డ్యాన్స్‌లో ఎక్స్ టెన్సీవ్ ట్రైనింగ్ తీసుకున్నారు.

## సిద్ధు జొన్నలగడ్డ హీరోగా 'జాక్- కొంచెం క్రాక్'



సిద్ధు జొన్నలగడ్డ.. రీసెంట్‌గా డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్ టిల్లు స్క్వేర్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయటానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో జరుగుతోన్న షెడ్యూల్‌లో ప్రకాష్‌రాజ్, నరేష్, బ్రహ్మాజీ తదితరులతో హిలేరియస్ కామెడీ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. వీరితో పాటు సిద్ధు తిరుగులేని కామెడీ టైమింగ్ ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందించనుంది. ఇప్పటి వరకు 80 శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. నేపాల్‌లో తదుపరి షెడ్యూల్‌ను చిత్రీకరించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌ను సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభించనున్నారు. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్, ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి.



## సాయిదుర్ఘ తేజ్‌తో ఐశ్వర్య లక్ష్మి

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్ఘ తేజ్ స్ట్రాంగ్ కంటెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకుంటూ వరుస సూపర్ హిట్స్‌తో దూసుకుపోతున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, రోహిత్ కెపి దర్శకుడిగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత, నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ కి ప్రాముఖ్యత ఉంది, మేకర్ సాయి దుర్గ తేజ్ సరసన నటించడానికి మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మిని ఎంపిక చేశారు. ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా వసంతగా ఆమె క్యారెక్టర్ ని పరిచయం చేశారు. ఎడారి లాంటి ల్యాండ్‌స్కేప్‌లో సెట్ చేసిన పోస్టర్‌లో ఐశ్వర్య లుక్ ఆకట్టుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో వేసిన మ్యాసీఇవ్ సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ హై-ఆక్టేన్, పీరియడ్-యాక్షన్ డ్రామాలో సాయి దుర్ఘ తేజ్ పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆయన సరికొత్తగా మేకోవర్ అయ్యారు.

## 'మంగంపేట' ఫస్ట్ లుక్



చంద్రహాస్ కే, అంకిత సాహ కాంబినేషన్‌లో భాస్కర ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ మీద గుంటక శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన చిత్రం 'మంగంపేట'. గౌతం రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. శ్రీహరి చెన్నం, రాజేంద్ర పోరంకి సహ నిర్మాతలుగా.. మానస్ చెరుకూరి, ప్రముఖ్ కొలుపోటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరించిన ఈ మూవీ గ్లింప్స్‌ను రీసెంట్‌గా విడుదల చేశారు. 'ఈశ్వర్.. 20 ఏళ్లు అయిందిరా.. ఊరిని చూడాలనిపిస్తుందిరా.. చూపిస్తావా?..', 'కొన్ని రోజులు ఆగమ్మా.. ఊరినిండా రాక్షసులే ఉన్నారు.. వాళ్లని చంపి.. ఊరిని చూపిస్తానమ్మా..', 'చంపాల్సింది రాక్షసుల్ని కాదు.. రావణుడ్ని..','రాముడు రాలేకపోవచ్చు.. శివుడు శూలాన్ని పంపిస్తే.. చేయాల్సింది యుద్ధం కాదు.. శివ తాండవం..' అంటూ సాగిన డైలాగ్స్.. చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. హీరో చంద్రహాస్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ అయితే మాస్ ఆడియెన్స్‌కు ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి.

## ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐల్యాండ్ ట్రైలర్



అశుతోష్ రానా, ప్రియా ఆనంద్, నందు, సోనియా అగర్వాల్, తేజస్విని మడివాడ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ "ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐల్యాండ్". హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ ఈ నెల 20వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌కు అనిష్ యెహాన్ కురువిల్లా దర్శకత్వం వహించారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన "ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐల్యాండ్" సిరీస్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగి స్తోంది. "ది మిస్టరీ ఆఫ్ మోక్ష ఐల్యాండ్" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - నికోబార్ ఐల్యాండ్స్‌లో ఉన్న ప్రైవేట్ ఐల్యాండ్ మోక్షను విజిట్ చేసేందుకు వెళ్తారు ఆ ఐల్యాండ్ వారసులు. మోక్ష ఐల్యాండ్ లోని ప్రతి జీవాన్ని, ప్రతి మార్గాన్ని డాక్టర్ విశ్వక్ సేన్ సృష్టిస్తాడు. అతనికి ప్రతిబింబం లాంటిదే ఈ ఐల్యాండ్. అలాంటి దీవిలోకి అడుగుపెట్టిన వారసులకు అనూహ్యమైన ఘటనలు ఎదురవుతుంటాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044